A-000473

సంపుటము - VII
నెం. 2

22, జూలై 1997,
మంగళవారము,
(శక సం. 1919,
ఆషాఢం - 31)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక

| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము, వాయిదా తీర్మానముల అనుమతి గురించి | 25 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | 40 |
| 3. | సభా కార్యక్రమము | 66 |
| 4. | జీరో అవర్ | 72 |
| 5. | అర్జీల సమర్పణ | 113 |
| 6. | సంతాప ప్రతిపాదనలు: | |
| | 1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, రాజ్యసభ మాజీ సభ్యులు శ్రీ నల్లమల గిరిప్రసాద్ మృతి పట్ల | 114 |
| | 2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు మృతిపట్ల | 115 |
| | 3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గన్నమని సత్యనారాయణమూర్తి మృతిపట్ల | 115 |
| | 4. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పానుగంటి పిచ్చయ్య మృతి పట్ల | 115 |
| | 5. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జి.సి. వెంకన్న మృతి పట్ల | 116 |

(తరువాయి 3వ కవరులో)

A.P. Legislative Assembly
LIBRARY
27 JUL 2001
Hyderabad

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది 1997.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీమతి వై. సీతాదేవి |
| | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శి | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : శ్రీ బి.వి. శర్మ |
| | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | శ్రీ అహమద్ అతావుల్లా |
| | శ్రీమతి టి. అంజనీబాయి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | శ్రీ ఆర్. అంజయ్య |
| | శ్రీ సయ్యద్ అహమద్ |
| | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | శ్రీమతి వి. జయకుమారి |
| | శ్రీమతి ఇందిరాగాంధి |
| | శ్రీ పి. కాశిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : శ్రీ వి. లక్ష్మీనారాయణ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(పదకొండవ సమావేశము : రెండవ రోజు)

---

మంగళవారము, జూలై 22, 1997

---

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

సభా కార్యక్రమము:
వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, మా పార్టీ తరఫున ఒక ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

(అంతరాయం)

Mr. Speaker:- I have received eight Adjournment Motions. Please let me read out them.

1. Adjournment motion given notice of by:

1. Smt. N. Lakshmi Parvathi
2. Sri G. Muddukrishnama Naidu
3. Sri H. Appayya Dora
4. Sri T.S.L. Naicker

With regard to construction of Alamatti Dam and Upper Thunga Project by Karnataka Government causing irrepairable loss to Andhra Pradesh which has been disallowed and which will be brought under special discussion.

2. Adjournment Motion given notice of by:

1. Sri Ch. Vittal Reddy
2. Sri P. Nageshwar Rao

3. Sri K. Ramakrishna
4. Sri D. Chinna Mallaiah
5. Sri Ch. Rajeshwar Rao
6. Sri Vanka Satyanarayana
7. Sri K. Subba Raju

With regard to Day-light Murder of Vengamma Naidu in Anantapur on 12-7-1997 which has been disallowed and if you want to discuss, you please come in a different form.

3. Adjournment Motion given notice of by:

1. Sri B. Venkateswara Rao
2. Sri M.A. Gafoor
3. Sri Paturu Ramaiah
4. Sri N. Narasimha Reddy
5. Sri J. Ranga Reddy
6. Sri K. Ramulu
7. Sri S. Venka Veeraiah
8. Sri D. Rajagopal

With regard to closure of Allwyn Auto Limited throwing thousands of workers on to the streets which resulted in widespread agitation among the workers throughout the State which has been disallowed and it will be allowed under special discussion.

4. Adjournment Motion given notice of by:

Sri Ch. Vidyasagar Rao

With regard to suspension of G.O. issued for the Classification of Scheduled Castes into A.B.C.D. by the High Court of Andhra Pradesh which has been disallowed.

5. Adjournment Motion given notice of by:

Sri P. Purushotham Rao

With regard to delay of monsoon which leads to loss of Kharif crops in Adilabad District which has been disallowed as it will be brought under special discussion tomorrow.

6. Adjournment Motion given notice of by:

Sri P. Indra Reddy

With regard to delay of monsoon in Telangana Area which leads to severe drought conditions in that Area which has been disallowed as the subject of drought condition in the State will be allowed tomorrow under special discussion.

7. Adjournment Motion given notice of by:

1. Sri P. Janardhan Reddy
2. Sri Gade Venkata Reddy
3. Sri M. Kodanda Reddy
4. Sri S. Sambaiah
5. Sri D. Nagender
6. Dr. D.L. Ravindra Reddy
7. Sri Kanna Lakshmi Narayana
8. Sri D.S. Redya Naik
9. Sri M. Seshadri
10. Sri E. Pratap Reddy
11. Sri M. Sikhamani
12. Sri K.R. Suresh Reddy
13. Sri R. Damoder Reddy
14. Sri N. Varada Rajulu Reddy
15. Sri K. Bapi Raju
16. Sri R. Venkat Reddy
17. Sri M. Narayana Reddy
18. Sri J.C. Diwaker Reddy

With regard to delay of monsoon, drought conditions are prevailing in various parts of the State and the ryots were put to great hardship which has been disallowed. Anyway this is also about drought conditions in the State.

శ్రీ కె బాపిరాజు (అత్తిలి) – నోటీస్ పూర్తిగా చదవలేదు. పూర్తిగా చదవండి సర్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.– అధ్యక్షా, మేమిచ్చిన సబ్జెక్ట్ పూర్తిగా చదివి వినిపించండి. రైతులకు గిట్టుబాటు ధర అందటం లేదు అనే విషయాలు కూడా అందులో ఉన్నాయి సర్

(అంతరాయం)

8. Adjournment Motion given notice of by:

Sri Asaduddin Owaisi

With regard to demolition of 400 slums from the localities of Hyderabad and thereby causing inconvenience to the down trodden which has been disallowed and if you want to discuss about it, you please come in a different form.

Sri Gade Venkat Reddy:- We have given notices under different categories.

(Interruptions)

Mr. Speaker:- According to the rule you have given so many items which are not supposed to be read-out.

(Interruptions)

You please hear me. You please hear me. You have given different issues under one head which are not supposed to be read out.

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- మేమిచ్చిన నోటీస్ పూర్తిగా చదివి వినిపించండి సర్.

Mr. Speaker:- Collection of excess Water Cess from the farmers and other different issues including drought which is the major one. If you want to raise other issues you please give a different notice and I will definitely read-out them.

(Interruptions)

I have read-out it. You please take your seat. Now the Question Hour.

(Interruptions)

You please hear me. The subject of drought will be brought tomorrow as a special subject.

(Interruptions)

(At this juncture the following Members of Congress party came to the Podium and started arguing with the Chair)

Sri Kanna Lakshmi Narayana, Sri D.S. Redya Naik, Sri E. Pratap Reddy, Sri N. Varada Rajulu Reddy, Sri T. Jeevan Reddy, Sri D. Nagender, Sri M. Sikhamani, Sri R. Venkat Reddy, Sri M. Narayana Reddy.

If you want to discuss, you can discuss it tomorrow. I will definitely allow it as a special discussion. I request the Members to leave the Podium.

(Interruptions)

You please leave the Podium.

9.10 Mr. Redya Naik Garu you are a Lawyer you please go through the Adjournment Motions. What they say? You compare the rule provisions of this letter under Adjournment Motion.

(Interruptions)

Please hear me. Don't argue in a wrong way. Did you see your notice. It is about adverse seasonal conditions in the State....

(Interruptions)

We have all discussed everything in the yesterday's Business Advisory Committee meeting. According to the decision taken during the meeting we have incorporated all these things.

(Interruptions)

No. I am sorry. I am sorry. Please don't argue hear. If you want to discuss anything you please come to my Chambers and ask. This is not good. Please go back to your seats.

(Interruptions)

I request you all to go back to your seats. Please go back to your seats. You first Let me know whether there is any coordination among yourselves. You have given two notices. If you are serious about drought, you please discuss it tomorrow I will definitely allow under a special discussion.

(Interruptions)

You have decided one thing in the meeting and you are arguing something here. This is very bad. I have read-out your adjournment motion. You please go back to your respective seats.

(Interruptions)

As a policy, at this juncture, I don't instruct anything. You please wait one hour. After Question Hour if you raise it I will ask the concerned Minister to reply whatever is possible. Don't waste my time. I will give permission only after Question Hour, but not now.

(Interruptions)

This is not correct. Whatever may be the issue, you should know the rules. According to the discussions taken place in the Business Advisory Committee the issues which are pertaining to the people of the State will be allowed on the floor of the House for discussion and other individual issues if anybody wants to raise, they can raise by giving a notice, I will definitely allow them and I will ask the Minister to give reply. But this is not the way.

(Interrutions)

Please don't stall the proceedings. Whatever you want to raise you raise only after Question Hour. I am sorry do not take-up. You are losing the Question Hour.

(Interruptions)

At this juncture, I will not permit anyone. You please co-operate with the Chair. I am sorry I don't give mike to anyone. I will allow only after Question Hour. I will stick to the Question Hour.

(Interruptions)

Collection of excess water cess from the farmers contrary to the act passed by the Legislature. Under Adjournment Motion only one issue has to be raised on the Floor of the House, But, you have included so many issues pertaining to different kinds of things.

(Interruptions)

You please hear me. Because you have mentioned so many items, I have not read out. The issue of drought will be brought-up for discussion tomorrow and relating to the collection of execess cess from the farmers contract to the Act passed by the Legislature and the sale of mirch by the farmers and other cereals and other issues you have mentioned. How many issues you will give under one Adjournment Motion? This is very bad. You please go through the rules.

(Interruptions)

Anyway, I have read-out. Please let us save the time of the House. The drought issue will come up for discussion before the House tomorrow. Now it is Question Hour.

(Interruptions)

I am Sorry, I will take-up Question Hour.

9.20 After Question Hour if you raise, I will
ఉ hear. After Question Hour I will definitely hear what you say. Please let us take up Question Hour.

(Sir T. Jeevan Reddy, Sir N. Varadarajulu Reddy, Sir D. Nagender and Sri D.S. Redya Naik rushed to the podium.)

Please take your seats. This is not at all good.

శ్రీ టి జీవన్‌రెడ్డి (జగిత్యాల) – యిది తీవ్రమయిన సమస్య సార్ రాష్ట్రంలో రైతులు చాలా బాధ పడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ – జీరో అవర్‌లో మీరు రెయిజ్ చేయండి నో, ఐ డోంట్ అలౌ యు.

Mr. Speaker:- You cannot dictate. Please take your seats We have discussed in the BAC. Ask your leaders. Please resume your seats.

(The Hon. Members at the podium continued to interrupt the proceedings standing at the podium.)

Mr. Speaker:- Then, I have to take action. You come in another form. Don't spoil the Question Hour. Don't waste the time in Question Hour. You come in another form and I will allow. I am sorry. Your leaders have participated in the discussion in BAC. It has been decided. Please resume your seats. Janardhan Reddygaru, this is not good at all. You don't have any coordination. I am sorry. You come in another form. You give notice under Rule 304.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి – సార్, రాష్ట్రంలో రైతులు గిట్టుబాటు ధరలు లేక చాలా యిబ్బందులు పడుతున్నారు ఈ విషయాన్ని టేకప్ చేయండి సార్

మిస్టర్ స్పీకర్.– మీరు నోటీసులు యివ్వండి ఈవిధంగా పోడియం వద్దకు వచ్చి గొడవ చేస్తే ఎలా? మీలో ఎవరైనా ఈ విషయం గురించి నోటీసులు యిచ్చారా, చెప్పండి 304 క్రింద యిచ్చారా, షార్ట్ నోటీస్ క్రింద యిచ్చారా చెప్పండి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:– యిచ్చినా, యివ్వకపోయినా యిది చాలా యింపార్టెంట్ యిష్యూ సార్

Mr. Speaker:- You don't follow the procedure. I am sorry I can't wait more than this. You come in another form and I will allow it. If you follow the procedure, I can say

anything. If you don't follow the procedure, I can't do anything. Please resume your seats. I don't allow. Even if you stand for hours together, I don't allow. Then I have to...

(Interruptions from Congress-I Members standing at the podium)

మిస్టర్ స్పీకర్ - మీ లీడర్స్ ఒకటి మాట్లాడుతున్నారు. మీరు ఒకటి చేస్తున్నారు రైతులకు సంబంధించిన యిష్యూలు వున్నాయి. మీరు నోటీసులు యిస్తే తప్పకుండా టేకప్ చేస్తాం

Mr. Speaker:- Go and discuss with your leaders who were there in the BAC. Please resume your seats. This is not good. Please take your seats.

Sri Kanna Laxminarayana (Peddakurapadu):- This is very important.

Mr. Speaker:- Whatever has been decided by the BAC is important. Please resume your seat.

(Sri Kanna Laxminarayana, Sri E. Prathap Reddy, Sri M. Shikamani and some other Congress-I Members also rushed to the podium)

Let me see what are the notices you have given. The House has to transact business according to the Rules but not according to your wish. I don't accept. I will go according to the agenda. Please resume your seats. Please don't waste the time. Please resume your seats.

శ్రీ టి. జీవన్‌రెడ్డి - యిది మీరు తప్పకుండా టేకప్ చేయాలి సార్

మిస్టర్ స్పీకర్:- నో జీవన్‌రెడ్డిగారు, ఐ కాన్ట్ అలౌ. మీరు నోటీసులు యివ్వండి మీరు నోటీసులు యిస్తే తీసుకుంటాం.

(అంతరాయం)

I don't allow at any cost. Please resume your seats. Please resume your seats. Please resume your seats. I don't allow. I heard a lot. Please resume your seats. Kodanda Reddy garu this is not at all good. I am very sorry.

(Interruptions)

Let me address your leaders. Please resume your seats. I will bring discussion on drought tomorrow. You can discuss. If you don't listen to the Chair, it is left to you. Please resume your seats.

(Continued interruptions from the Hon. Members standing at the podium)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి.- సార్, గిట్టుబాటు ధరలు లేక పండించిన పంటలకు సరైన ధరలు రావడం లేదని రైతులు బాధ పడుతున్నారు మీరు ఈ యిష్యూను చర్చకు యిపుడు చేపట్టాలి

మిస్టర్ స్పీకర్ - మీవాళ్ళతో చెప్పండి మీరు నోటీసులు యిస్తే నేను తప్పకుండా ఈ విషయాన్ని టేకప్ చేస్తాను రైతులకు సంబంధించిన యిష్యూలు చాలా వున్నాయి ముందు మీరు నోటీసులు యివ్వండి, దెన్ ఐ కెన్ టేకప్. నొ ఐ డోంట్ అలౌ

శ్రీ టి జీవన్‌రెడ్డి.- రైతుల సమస్యలపై డిస్కషన్ టేకప్ చేయండి సార్

Mr. Speaker:- This is the decision of BAC.

(అంతరాయం)

There must be some limit. We have to go according to the decision of BAC. We have put all these issues. I have categorically told in the BAC that the House will be meeting for eight days only and during these eight days in whatever form you want to come, you give notice and I will see that all the issues are brought before the House. You have to give different notices.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి):- సార్, యింతసేపు వాళ్ళే మాట్లాడారు. మేము కొన్ని విషయాల మీద మాట్లాడదలుచుకున్నాం సార్.

మిస్టర్ స్పీకర్.- నో, ఐ యమ్ వెరీ సార్

Your leaders speak something and you speak something different. It is not good. You are going contrary to the decisions of BAC. I am sorry.

(Interruptions)

I will bring that issue also. If you give notice, I will bring. If you want to speak about the farmers, you give notice. I will post it for tomorrow if you give notice.

(Interruptions)

Do you want to discuss the issue or not? You give notice, I will allow. Hereafter I don't call your leaders to the BAC, but I will call you. You don't confine to the decision of either your leader or the Chair. What is this? It is most irregular. You give notice, I will allow it tomorrow. If you want to discuss the farmers' issues, I will combine it with drought. If you want to discuss any important issue, I will bring it before the House and it is left to the House. I am not avoiding anything. You give notice.

(Interruption by Sri T. Jeevan Reddy)

No. I have my own records. I request all the Members to resume their seats.

(All the Hon. Members who were at the podium
(resumed their seats)

మీకేదైనా పర్టిక్యులర్ యిష్యూ వుంటే మీరు నోటీసులు యివ్వండి. నేను వాటిని తప్పకుండా పోస్ట్ చేస్తాను This is not the way. I will bring before the House. You discuss in detail. Let us not waste time.

(Interruptions)

Mr. Speaker:- You were there in the BAC. We have discussed several issues. I have brought all the issues on the agenda. They will be adjusted according to time under different heads. If you have any particular issue, you can bring it to my notice.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి - సార్ మీరు కొంచెం రైతుల సమస్యలను అర్థం చేసుకోండి సార్

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ.- స్పీకర్ సార్, ప్లీజ్, మీరు మా రెస్క్యూకు రావాలి.

మిస్టర్ స్పీకర్ - నో ఐ డోంట్ అలౌ Please resume seat. Once again I am informing the House that all the important issues pertaining to the whole State....

(Sri T. Jeevan Reedy rose from his seat and moved into the aisle)

Sri T. Jeevan Reddy:- Farmers' problems...

Mr. Speaker:- I will bring that issue also. I am not preventing anybody. I will bring it before the House and you discuss in detail. You can't discuss whenever you want. Please resume your seat. This is not the way. This House pertains to everybody. You are losing time. Hardly we have eight days. It is left to you.

(Sri T. Jeevan Reddy resumed his seat)

I will bring the farmers' issuee and drought tomorrow. You discuss in detail. Please resume your seat.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – రైతుల సమస్యలను చర్చించడానికి టైమ్ లూజ్ చేస్తున్నామని మీరు ఎలా అంటున్నారు సార్. ఈరోజు రైతుల సమస్యను డిస్కస్ చేయాలి క్వశ్చన్ అవర్‌ను వాయిదా వేయండి

Mr. Speaker:- I am sorry Janardhan Reddy garu. I will take up Question Hour. I will take up Question Hour only.

9 30 ఉ. శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- ఎస్ సి లకు సంబంధించి ఎ.బి సి డి కేటగరైజేషన్ విషయంలో హైకోర్టు స్టే ఇచ్చింది

శ్రీ బి వెంకటేశ్వరరావు (మధిర) – రాష్ట్రంలోని కరువు పరిస్థితి గురించి మేము నోటీసు ఇచ్చాం, అలాగే అల్విన్ ఆటో విషయంలో కూడా 304 క్రింద నోటీసు ఇచ్చాం

Mr. Speaker:- Not now, after Question Hour. After Question Hour you can say anything. I don't give mike to anybody at this juncture. I have not given mike to any one and I won't give you also. Already I told hundred times that drought will come tomorrow. 'Drought including farmers' problems' -- I will put like that. You discuss. I have categorically said that all the issues pertaining to the State and the people will be brought before the House. It is left to the House to discuss. We have hardly eight days time. అన్ని సమస్యలగురించి విడివిడిగా టైం ఇవ్వడానికి టైం ఎక్కడుంది? అన్నింటికీ కలిపి ఇస్తాను. Drought including farmers' problems will be brought tomorrow.

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి (పాతపట్నం) – ఎగువ తుంగ విషయం గురించి చెప్పండి

మిస్టర్ స్పీకర్ – ఎగువతుంగ ఇష్యూగాని, అల్‌మట్టి ఇష్యూగాని స్పెషల్ డిస్కషన్ తీసుకువస్తానని చెప్పాను

శ్రీ యం నర్సింహులు (ఆలేర్) – ప్రభుత్వం దయచేసి ప్రకటన చేస్తే బాగుంటుంది, ప్రజలు ఎదురుచూస్తున్నారు, ఆందోళన చేస్తున్నారు

మిస్టర్ స్పీకర్.- మనకు రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఉన్నాయి అందువల్ల క్వశ్చన్ అవర్ తరువాత చెప్పండి. జీరో అవర్ వున్నదే అందుకు. ఇట్లా అయితే కష్టం ·

శ్రీ యం· నర్సింహులు - ప్రజల్లో చాలా తీవ్రమైన వ్యతిరేకత వస్తున్నది అందువల్ల ప్రభుత్వాన్ని ప్రకటన చేయమనండి·

మిస్టర్ స్పీకర్:- ఫార్మర్స్ ప్రాబ్లమ్స్. అన్ని ప్రాబ్లమ్స్ గురించి చెప్పాను· క్వశ్చన్ అవర్ అయ్యాక రెయిజ్ చెయ్యండి

శ్రీ యం నర్సింహులు.- ఇది సామాజిక న్యాయానికి సంబంధించిన ఇష్యూ దయచేసి ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరుతున్నాను· బయట ప్రజలు తీవ్రమైన ఆందోళనకు గురి అవుతున్నారు ఇది మంచి పద్ధతి కాదు

Mr. Speaker:- 'After Question Hour. Please resume your seat.

శ్రీ యం· నర్సింహులు:- బయట తీవ్రమైన ఆందోళన ఉంది. అర్థం చేసుకోవాలి ·

Mr. Speaker:- After Question Hour, if you want to raise you can raise. That is why Zero Hour is there. Please resume your seat. Hon. Members are advised to utilise the opportunities according to time and according to Rules. Please resume your seat.

Sri P. Janardhan Reddy:- Farmers' problems..

Mr. Speaker:- I will include farmers' problems also along with drought tomorrow.

(Continued interruptions by Sri M. Narasimhulu)

Please resume your seat. You are a senior legislator. You raise after Question Hour. Please resume your seat. You understand the procedure in the House. After Question Hour, if you want to say anything you can say. I am not permitting you. Please resume your seat.

(Sri M. Narasimhulu insisted to speak)

Please resume your seat. After Question Hour, you can raise. This is Question Hour.

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### పారిశ్రామికీకరణకు ప్రోత్సాహం

1–

*5081–శ్రీ పి శ్రీనివాసరెడ్డి (బన్నవాడ), శ్రీమతి కె ప్రతిభా భారతి (ఎచ్చెర్ల), సర్వశ్రీ పి. సింగన్న దొర (పోలవరం), కె. చిట్టినాయుడు (పాడేరు), ఎ సుదర్శన్ (సూర్యాపేట్), ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం), ఆర్ చంద్రశేఖరరెడ్డి (వనపర్తి), శ్రీమతి ఎ అన్నపూర్ణాదేవి (ఆర్మూర్), శ్రీమతి ఎ. లక్ష్మీదేవమ్మ (తంబళ్ళపల్లె).– కార్మిక, ఉపాధికల్పనా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో పారిశ్రామికీకరణను ప్రోత్సహించుటకుగాను కర్మాగారాల శాఖ వారు ప్రణాళికలను త్వరితగతిన ఆమోదించేటట్లుగా చేయుటకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలెవ్వి,

(ఆ) ప్రణాళికలను ఎప్పటిలోగా ఆమోదిస్తారు?

కార్మిక మరియు ఉపాధి కల్పనాశాఖ మంత్రి (శ్రీ టి శ్రీనివాస్ యాదవ్):– (అ) త్వరితగతిన పరిష్కారమయ్యేందుకు వీలుగా ఫ్యాక్టరీల ప్రణాళికలను ఆమోదించే నిమిత్తం, ప్రాంతీయ స్థాయి, జిల్లా స్థాయిలోని సబార్డినేటు అధికారులందరికి అధికారాలను ఇవ్వడమయింది.

(ఆ) వారినుండి ప్రణాళికలు అందిన ఒక నెలలోపల ఆమోదించడం జరుగుతుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి – అధ్యక్షా, మంత్రిగారు ప్రాంతీయ స్థాయి, జిల్లా స్థాయి అధికారులందరికి అధికారాలను ఇవ్వడమయింది అన్నారు. వారికి మీరు ఇచ్చిన అధికారాలు ఏమిటి? ఇకపోతే వారినుండి ప్రణాళికలు అందిన నెలలోగా ఆమోదించడం జరుగుతుంది అన్నారు ఈ విషయంలో వారికి ఎప్పుడు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు? ఎప్పటిలోగా వస్తాయని అనుకొంటున్నారు?

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:– అధ్యక్షా, నెల రోజుల వ్యవధిలోనే ప్రణాళికలను ఆమోదించడం జరుగుతుంది దానికి సంబంధించి ఖచ్చితమైన ఆదేశాలను అధికారులకు ఇవ్వడం జరిగింది 20 హెచ్ పి సామర్థ్యం కలిగిన కర్మాగారాలకు సంబంధించి ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ చూస్తారు అదేవిధంగా 100 హెచ్ పి. సామర్థ్యం కలిగిన కర్మాగారాలకు సంబంధించి డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చూస్తారు. 500 హెచ్ పి సామర్థ్యం కలిగిన కర్మాగారాలకు సంబంధించి జాయింట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చూస్తారని మనవిచేస్తున్నాను

శ్రీ కె చిట్టినాయుడు – అధ్యక్షా, రాష్ట్ర పారిశ్రామికీకరణ అభివృద్ధి కోసం ఫ్యాక్టరీల శాఖ ద్వారా ప్రణాళికలకు త్వరితగతిన ఆమోదం లభించేటట్లు చూడడంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి? అదేవిధంగా ప్రణాళికలను ఎప్పటిలోగా ఆమోదించడం జరుగుతుంది అని మేము ప్రశ్నవేశాము అందుకు మంత్రిగారు ఇచ్చిన సమాధానం ఏమిటంటే త్వరితగతిన పరిష్కారమయ్యేందుకు వీలుగా ఫ్యాక్టరీల ప్రణాళికలను ఆమోదించే నిమిత్తం, ప్రాంతీయ స్థాయి, జిల్లాస్థాయిలోని సబార్డినేటు అధికారులందరికి అధికారాలను ఇవ్వడమయింది అన్నారు. అదేవిధంగా బి ప్రశ్నకు సమాధానంగా వారినుండి ప్రణాళికలు అందిన నెలలోగా ఆమోదించడం జరుగుతుందని చెప్పారు అసలు ఈవేళటి వరకు ఎన్ని ప్రతిపాదనలు వచ్చాయి? ఇప్పటివరకు ఎన్నింటిని ఆమోదించారు? మిగతా వాటిని ఎప్పటికి పూర్తి చేస్తారో చెపుతారా?

శ్రీ టి శ్రీనివాస యాదవ్ – అధ్యక్షా, స్పెసిఫిక్‌గా మూడు నెలల కాలంలోనే ఇవ్వాలని ఉంది 1996వ సంవత్సరంలో దరఖాస్తుల సంఖ్య 3936 ఒక నెల కాల వ్యవధిలో ఆమోదించిన ప్రణాళికల సంఖ్య 2862. అదేవిధంగా జూన్ 1997 వరకు అందిన ప్రణాళికలు 1947, ఒక నెల లోపల ఆమోదించినవి 1236

శ్రీ ఎస్. వెంకటేశ్వర రావు:– అధ్యక్షా, త్వరితగిన పరిష్కారమయ్యేందుకు వీలుగా ఫ్యాక్టరీల ప్రణాళికలను ఆమోదించే నిమిత్తం ప్రాంతీయ స్థాయి, జిల్లా స్థాయిలోని సబార్డినేటు అధికారులందరికి అధికారాలను ఇచ్చామన్నారు. వారికి ఏ తేదీన అధికారాలు ఇచ్చారు? ఒక నిర్దిష్టమైన సమయంలో ఈ ప్రణాళికలను తయారుచేసి ప్రభుత్వానికి పంపించడానికి ఏమైనా కాల పరిమితిని పెట్టారా? ఇక గత రెండు సంవత్సరాలుగా ఏమైనా ప్రణాళికలను తయారుచేశారా? వాటిలో ఏమైనా ఆమోదించారా లేదా అనేది స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి శ్రీనివాస యాదవ్ – అధ్యక్షా, ఈ విషయాన్ని గురించి చెప్పడం జరిగింది 1996వ సంవత్సరంలో ప్రణాళికలను రూపొందించడం జరిగింది. దానికి సుమారు 3936 దరఖాస్తులు రావడం జరిగింది 2862 ప్లాన్స్‌ను ఒక నెల కాల వ్యవధిలో ఆమోదించడం జరిగింది గత జూన్ మాసం వరకు అందిన ప్లాన్స్ 1947 అయితే వాటిలో నెలలోపల ఆమోదించినవి 1236.

9 40 ఉ. శ్రీ పి శ్రీనివాసరెడ్డి – అధ్యక్షా, గౌరవ మంత్రిగారు యీ ఫ్యాక్టరీల ప్రణాళికను ఆమోధించడానికి ప్రాంతీయ స్థాయిలో, జిల్లాస్థాయి సబార్డినేట్ అధికారులకు ఆదేశాలు యిచ్చామని చెప్పారు. ఇప్పటివరకు టోటల్‌గా కాలేదు. దరఖాస్తు చేసిన మూడు నెలల్లో 2 వేలు పరిష్కారం అయ్యాయి అన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా తీసుకుంటె, గ్రామీణ ప్రాంతంలో కూడా చాలామంది యువకులు యీ కర్మాగారాలను స్థాపించి నిరుద్యోగ సమస్యను తీర్చాలనే ఉద్దేశ్యంతో చాలా ముందుకు వస్తున్నారు.

జిల్లాలో వారి నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? నిబంధనల ప్రకారం ఎన్ని ఆమోదించారు? ఎన్ని పెండింగులో ఉన్నాయి? అధికారులు జాప్యం చేస్తే నిబంధనలను సడలించనప్పటికి కూడా ఎవరి నుంచి అయినా ఫిర్యాదులు అందాయా? అందితే ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ టి శ్రీనివాస యాదవ్ – 1996లో రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తులు 3930 అందాయి ఒక నెల కాలవ్యవధిలో ఆమోదించిన ప్లానులు 2,862 వున్నాయి, ఒక నెల నుంచి రెండు నెలల కాలవ్యవధిలో ఆమోదించినవి 181, రెండు నెలల నుంచి మూడు నెలల కాలవ్యవధిలో ఆమోదించినవి 96 వున్నాయి తిరస్కరించినవి 368. 1997లో యీ మాసము వరకు అందిన ప్లాన్ల సంఖ్య 1947 ఒక నెల కాలంలో ఆమోదించినవి 1236, ఒక నెల నుంచి రెండు నెలల కాలంలో ఆమోదించినవి 69, రెండు నెలల నుంచి మూడు నెలల కాలంలో ఆమోదించినవి 27, తిరస్కరించినవి 272.

శ్రీ టి వెంకటేశ్వరరావు.– అధ్యక్షా, రాష్ట్రంలో పరిశ్రమలను తెప్పించడానికి ప్రైవేటు రంగంలో పర్మిషన్ ఇవ్వడానికి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుందని చెప్పారు నేను ఎక్కువ వివరాల్లోకి పోను ఇన్‌టైమ్‌లో 'అల్పైట్ పేపర్ కంపెని' దరఖాస్తు పెట్టుకున్నారు ఎవరివల్లో ఒక మిస్టేక్ జరిగింది ప్లాటు నెంబరు బదులుగా సర్వే నెంబరు పడింది సరిచేసి తీసుకుని రమ్మన్నారు తీసుకెళ్ళారు – కాని దానికి పర్మిషన్ ఇవ్వలేదు తరువాత గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి లెటర్ ఇచ్చిన తరువాత వ్రాశారు దానికి ఆమోదిస్తారా లేదా? మంత్రిగారు యిచ్చిన సమాధానం పరిశ్రమలను ప్రోత్సహించడమంటె ఇదేనా? యిది సరైన పద్ధతి కాదు ప్లాటు నెంబరు సరిచేసుకుని రమ్మన్నారు తరువాత తిరస్కరించారు, ఇలా అయితే పరిశ్రమలను ఎలా ప్రోత్సహిస్తారు? మంత్రిగారు దీనిని సరిదిద్దుతారా లేదా?

శ్రీ టి శ్రీనివాస యాదవ్ – గౌరవసభ్యులు చెప్పిన విషయాలను పరిశీలించి నేను త్వరలో పరిష్కరిస్తాను రాష్ట్రవ్యాప్తంగా వున్న కర్మాగారాలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యం యీ ప్రభుత్వానికి వుంది. దానికి సంబంధించి మూడు నెలల కాలవ్యవధి వున్నప్పటికీ కూడా ఒక నెల కాలంలోనే పరిష్కరించడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలను విరివిగా నెలకొల్పడానికి ప్రభుత్వం గతంలో ఉన్నదానికంటె వేగంగా అప్లికేషన్స్ మంజూరు చేయడానికి ఫ్యాక్టరీస్ అధికారులకు అదేశాలిచ్చామని, కొంత సవరణ చేశామని చెప్పారు చెప్పుకుంటూనే వేల అప్లికేషన్స్ ఇంకా పెండింగులో ఉన్నాయని అంటున్నారు నేను మనవి చేసేది ఏమిటంటె, దేశంలో పారిశ్రామికంగా సరళీకృత విధానాలను తీసుకువచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతంలో వున్న పరిస్థితి మీకు తెలియనిది కాదు పంచాయతి నుంచి, ఇండస్ట్రినుంచి, ఫ్యాక్టరీస్ వారి దగ్గర నుంచి పర్మిషన్స్ అవసరం వివిధ డిపార్టుమెంట్సు నుంచి క్లియరెన్సు సర్టిఫికెట్లు అవసరం కావున,

ప్రభుత్వం దీనికి ఒక ఏకగవాక్ష పద్ధతి - సింగిల్ విండో సిస్టమ్ పెట్టి పారిశ్రామిక వేత్తలకు ఏర్పాటు చేస్తున్నారా? యీ సింగిల్ విండో సిస్టమ్ మన రాష్ట్రంలో ఇంతకు ముందు వుంది. దానికి జవాబు చెప్పాలి?

శ్రీ టి శ్రీనివాస యదవ్ - గౌరవసభ్యులు ఇంకో ప్రశ్న వేస్తే దానికి సమాధానం చెపుతాను అధ్యక్షా

శ్రీ కె లక్ష్మీనారాయణ - ఆ సింగిల్ విండో సిస్టమ్ వున్నదా లేదాయని అడుగుతున్నారు .

శ్రీ ఎం. కోదండరెడ్డి - పరిష్కారానికి ఇదీ ఒక పరిష్కారమార్గమని చెప్పాను సెంట్రల్ గవర్నమెంటు కూడా యీ పద్ధతిని ఎడాప్టు చేస్తున్నది రాష్ట్రప్రభుత్వంకూడ దీనిపై ఏమైనా చర్య తీసుకుంటుందా? యీ సిస్టమ్ వుందా అని అడుగుచున్నాను

శ్రీ టి శ్రీనివాస యాదవ్ - ఆలోచన చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి .- నేను మీద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటె , డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ - ఇండస్ట్రీస్ వారు ప్లాను ఎప్రూవ్ చేయడం జరుగుతుందని చెప్పారు ఒక నెలలో ఇన్ని ఆమోదించామని, ఇన్ని రిజెక్టు చేశామని చెప్పారు. డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారు పర్మిషన్ ఇస్తే మొత్తం పర్మిషన్ ఇచ్చినట్లేనా? డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ దేనికి వర్తిస్తుంది? వర్గీకరణ వుందా? హెవీ ఇండస్ట్రీస్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, కాటేజీ ఇండస్ట్రీస్ అని వర్గీకరణ వుందా? ఇలా హెవీ ఇండస్ట్రీస్‌కు ఎంత మంది అప్లయి చేశారు? ఇతర ఇండస్ట్రీస్‌కు ఎంత మంది అప్లయి చేశారు? ఎవరికి రిజెక్టు చేశారు హెవీ ఇండస్ట్రీస్‌కు ఎంత హెచ్‌పి. వుంది? స్మాల్ స్కేల్‌కు, కాటేజీ ఇండస్ట్రీస్‌కు ఎంత వుంది? అప్రూవల్ దేనికి ఇచ్చారు? డైరెక్టరు ఆఫ్ ఫ్యాక్టరీస్ ఫైనల్ అథారిటీయా?

శ్రీ టి శ్రీనివాస యాదవ్ - అధ్యక్షా, దీనికి సంబంధించి కొంతమంది అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది 100 హెచ్‌పి. సామర్థ్యం కలిగిన కర్మాగారానికి డిప్యూటీ ఇన్‌స్పెక్టరు ఆఫ్ ఫ్యాక్టరీస్, 500 హెచ్‌పి. వుంటె, జాయింటు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారికి అధికారాలు యివ్వడం జరిగింది గౌరవ సభ్యులు అడిగినదానికి - రాష్ట్ర వ్యాప్తంగా రిజెక్టు చేసినవి అనేదానికి సంబంధించి వారికి తప్పకుండా వివరాలు పంపిస్తానని మీద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు.- ఇండస్ట్రీస్‌కు సంబంధించి అప్లికేషన్స్ పెట్టుకుంటె ఎన్ని రోజుల్లో మంజూరు ఇస్తారు అనేదానికి మంత్రిగారు సరైన సమాధానం యివ్వలేదు మలేషియా, సింగపూర్ నుంచి ప్రవాస భారతీయులు యీ ఆంధ్ర రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టడానికి వస్తున్నారు. వారు అప్లికేషన్స్ పెట్టుకుంటె ఎలా ఇస్తున్నారు? సింగిల్‌విండో

వుందా? ఎన్ని సంవత్సరాల్లో మీరు పర్మిషన్ ఇవ్వడానికి వారికి నమ్మకం కల్గిస్తున్నారు? ఇది పరిశ్రమకు సంబంధించిన విషయం మంత్రిగారు సభకు వివరంగా తెలియచేస్తారా?

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి.– నేను మీద్వార మనవి చేసేది ఏమిటంటె, ఎవరు అయినా ఎన్ఆర్ఐ పెట్టుకుంటె, మళ్లీ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు పర్మిషన్ కొరకు పోవాలా? మీరు 100 హెచ్‌పి. వుంటె, డిఐఫ్‌కు అధికారం యిచ్చారు వారు ఇచ్చింది సరిపోతుందా? ఏదైనా పాలసీ ఎడాప్టు చేశారా? ముఖ్యమంత్రిగారు లక్షలకోట్లు పెట్టే వారిని తేసుకువస్తారని వచ్చింది పాలసి ఏమిటి? సింగిల్ విండో పాలసి చెప్పడం జరిగింది. లేబర్‌డిపార్టుమెంటుకు, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు ఇతర డిపార్టుమెంట్లకు పోవడం జరుగుతుందా? యిది ఏమి పాలసి? లేబరుడిపార్టుమెంటు పాలసి ఏమిటి?

శ్రీ టి శ్రీనివాస యాదవ్.– గౌరవనీయులైన విద్యాసాగరరావుగారు చెప్పినదానికి – ప్రభుత్వానికి మూడు నెలల కాలం వున్నప్పటికీ అవి ఒక నెలకాలంలోనే పూర్తిచేయాలని ఆదేశాలు యివ్వడం జరిగింది.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు (ముఖ్యమంత్రి) – ఇండస్ట్రి కొరకు అప్లికేషన్ పెట్టుకుంటె సింగిల్‌విండో సిస్టమ్ వుంది సింగిల్ విండో ద్వారా ఎవరు అయినా అప్లికేషన్ పెట్టుకుంటె, మాగ్జిమమ్ 30 రోజుల్లో క్లియరెన్సు ఇస్తున్నాము. 30 రోజుల్లో రాకపోతే నాదృష్టికి తేసుకురండి ఇమ్మీడియేట్‌గా ఏక్షన్ తేసుకుని పర్మిషన్ ఇస్తాము సందేహం లేదు. ప్రతి నెల, అధ్యక్షా, ఇక్కడ కూర్చుని మనం ఏదైనా మాట్లాడవచ్చు కాని, వాస్తవాలను వక్రీకరించి ఎవరూ మాట్లాడలేరు వాస్తవాలు కానప్పుడు బెనిఫిట్ రాదు. ఒకే ఒక మాట చెప్తాను. ఎక్కడా లేనిది, స్టేట్ లెవెల్‌లో స్టేట్ ఇన్‌వెస్టుమెంటు బోర్డు మీటింగు పెట్టాము. నిన్ననే రెవ్యూ చేశాం. రాష్ట్రానికి వచ్చే పిటిషన్లను క్లియర్ చేస్తున్నాము రిజెక్టు కూడా చేస్తున్నాము కొన్ని 30 రోజుల్లో చేస్తున్నామని మీకు తెలియ చేసుకుంటున్నాను కొంతమంది సభ్యులు మాట్లాడారు ఎన్ని సంవత్సరాల్లో ఎంత ఇన్‌వెస్టుమెంటు వచ్చింది అని. ఎంత ఇన్‌వెస్టుమెంటు వచ్చింది ప్రపంచానికి తెలుసు. డిటేల్స్ కావాలంటె డిస్కస్ చేస్తాము. ఇండస్ట్రి ఎక్కడ పెట్టాలంటె, ఆంధ్రప్రదేశ్ వుందనే ఉద్దేశ్యంతో చాలామంది ముందుకు వచ్చే విధంగా చేస్తున్నాము ఇన్‌వెస్టుమెంటు యింకా ఎక్కువ తేవడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రయత్నాలు సఫలీకృతం అయ్యే అవకాశాలు వున్నాయి అని తెలియచేసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఇది చాలా ఇంపార్టెంటు విషయం. నేను మనవి చేసేది ఏమిటంటె, ఎపిఐడిసికి అప్లికేషన్ పెట్టుకోవాలని చెప్పారు డైరెక్టరు ఆఫ్ ఫిషరీస్ వారు ఒక నెలలో పర్మిషన్ ఇస్తారని, కార్మికశాఖమంత్రిగారు చెప్పారు పాలసి ఏమిటి? లేబరు డిపార్టుమెంటుకు, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు పోయే అవకాశం వుంది? లేకపోతే ఇండస్ట్రీస్‌కు కొత్త లైసెన్సు ఇస్తారా అని మీద్వారా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు కడప జిల్లాలో సిమెంటు ఇండస్ట్రి గురించి బాంబె వారు దరఖాస్తు పెట్టుకుని ఒక సంవత్సరం పర్మిషన్ ఇవ్వలేదు 1200 కోట్ల రూపాయలుతో సిమెంటు ఇండస్ట్రి పెడతామని అంటె పర్మిషన్ ఇవ్వలేదు. అది వాస్తవం కాదని మీరు చెప్పండి?

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి.- స్పీకర్‌సర్, ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు పెట్టుకోవాలనే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు యిక్కడ తగిన వసతులు కల్పిస్తామన్నారు. ముఖ్యంగా భూమి రేట్లు ఆంధ్రప్రదేశ్‌లో ఇతర రాష్ట్రాలకంటె ఎక్కువగా వున్నాయి. రిజిస్ట్రేషన్ విలువలు యీ మధ్య విపరీతంగా పెంచడంతో ముందుకువచ్చే పారిశ్రామికవేత్తలు వెనక్కు వెళ్తున్నారు. దీని మీద ప్రభుత్వం చర్యతీసుకుంటుందా?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, నేను స్పష్టంగా చెప్పాను ఫ్యాక్టరీస్ వారుగాని, అన్ని డిపార్టుమెంట్సు వారు పర్మిషన్ ఇస్తారు స్టేట్ లెవెల్ ఇన్‌వెస్టుమెంటు బోర్డు అన్ని రెవ్యూ చేస్తున్నది వారు మెంబర్సుగా వుంటారు; ఎప్పటికప్పుడు టార్గెట్ ప్రకారం ముందుకు పోతున్నాము. ఏ క్లియరెన్సు కావాలన్నా కూడా ఇస్తున్నాము. ఒక ఇండస్ట్రీ డిస్‌ప్యూట్ వుంది, దానిపై డిస్కస్ చేస్తున్నారు. దానిపై అధికారులు నిర్ణయం తీసుకుంటారు. బాంబె గురించి చెప్పారు. ఆలోచిస్తే, ఉత్తర్‌ప్రదేశ్ తరువాత ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ఛార్జి చేస్తున్నా కూడా ఎపిఎస్ఇబి లాసెస్‌లో వున్నది. 50 శాతం పవర్ వ్యవసాయానికి కావాలి. విల్‌ఫరేజ్, తెప్ప చేసిన తరువాత కూడా పవర్ వంకేసే ఇండస్ట్రీస్ వచ్చే అవకాశాలున్నాయి. రీస్ట్రక్చర్ ఎలా చేయాలో చెప్పండి? ఎపిఎస్ఇబి గురించి డిస్కస్ చేస్తున్నాము శ్రీ జనార్ధన్‌రెడ్డిగారు చెప్పినట్లు ఫ్యాక్టరీస్, ఇండస్ట్రీస్, లేబరు డిపార్టుమెంటు, పొల్యూషన్ డిపార్టుమెంటు స్టేట్ ఇన్‌వెస్టుమెంటు బోర్డు అన్నిటికి కో ఆర్డినేట్ చేస్తున్నాయని చెపుతున్నాను.

## భూసేకరణ చట్టానికి సవరణ

2-

*4886- సర్వశ్రీ పి జనార్ధన్‌రెడ్డి, డి ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు), ఎం కోదండరెడ్డి, గాదె వెంకటరెడ్డి (పర్చూరు), డి. నాగేందర్ (ఆసీఫ్‌నగర్), కన్నా లక్ష్మీనారాయణ - రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రజాప్రయోజనాలక్కై జరిపే భూసేకరణ వ్యయాన్ని తగ్గించే విధంగా భూసేకరణ చట్టాన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం 1997, జనవరిలో ఢిల్లీలో జరిగిన రెవిన్యూ మంత్రుల సదస్సులో కేంద్రప్రభుత్వాన్ని అర్ధించినదా;

(ఆ) మౌలిక రేట్లతోపాటుగా రిజిస్ట్రేషన్ రేట్లను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరంగా పెంచుతూ సేకరణ వ్యయం విపరీతంగా పెరుగుటకు కారణమగుచున్న విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) అయినచో, సేకరణ వ్యయం పెరుగుదలపట్ల సదస్సులో 'గగ్గోలుపెట్టడంవల్ల ప్రయోజనమేమి?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్).- (అ) లేదండి

(ఆ) లేదండి రిజిస్ట్రేషను మౌలిక రేట్లను రాష్ట్రప్రభుత్వం నిరంతరం పెంచడంలేదు జంటనగరాలలోని భూమి విలువలలో వ్యత్యాసాలు ఉన్నట్లు కనుగొనడంవల్ల, 13 12 1995 తేదిగల రెవిన్యూ (రిజిస్ట్రేషను 1) శాఖ, ఎంఎస్ నెం 710 జీ ఓ ద్వారా జిల్లా కలెక్టరు అధ్యక్షతన ఏర్పాటైన అనామలీస్ రివ్యూకమిటీ సిఫారసుల ఆధారంగా, 1995 ఆగష్టులోను, 1996 డిసెంబరులోను వాటిని సవరించడం జరిగింది అనామలీస్ రివ్యూకమిటీ నుండి అందిన ప్రతిపాదనల ఆధారంగా, మెదక్, మహబూబ్‌నగర్, అనంతపురం, నల్గొండ, ఒంగోలు, శ్రీబాలాజీ, నిజమాబాదు జిల్లాలలోని కొన్ని ప్రాంతాల విషయంలో భూమి విలువలను కూడా సవరించడం జరిగింది మార్కెటు విలువ మార్గదర్శక సూత్రాలను (మౌలిక విలువలని పేర్కొనవచ్చును) నియతకాలికంగా సవరించేందుకొరకైన కార్యవిధానాన్ని పటిష్ఠవంతం చేయడానికి 1997, ఆంధ్రప్రదేశ్ మార్కెటు విలువల మార్గదర్శక సూత్రాల సవరణ నియమావళి అని పేర్కొనబడే నియమావళిని రూపొందించి, 21.6 1997 తేదిగల రెవిన్యూ (రిజిస్ట్రేషను 1) శాఖ ఎంఎస్ నెం 530 జి ఓ ద్వారా జారీచేయడమయింది ఈ నియామావళి పట్టణ ప్రాంతాలలో, విలువను వార్షిక సవరణను గ్రామీణ ప్రాంతాలలో ద్వివార్షిక సవరణను నింబంధిస్తుంది

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు

శ్రీ గాదె వెంకటరెడ్డి - స్పీకర్ సార్, ప్రప్రథమంగా ఆఫీసర్లు బాలాజీ డిస్ట్రిక్టు అని ఏర్పాటు చేయడం జరిగింది అది ఏర్పాటు అయిందా లేదాయని మొదటి ప్రశ్న అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 1995-96లో రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపుడ్యూటీ పెంచడం మీ దృష్టికి తీసుకువస్తున్నాను లాండు ఎక్విజిషన్ ఏక్టు ప్రకారం మూడు సంవత్సరాల క్రితం మార్కెట్ వాల్యూ రిజిస్ట్రేషన్స్ ఎట్లా ఉన్నాయి ఆలోచించండి? లాండు ఎక్విజిషన్ రేటు ఫిక్సు చేయడం మీకు తెలియంది కాదు. ఆంధ్రదేశంలో ఏవిధంగా రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచారో చూడండి? అన్ని ప్రాంతాల్లో, రూరల్ ఏరియాలలో రిజిస్ట్రేషన్ ఛార్జెస్ పెంచడం వల్ల ప్రభుత్వం సేకరించే భూమి రేట్లు చాలా పెరుగుతున్నాయి ప్రభుత్వానికి విపరీతమైన నష్టం జరుగుతోందనే పద్ధతిలో అడుగుతున్నాము ఎందుకు యీ విధంగా రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నారు రెండు నెలల క్రితం కూడా పెంచారు దాని వల్ల లాండు ఎక్విజిషన్ ఎఫెక్టు కాలేదని చెప్పారు యిది నిజం కాదు పటిష్ఠమైన విధానం రూపొందించాలి. దీనికి దానికి సంబంధం లేకుండా లాండు ఎక్విజిషన్ రూల్సు ఛేంజ్ చేసి అయినా సరె ఇక్కడ ఒక ప్రొవిజన్ క్రియేట్ చేసే అవకాశం వుందా లేదా యని తమద్వారా అడుగుతున్నాను. లాండు ఎక్విజిషన్ ఏక్టు సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించినది అయినా ప్రయత్నంచేయాలి

శ్రీ టి దేవేందర్ గౌడ్ - బాలాజీ జిల్లా రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు, అధికారుల సౌలభ్యం కొరకు ఏర్పటు చేసింది తప్ప వేరేది కాదు రెండవది వెంకటరెడ్డిగారు చెప్పారు మొత్తం యీ మధ్యకాలంలో తిరుపతి టౌన్‌ను డిపార్టుమెంటు పర్పస్‌కొరకు చేసుకున్నారు. తిరుపతి సరౌండింగులో రిజిస్ట్రేషన్ పర్పస్ కొరకు పెట్టుకున్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- చిత్తూరు జిల్లాలోకూడా తిరుపతి వుంది. జిల్లా ఫారమ్ కాలేదు ఏరియా అంటె, ఎన్ని తాలూకాలు, ఎన్ని మండలాలు ఎంతవరకు అప్లయి చేస్తున్నారు బాలాజీ జిల్లా అని నొటిఫికేషన్ ఇష్యూ చేశారంటె అందులో అర్థం లేదు

శ్రీ టి దేవేందర్ గౌడ్ - కావాలంటె సెపరేట్‌గా పర్టికులర్స్ ఇస్తాను. రెండవది ఫ్రీక్వెంటుగా రేట్లు పెంచుతున్నారనే విషయం చెప్పారు మనకు స్పెసిఫిక్‌గా రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో రూల్సు లేవు. గవర్నమెంటు ఎప్పుడు అయినాసరె యీ రేట్లను రివ్యూ చేయడానికి అవకాశంవుంది.మనకువున్న ప్రస్తుత పరిస్థితి ఏమిటంటె, యీ మధ్య కాలంలో హైదరాబాదు, ముఖ్యంగా సరౌండింగు ఏరియాలో అబ్‌నార్మల్‌గా రేట్లు పెరిగాయి అర్బన్ డెవలప్‌మెంటు అథారిటి పరిధిలో పడిపోయాయి మా ఓన్ డిపార్టుమెంటు సర్వే లోపల యీ విషయాలు బయటపడ్డ తరువాత కొద్దిగా రేట్సు పెంచడం జరిగింది రెండు పర్యాయాలు పెంచాము కేవలం మార్కెట్ వాల్యూ పెంచడం జరిగింది ఆవిధంగా చేయడం జరిగింది కొన్ని ప్రాంతాల్లో, యీ మధ్య కాలంలో కన్‌ఫ్యూజన్ వుండకూడదనే ఉద్దేశ్యంతో రూల్సు ఫ్రేమ్ చేసి ప్రతి సంవత్సరం మునిసిపాలిటీల్లో, రూరల్ ఏరియాస్‌లో రెండు సంవత్సరాలకు ఒకసారి రివిజన్ చేయడానికి 'రూల్సు పెట్టాము భవిష్యత్తులో క్లియర్‌గా జనానికి

డా డి ఎల్ రవీంద్రారెడ్డి:- మొదటి ప్రశ్న ఏమిటంటె, భూసేకరణ చట్టాన్ని సవరించే ప్రతిపాదన ప్రభుత్వం ముందు వుందా? సెక్షన్ 18ను ఏమైనా సవరించాలని ప్రభుత్వం ప్రతిపాదన చేస్తున్నదా? మూడవది - యీ జీవో నెం 530 రెవిన్యూ - ది 21 6 97న ఒక ఇష్యూ చేశారు రూరల్ ఏరియాస్‌లో అయితే బై - ఎన్యుయల్ ప్రొవిజన్, అర్బన్ ఏరియాలో ఎన్యుయల్ రివిజన్ అని పెట్టారు. దీని మీద గ్రామీణ

10 00 | ప్రాంత ప్రజలు, అర్బన్ ప్రజలు, బిల్డర్స్, రియల్ ఎస్టేట్ వారు ప్రభుత్వానికి
ఉ | ఒక రిప్రజంటేషన్ ఇచ్చారు ఇది చాలా దారుణంగా ఉంది, ఈ విధంగా ప్రతి

సంవత్సరం రివిజన్ చెయ్యడం సర్నైనది కాదు, ఇప్పటికే రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఎక్కువగా వసూలు చేస్తున్నారు, బేసిక్ రేట్స్ రెండు సార్లు పెంచారు, దయచేసి ప్రభుత్వం పరిశీలిస్తుందా అని అర్జీలు ఇచ్చారు. ప్రభుత్వం స్పందించి, యాన్యువల్, బైయాన్యువల్ అని కాకుండా ఇంకా పొడిగించే ప్రతిపాదన చేస్తుందా? రిజిస్ట్రేషన్ రేట్స్, బేసిక్ రేట్స్ పెంచడం వల్ల చాలా వరకూ రిజిస్ట్రేషన్స్ జరపకుండా, ఆర్. ఆర్ యాక్టు క్రింద కానీ వేరే విధంగా కానీ భూములు బదలాయింపులు చేస్తున్న మాట వాస్తవమా? ఆర్థిక మంత్రి చిదంబరంగారు ముఖ్యమంత్రుల సమక్షంలో చెప్పారు పన్నుల రేటు పెంచడం వల్ల దొంగతనం జరుగుతోంది అన్నారు. ఇప్పటికే విపరీతంగా పెంచడం వల్ల తప్పుడు సమాచారం ఇచ్చి, రిజిస్ట్రేషన్స్ జరగకుండా చేస్తున్నారు దానిని అరికట్టడానికి తగ్గించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ టి దేవేందర్ గౌడ్:- ల్యాండ్ ఎక్విజిషన్ యాక్టులో మార్పులు తెచ్చే ప్రతిపాదన ఉందా అన్నారు ఇది సెంట్రల్ యాక్టు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది రాష్ట్ర ప్రభుత్వం తరఫున చీఫ్ సెక్రెటరీస్ మీటింగ్‌లో మన చీఫ్ సెక్రెటరీగారి ద్వారా సెక్షన్ 18కి మార్పు తేవాలని మేము ప్రతిపాదించాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దృష్టికి తెచ్చాము. అదే విధంగా డిపార్ట్‌మెంట్‌లో ప్రతి సంవత్సరానికి, రెండు సంవత్సరాలకు రూల్స్ ఫ్రేం

చేసుకున్నారు. దీని వల్ల ఆందోళనగా ఉందనే విషయం చెప్పారు దీనిలో క్లియర్‌గా చెప్పాము. 15 శాతం ఎక్సెస్ ఉండడానికి ప్రతి సంవత్సరం మునిసిపల్ ఏరియాస్‌లో, గ్రామీణ ప్రాంతాలలో రెండు సంవత్సరాలకు ఒకసారి రివిజన్ అనేది తమిళనాడు, ఇతర ప్రాంతాలలో చేస్తున్నారు దీని వల్ల ప్రజలకు క్లారిటీ ఉంటుంది మార్కెట్ వాల్యూకి, దీనికి ఎంత తేడా ఉంది అనేది, ఒకవేళ ఎక్కువగా ఫిక్స్ చేయబడింది అనేది ఉంటే ఇమీడియెట్‌గా కలెక్టర్ దృష్టికి తేవచ్చును ఆ విధంగా ప్రొవిజన్ పెట్టాము

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్).– అధ్యక్షా, హైదరాబాద్ సిటీని అర్బన్ ఏరియాగా గుర్తించారు రోడ్ వైడెనింగ్ జరిగేటప్పుడు ల్యాండ్ ఎక్విజిషన్ చేసేటప్పుడు తీసుకున్న దానికి చాలా తక్కువ రేటు ఇస్తున్నారు స్క్వేర్ యార్డ్‌కి రు 169 అంటే రు 170 వరకూ సుమారుగా ఇస్తున్నారు దశాబ్దాల నుంచి కోట్లు ఖర్చు చేసిన దానికి, తక్కువ రేటు ఇవ్వడం వల్ల ఎవరూ ముందుకు రావడం లేదు ల్యాండ్ ఎక్విజిషన్‌లో డబ్బు ఇచ్చే బదులు ప్రభుత్వ స్థలంలో అర్బన్ ఏరియాలో ల్యాండ్ ఇస్తారా? అర్బన్ ఏరియాస్‌లో అబ్‌నార్మల్‌గా రేట్లు పెంచారని అంటున్నారు ఒక చోట గజం రు 1000/– ఉండదు కానీ ప్రభుత్వం గజం రు 3000/–కు అమ్ముతుంది ఏ రకంగా ప్రజలను మోసం చేస్తున్నారో చూడండి స్టాంప్ డ్యూటీ క్రింద డబ్బు రాబట్టడానికి రేట్స్‌ని ప్రభుత్వమే పెంచుతోంది. గజం రు 100 ఉంటే, రు 1000 అనే గజం రు. 1000 ఉంటే రు రు 10,000 అనే పెంచడం ఎంతవరకూ సమంజసం? పేదలు ఇళ్ల స్థలాలు కొనలేక ఇబ్బంది పడుతున్నారు మధ్యదళారులు రు 10 వేలు ఉంటే, రు. 5 వేలకు కొనమని వత్తిడి చేస్తున్నారు సర్వే డిపార్ట్‌మెంట్, రిజిస్ట్రార్ ఆఫీసులలో జరిగే అవకతవకల వల్ల ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు వీటిని సరిచెయ్యడానికి రెవెన్యూ మినిస్టర్‌గారు చర్య తీసుకుంటారా?

శ్రీ టి దేవేందర్ గౌడ్.– బాల్‌రెడ్డిగారు రోడ్ వైడెనింగ్‌లో తక్కువ రేటు ఇస్తున్నారని, డబ్బుకు బదులు స్థలం ఇస్తారా అని అడిగారు స్పెసిఫిక్‌గా ఏ ప్రాంతంలో అన్నది చెబితే చెబుతాను స్పష్టంగా ప్రశ్న వేస్తే చెబుతాను కొన్ని ప్రాంతాలలో ఎక్కువగా పెంచారు అని అంటున్నారు టోటల్‌గా అన్ని ఏరియాస్‌లో సర్వే చేయించి రేట్స్ వేశాము 47(ఎ) ప్రకారం ప్రొవిజన్ ఉంది. రేటు ఎక్కువగా ఉంది అని అంటే వెంటనే కలెక్టర్‌కు అప్లయ్ చెయ్యవచ్చు రిజిస్ట్రేషన్ అయినా, రేటు ఎక్సెస్ ఉంటే తక్కువ చేసే పవర్స్ పెట్టాము. కోర్టుకు పోయే ప్రొవిజన్స్ కూడా ఉన్నాయి. ఎక్కడయినా అన్యాయంగా రేట్లు పెంచాము అనేది వాస్తవం కాదు. కొన్ని చోట్ల రేట్స్ ఇప్పటికీ ఇంకా తక్కువగానే ఉన్నాయి అని అనుకుంటున్నాము గౌరవ సభ్యులు పర్టిక్యులర్ ఏరియాలో ఎక్కువగా పెంచారు అని మా దృష్టికి తెస్తే దానిని సరిచెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):– అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారి దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను గతంలో కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాను. దేవాలయ భూములలో 30, 40 సంవత్సరాల నుంచి ఉన్న వారికి అస్సైన్

చెయ్యాలని, ల్యాండ్ ఫ్రీగా ఇవ్వాలని అన్నారు తరువాత మార్కెట్ రేట్ ఇక ఇచ్చారు గజం రు 200 అని పెట్టారు 20,30 గజాలకు డబ్బు కట్టారు కానీ రు 2000కు రిజిస్ట్రేషన్ చెయ్యమని డిమాండ్ చేస్తున్నారు రు 2000, రు 3000 పెట్టి చేసే భూమికి రెండు రెట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించవలసిన పరిస్థితి వచ్చింది ఎప్పటి నుంచో మునిసిపల్ ప్రాంతాలలో తాడిపత్రి, వరంగల్ వంటి చోట్ల వెంచర్ ల్యాండ్స్ ఉన్నాయి బేసిక్ వేల్యూ రు 2000 ఈ రోజు రన్నింగ్ మార్కెట్ రేటు ప్రకారం వేల్యూ చేస్తే, రు 30,000 రిజిస్ట్రేషన్‌కి అవుతుంది రిజిస్ట్రేషన్స్ ఆగిపోతున్నాయి బేసిక్ వేల్యూ ఫిక్స్ చేసి పెట్టారు దానికి స్పెషల్ కేసు క్రింద ఎగ్జెంప్షన్ ఇస్తే కానీ పేదలకు న్యాయం జరగదు చాలా పెండింగ్ ఉన్నాయి

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) :- سڑکوں کو چوڑی کرنیکے لئے جو بھی گھریں سڑکوں کے کنارے ہیں ان مالک مکانوں سے حاصل کرنے کیلئے بلدیہ بہت ہی کم معاوضہ دے رہی ہے۔ ان لوگوں کو صرف ۱۶۹ روپیہ دے رہی ہے جبکہ گورنمنٹ وہاں کی زمینات کی رجسٹری کیلئے ۲۰۰۰ روپئے فی گز اور ۲۵۰۰ روپئے فی گز اسٹامپ ڈیوٹی لے رہی ہے۔ میرا حکومت سے مطالبہ ہے کہ مالک مکانوں سے جو بھی زمینات سڑکوں کی توسیع کرنے کیلئے حاصل کی جارہی ہے وہاں پر جو بھی گورنمنٹ کی قیمت ہے اس حساب سے دینا چاہئیے ۔

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ఉద్దేశంతో రిజిస్ట్రేషన్ ఛార్జెస్‌ను ఎన్‌హాన్స్ చేశారు. రిజిస్ట్రేషన్ ఎన్‌హాన్స్ చేశారు కనుక వేల్యూ పెంచారు ఆ రకంగా పెంచినప్పటి నుంచి ఇప్పటి వరకూ వచ్చిన ఆదాయం ఎంత? గతంలో ఎన్‌హాన్స్ చెయ్యక ముందు జరిగిన రిజిస్ట్రేషన్స్ ఎన్ని? ఎన్‌హాన్స్ చెయ్యడం వల్ల చాలా మంది దొడ్డిదారిన మార్గాలు వెతుక్కొని, రిజిస్ట్రేషన్స్ అవుతున్నారు

10 10 ఉ. ఈ రోజు మీరు ఎనౌన్స్‌మెంట్ చేసిన తరువాత ప్రభుత్వానికి గతంలో వచ్చిన ఆదాయం కంటే తక్కువ ఆదాయం వస్తున్నదని తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను అదే విధంగా జంటనగరాలలో ఈ మధ్య కాలంలో రోడ్ వైడెనింగ్ ప్రోగ్రామ్‌లో బాల్‌రెడ్డిగారు చెప్పినట్లు దీనిలో కొంత మందికి మీరేదయితే వేల్యూ ఫిక్స్ చేశారో దానిలో సగం కూడా ఇవ్వడం లేదు 1/4 కూడా ఇవ్వడం లేదు

మిస్టర్ స్పీకర్ – రోడ్ వైడెనింగ్‌కు దీనికి సంబంధం ఏమిటి?

శ్రీ డి. నాగేందర్:- నేను కంప్లీట్ చేస్తాను ప్రభుత్వానికి ఒక రేటు ప్రజలకు ఒక రేటు

మిస్టర్ స్పీకర్.– మీరు రోడ్ వైడెనింగ్ గురించి సపరేట్ క్వశ్చన్ వేయండి ఈ క్వశ్చన్ వేరు. రోడ్ వైడెనింగ్ వేరు. వుయ్ డోంట్ హేవ్ ఎనీ టైం నౌ.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ – పడమర):– అధ్యక్షా, రిజిస్ట్రేషన్‌కు సంబంధించి పట్టాదారు పాసు పుస్తకాలు లింకు పెట్టారు ఎక్కడైతే పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నారో అక్కడే రిజిస్ట్రేషన్స్ చేస్తున్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు లేని చోట రిజిస్ట్రేషన్స్ జరగడం లేదు. కుంటుపడుతున్నాయి కాబట్టి ఈ సమస్యను నివారించడానికి రిజిస్ట్రేషన్స్ సక్రమంగా జరగడం కోసం సత్వరమే చర్యలు తీసుకుంటారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ – సర్, బుచ్చయ్య చౌదరిగారు ఒక స్పెసిఫిక్ కేస్ చెప్పారు అలాంటి విషయాలలో ప్రభుత్వం కేస్ బై కేస్ ఏదయినా రిలాక్జేషన్ అవసరం ఉంటే ఇస్తున్నాము. స్పెసిఫిక్ కేస్ ఉంటే రిఫరెన్స్ ఇస్తే అది కూడా కన్సిడర్ చేస్తాము అమానుల్లా ఖాన్‌గారు, నాగేందర్‌గారు రోడ్ వైడెనింగ్‌కు సంబంధించి రెయిజ్ చేశారు అది మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన ప్రశ్న వారు మార్కెట్ రేటు అన్నారు నేను ఇంతకు ముందు చెప్పాను ఫ్లోర్ ఏరియాస్ కానీ వేరే కానీ రెండు, మూడు స్కీమ్స్ ఉన్నాయి అయినా నేను వారి దృష్టికి కూడా తీసుకు వెళతాను నాగేందర్‌గారు అసలు రెవిన్యూ పడిపోయిందన్నారు మొత్తం దేశంలో మన రాష్ట్రంలోనే 35 శాతం అధికంగా లాస్టియర్ రెవిన్యూ వచ్చింది కంట్రీలో ఎక్కడా లేదు 35 శాతం ఇంక్రీజ్ వచ్చింది

శ్రీ డి నాగేందర్.– గత సంవత్సరం వచ్చిన ఆదాయం ఎంత? అంతకు ముందు వచ్చిన ఆదాయం ఎంత? అది చెప్పండి.

శ్రీ టి దేవేందర్ గౌడ్ – నేను అదే విషయం చెబుతున్నాను. 35 శాతం ఇంక్రీజ్ వచ్చింది. ప్రభుత్వానికి హయ్యెస్ట్ రెవెన్యూ వచ్చిందని తెలియజేస్తున్నాను

సుబ్బరాజుగారు తెలియజేశారు పట్టేదారు పాసు పుస్తకాలు రాష్ట్రంలో మనం అమలు చేశాము పాసు పుస్తకాలు ఉంటేనే రిజిస్ట్రేషన్స్ చేయాలని చెప్పాము. ఈ మధ్య కాలంలో కొన్ని విషయాలు మా దృష్టికి తీసుకు వచ్చారు. పాస్ పుస్తకాలు తీసుకోవడానికి ఎలిజిబుల్ ఉన్న వారు ఉన్నారు దాని ప్రకారం ఎవరైనా ఎలిజిబుల్ ఉన్న వ్యక్తి వస్తే అక్కడే రిజిస్ట్రేషన్ చేయమని ఎమెండ్‌మెంట్ చేయమంటున్నాము. ఎలిజిబుల్ పర్సన్‌కు ఇమీడియట్‌గా ఇష్యూ చేయవలసిందిగా రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ఎం ఆర్.ఒ.గారి దృష్టికి తీసుకు వచ్చి అది వచ్చేట్టుగా ఏర్పాటు చేయవలసిందిగా మేము ఆర్డర్స్ ఇష్యూ చేస్తున్నాము

మిస్టర్ స్పీకర్:– ఆల్ రెడీ వనవర్ ఈజ్ ఓవర్. క్వ నెం 5014. ఇకపైన సింగిల్ సప్లమెంటరీ

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి – మంత్రిగారు చెప్పిన దానికి అడుగుతున్నాము ఒక చిన్న క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వండి

మిస్టర్ స్పీకర్ – ఇప్పటికే 10 10 అయిపోయింది ఇకప్పైన ఏంలేదు సప్లమెంటరీ

శ్రీ పి జనార్ధన్ రెడ్డి – అధ్యక్షా, ఇప్పుడు రెవిన్యూ మినిస్టర్‌గారు జవాబు ఇస్తూ చెప్పడం జరిగింది. ఈ రోడ్ వైడెనింగ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు చూస్తున్నారని చెప్పడం జరిగింది నగరంలో ఎక్కడైతే మార్కెట్ రేటు 15, 10, 5 వేలు పెట్టారో అక్కడ రోడ్ వైడెనింగ్ జరిగే జాగాలో రు. 169లు గజం లెక్కన మునిసిపల్ డిపార్ట్‌మెంట్ వారు వారికి నష్టపరిహారం చెల్లించడం జరుగుతోంది ఈ రేటు ఎవరు ఫిక్స్ చేస్తారు? రు 169 లు ఫిక్స్ వేయమని చెప్పింది రెవిన్యూ డిపార్ట్‌మెంటా? కాదా? రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ కాదా? అటువంటప్పుడు మీరు ఎమెండ్‌మెంట్ ఎందుకు చేయరు? తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 4 సార్లు రిజిస్ట్రేషన్ ఫీజులు పెంచారు అటువంటప్పుడు ప్రజలకు ఇచ్చేది ఎందుకు పెంచరు? మీకు వచ్చే ఆదాయం పెంచుకుంటున్నారు ప్రజలకు ఇచ్చే డబ్బు ఎందుకు కౌంట్ చేసి ఇవ్వడం లేదు జనానికి ఎందుకు అన్యాయం చేస్తున్నారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్.– నేను రిపీటెడ్‌గా చెప్పాను మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌తో కూడా మాట్లాడాను దేరార్ స్పెసిఫిక్ ప్రోగ్రామ్స్. వైడనింగ్ ప్రోగ్రాంలో కొంత ఎఫ్ఎస్ఐ పెంచడానికి దీనిలో కన్సెషన్ ఇస్తున్నారు. నేను కూడా వారితో మాట్లాడుతున్నాను రోడ్ వైడెనింగ్ కాంపెన్సేషన్ విషయంలో కూడా ఏమయినా గైడ్‌లైన్స్ ఉంటే అవి కూడా మాట్లాడి తగిన విధంగా న్యాయం జరిగేట్లు చేస్తాము

శ్రీ పి జనార్ధన్ రెడ్డి.– అన్నీ చేస్తామంటారు ఏమీ చేయరు? ఫైనాన్స్ ఇష్యూస్‌లో చట్టాలు తెస్తాము అన్నారు అన్ని చేస్తామంటారు అన్నీ మాట్లాడతారు ఏమీ చేయరు

## గనుల లీజులను సరళీకరించుట

3–

*5014– సర్వశ్రీ ఆర్ చంద్రశేఖరరెడ్డి, సి కృష్ణయాదవ్ (హిమయత్‌నగర్), జి విజయ రామారావు (గజ్వేల్), శ్రీమతి కె ప్రతిభా భారతి, శ్రీ ఎన్ వెంకటేశ్వర రావు.– గనులు, భూ విజ్ఞాన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) గనుల లీజు మంజూరుకు ప్రస్తుతమున్న కార్య విధానాలను సరళీకరించాలను ప్రతిపాదన ఏదైనా కలదా,

(అ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి;

(ఇ) అది ఏ తేదీనుంచి అమలులోకి వస్తుంది?

గనులు, భూగర్భ శాఖ మంత్రి(డాక్టర్ ఎ చంద్రశేఖర్)– (అ) అవునండీ

(ఆ) తిరస్కరించబడినట్లుగా భావించే క్లాజును భారత ప్రభుత్వం తొలగించింది తదుపరి 'సి' – భాగంలో పొందుపరచిన మొదటి అనుసూచి ఖనిజాలకు సంబంధించి అన్వేషణ లైసెన్సు/గనుల త్రవ్వకం కౌలు నవీకరణ కొరకు, 30–1–1997 తేదీగల ఎస్ ఓ·నెం 69 (ఇ) ద్వారా భారత ప్రభుత్వం అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది గనుల లీజు/అన్వేషణ లైసెన్సులను పరిష్కరించడానికి ప్రస్తుతం కాలపరిమితి లేదు అయితే, గనులు త్రవ్వకం కౌలు/అన్వేషణ లైసెన్సుల దరఖాస్తులను పరిష్కరించడంలో మితిమీరిన ఆలస్యాలను నివారించడానికి, కాలవ్యవధి ప్రాతిపదికప్పై, వాటిని పరిష్కరించడానికిగాను, తరుపరి అధికారాలను రాష్ట్రప్రభుత్వానికి అప్పగించడానికి భారతప్రభుత్వ గనుల శాఖ కార్యదర్శి అధ్యక్షతన ఒక కమిటీని భారతప్రభుత్వం ఏర్పాటు చేసింది·

(ఇ) ఈ విషయం భారత ప్రభుత్వ పరిశీలనలో ఉంది·

శ్రీ ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి – గనుల లీజింగ్‌కు సబంధించింది, గవర్నమెంటాఫ్ ఇండియా పరిశీలనలో ఉందని చెబుతున్నారు అయితే రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఈ అంశంలో చెప్పలేదు· స్టేట్ గవర్నమెంట్ యొక్క పాలసీ మైన్స్ లీజింగ్ విషయంలో ఏమిటి?

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి.– సింగిల్ సప్లమెంటరీ అంటున్నారు ఇది చాలా ఇంపార్టెంట్ పోస్ట్‌పోన్ చేయండి·

శ్రీ ఆర్ చంద్రశేఖరరెడ్డి – ఇంపార్టెంటే కాని గంటల టైం ఒక క్వశ్చన్ పైన తీసుకుని చేశారు· అందుచేత ఇంపార్టెంటు ప్రశ్నలకు ప్రయారిటీ లేకుండా డీవియేషన్ రావడం వల్ల పోయింది· పోస్ట్‌పోన్‌మెంట్ కాదు మాకు ఇది ఇవ్వాళే కావాలి

రెండవ పాయింట్ రాష్ట్రంలో ఎన్ని అప్లికేషన్స్ పెండింగ్ ఉన్నాయి? ఏ ఏ అధికారుల వద్ద ఉన్నాయి? ఏ స్థాయిలో పెండింగ్ ఉన్నాయి? మూడవది· రిజర్వ్ ఫారెస్టులున్నాయి· అక్కడ మైన్స్ లీడింగ్ ఇచ్చేది బ్యాన్ ఉంది కాని ఇల్లీగల్ మైనింగ్ అవుతోంది దానిని ప్రివెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

డాక్టర్ ఎ· చంద్రశేఖర్.– రాష్ట్ర ప్రభుత్వ విధానంలో ఇప్పుడున్న విధానంలో ఈరోజు ఏదయితే లీజ్ దరఖాస్తుల పరిష్కారంలో జరుగుతున్న కాలయాపన తొలగించాలనే

విధానం కొరకు ఇప్పుడున్న విధానం ఎస్.ఓసి కలక్టర్‌గారి దగ్గరున్న పరిస్థితిలో దానిని జిల్లా కలక్టర్ల నుంచి తీసి వేసి ఎమ్·ఆర్·ఓ లెవల్లో ఈ యొక్క నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇచ్చినట్లయితే దానిని వెంటనే పరిష్కారం చేయడానికి వస్తుందనే ఉద్దేశ్యంతో ఎం ఆర్·ఓ· లెవల్లో పెట్టాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది· అదే విధంగా మైనర్ మినరల్స్‌కు సంబంధించినంత వరకూ లీజ్ దరఖాస్తులు మూడు మాసాల్లో పూర్తి చేయాలని, మేజర్ మినరల్స్‌కు సంబంధించి 6 మాసాల్లో కంప్లీట్ చేయాలని, ఫారెస్టు ఏరియాలో లీజ్ దరఖాస్తులకు సంబంధించి 9 నెలల్లో కంప్లీట్ చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది వచ్చే నెలలో దానిని ప్రవేశ పెట్టబోతున్నాము రాష్ట్రంలో అప్ టు 1997 వరకు టోటల్ మైనింగ్ లీజ్ అప్లికేషన్స్ 1838 పెండింగ్ ఉన్నాయి 1977 కలక్టర్ లెవల్లో పెండింగ్ ఉన్నాయి· అదే విధంగా ఎ డి జి ఎమ్ లెవల్లో 812, డి ఎమ్ జి లెవల్లో 242 ఈ విధంగా డిపార్టుమెంట్‌లో పెండింగ్ ఉన్న మాట వాస్తవం· రీజనల్‌వైజ్ మీటింగ్స్ పెట్టి మొత్తం లీజ్‌లను త్వరలో పరిష్కారం చేయాలనే ఆలోచనలో ఉన్నాము అతి త్వరలో పెండింగ్ అప్లికేషన్స్ అన్నీ కూడా కంప్లీట్ చేస్తామని సభకు తెలియజేస్తున్నాను అదే విధంగా ఫారెస్టు డిపార్ట్‌మెంట్ అన్నారు ఫారెస్టు డిపార్ట్‌మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనుమతి పొందిన తరువాతనే లీజ్ ఇవ్వడానికి అవకాశం వస్తుంది ఎవరైనా దరఖాస్తు పెట్టుకుంటే గవర్నమెంటాఫ్ ఎ పి వారు రికమెండ్ చేసిన తరువాత, గవర్నమెంటాఫ్ ఇండియా రికమెండ్ చేస్తేనే అది లీజ్‌కి ఇవ్వడానికి అవకాశం వస్తుంది ఇల్లీగల్ మైనింగ్ జరుగుతోంది అన్నారు· రాష్ట్ర ప్రభుత్వం తరఫున తగిన కట్టుదిట్టాలు చేస్తున్నాము·

10 20 ఉ· | మిస్టర్ స్పీకర్.– హార్డ్లీ వుయ్ హ్యావ్ టైమ్·

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:– యిది చాలా యింపార్టెంట్ సార్·

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నె· 4520 ఐ యామ్ నాట్ గివింగ్ టు అపర్చునిటీ·

(బెల్)

(అంతరాయం)

శ్రీ కె బాపిరాజు·– పోస్ట్‌పోన్ చేయండి సార్·

మిస్టర్ స్పీకర్:– ఓకే ఐ విల్ గెట్ యిట్ పోస్ట్‌పోన్డ్·

(అంతరాయం)

## మిడ్ పెన్నార్ రెగ్యులేటర్‌కు మరమ్మతులు

4—

*4520–సర్వశ్రీ సిహెచ్ వీరల్‌రెడ్డి (నర్సాపూర్), కె రామకృష్ణ (అనంతపూర్), కె సుబ్బరాజు – పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) అనంతపురం జిల్లాలోని మిడ్ పెన్నార్ రెగ్యులేటర్ గేట్లు దెబ్బతిన్నవా,

(ఆ) గేట్లను మార్చాలని సేఫ్టీ సెల్ నిపుణులు సిఫారసు చేసిన విషయం వాస్తవమేనా,

(ఇ) అయినచో, ఆ రెగ్యులేటర్‌కు అవసరమైన మరమ్మతులు చేపట్టకుండుటకుగల కారణములెవ్వి?

భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు) – (అ) మిడ్ పెన్నారు రెగ్యులేటరుకు ఈ క్రింద వివరించిన విధంగా మూడు రకాల గేట్లు ఉన్నాయి

(i) స్పిల్‌వే గేట్లు 14 40' x 20' సైజుగల రేడియల్ గేట్లు

(ii) స్కోర్ స్లూయిస్ గేట్లు 4 నిలువుగా 5' x 9' సైజు

(iii) ఉత్తరం కాలువ తూము నిమిత్తం 5' x 9' కాలువ తూము గేట్లు 4' x 4' సైజులో ఒక నిలువు గేటు.

స్కోర్ స్లూయిస్ గేట్లు మినహా, గేట్లన్నీ మంచి స్థితిలో ఉన్నాయి స్కోర్ స్లూయిస్ గేట్లు పాడైపోయాయి, వాటిని మార్చవలసిన అవసరం ఉంది

(ఆ) అవునండి. డ్యామ్ సేఫ్టీ ప్యానెల్, ప్రస్తుతం ఉన్న స్కోర్స్ స్లూయిస్ గేట్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది

(ఇ) పని వ్యయాన్ని అంచనా వేయడం జరుగుతున్నది నాబార్డుకు చెందిన ఆర్ఐడిఎఫ్ III క్రింద పనిని చేపట్టడం కోసం వనరులను సమకూర్చుకోవాలని ప్రతిపాదించడమయింది.

మిస్టర్ స్పీకర్:– శ్రీ కె రామకృష్ణ, సింగిల్ సప్లిమెంటరీ ప్లీజ్ ఐ యామ్ సారీ. వుయ్ హావ్‌లాట్‌ఆఫ్

శ్రీ కె. రామకృష్ణ:– అధ్యక్షా, మంత్రిగారు మూడవ ప్రశ్నకు సమాధానం చెబుతూ పని వ్యయాన్ని అంచనా వేయడం జరుగుతున్నదని, నాబార్డుకు చెందిన ఆర్ఐడిఎఫ్–II క్రింద పనిని చేపట్టడం కోసం వనరులను సమకూర్చుకోవాలని ప్రతిపాదించడమయినదని అన్నారు. అధ్యక్షా, మంత్రిగారిని అధికారులు తప్పుదారి పట్టిస్తున్నారని అనుకుంటున్నాను. ఈ నాబార్డుకు చెందిన ఆర్ఐడిఎఫ్‌కు ఏప్రిల్ నెలలోనే డబ్బు మంజూరు అయినట్లు నాకు తెలిసినది కాబట్టి డబ్బును ఎలా ఖర్చు పెడుతారు. ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడుగుతున్నాను అదేవిధంగా మంత్రిగారు ఈ విషయాలన్నింటిపై ఏప్రిల్ 9వ తేదీన మా జిల్లా ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి 1989 నుంచి 35 కోట్ల విలువ గల గేట్లు సిద్ధంగా వున్నాయి యిప్పటివరకు ఎరక్టు వేయలేదు ఎప్పటిలోగా ఎరక్టు చేస్తారని అడుగుతున్నాను అదేవిధంగా సమావేశంలో మంత్రిగారు హామీ యిచ్చినవిధంగా ఈ కార్యక్రమాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు – 18 లక్షల రూపాయలు గేట్ల కోసం కేటాయించడం జరిగింది ఆ ప్రాజెక్టుకు కావలసిన డ్యామ్ సేఫ్టీ పనుల కోసం 56 లక్షల రూపాయలను ప్రభుత్వంపరంగా ఆర్ఐడిఎఫ్ శాంక్షన్ చేసిన మాట వాస్తవమే అధ్యక్షా, సీతానగర్ వర్క్‌షాప్ కోసం మొత్తం అమౌంట్‌ను పే చేశాం రేపు ఈ సీజన్‌లో గేట్లు మారుస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను గేట్ల ఎరెక్షన్ కోసం ప్రభుత్వం 50 కోట్ల రూపాయలను శాంక్షన్ చేసింది పనులు చురుక్కుగా కొనసాగుతున్నాయి వాటిని వెంటనే కాంట్రాక్టర్లకు అప్పజెప్పి విత్‌ఇన్ ఫ్రేమ్ టైమ్‌లో ఎరెక్టు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను

## ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రపంచ బ్యాంకు నిధులు

5–

*4667–సర్వశ్రీ సిహెచ్ రాజిరెడ్డి (జనగామ), బి వెంకటేశ్వరరావు, పి రామయ్య (నిడుమోలు), ఎన్ రాఘవరెడ్డి (నక్రేకల్), ఎన్ రామమోహనరావు (మంగళగిరి), కె. రాములు (ఇబ్రహీంపట్నణం), కె బొజ్జి (భద్రాచలం), ఎం ఎ. గఫూర్ (కర్నూల్).– వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదలచేసిన నిధులను వినియోగించడం జరుగుచున్నదా;

(ఆ) రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అత్యధిక ప్రయోజనం కలిగేటట్లుగా ఆ నిధుల వినియోగ పద్ధతిని మార్చుటకు ఏదైనా ప్రతిపాదన కలదా?

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ కె. విద్యాధరరావు).– (అ) అవునండీ.

(ఆ) నిధులు వినియోగించడంలో ప్రస్తుతం అనుసరిస్తున్న విధానంవల్ల గరిష్ఠ స్థాయిలో ప్రయోజనం పొందడం జరగడంలేదనటాన్ని నిరాకరించడమయింది

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి – అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి నేను అసెంబ్లీలో అన్నప్పుడు వ్రాతపూర్వకంగా యిస్తామని యివ్వలేదు. యిపుడు నేను వేస్తున్న నాలుగు, ఐదు ప్రశ్నలను గౌరవ మంత్రిగారు నోట్ చేసుకుని సమాధానం చెబితే సమస్య పరిష్కారం అవుతుంది యింతవరకు వరల్డ్ బ్యాంకు నుంచి ఎంత డబ్బును తీసుకున్నారు? అందులో ఎంత ఖర్చు అయింది? వీటి గురించి వివరాలు చెప్పాలి ఏదయితే విశ్వవిద్యాలయానికి మనం అప్పు చేస్తున్నామో, అందులో టీచింగ్ స్టాఫ్‌కు యిచ్చే ట్రెయినింగ్ ఒకటి, యిందుకు సంబంధించి కొంటున్న పరికరాలు వేరొకటనే మాట వాస్తవమేనా? ట్రెయినింగ్‌కు ఉపయోగపడే పరికరములను కొంటున్నామా, యిపుడు వున్న పరికరాలకు అదనంగా వాటిని కొంటున్నామా మొదలైన వాటికి వివరణ యివ్వవలసిందిగా కోరుతున్నాను అలాగే అవసరానికి ఉపయోగపడే పరికరాలను కొనడానికి ఏదయినా ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేస్తున్నారా? ఈ కమిటీని ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరంగా వుంటుంది అలాగే అధ్యాపకసంఘం వాళ్ళు ఈ లిస్టును పున. పరిశీలించమని కోరుతున్నారు దాని గురించి మీరు ఏమి ఆలోచిస్తున్నారనే విషయాలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాను

శ్రీ కె విద్యాధరరావు.– అధ్యక్షా, రెండు సంవత్సరాల క్రితం 1995 ఆగష్టులో ఈ స్కీము అనుమతి పొందింది. సుమారు రూ 40 కోట్లు మంజూరు అయితే రూ.6.28 కోట్లు రిలీజ్ చేస్తే, రూ 5,15,52 000/లు ఖర్చు పెట్టడం జరిగింది గౌరవసభ్యులు చెప్పినట్లు, టీచింగ్ స్టాఫ్‌కు ట్రెయినింగ్ యివ్వడం దీని ముఖ్య ఉద్దేశం టీచింగ్ స్టాఫ్‌కు ట్రెయినింగ్ యివ్వడంకోసం, తర్వాత మేనేజ్‌మెంట్ ఆఫ్ కెరియర్ డెవెలప్‌మెంట్‌కోసం అదేవిధంగా ట్రెయినింగ్ ఆఫ్ టీచర్స్ యిన్ స్పెసిఫిక్ డిసిప్లిన్స్, క్రైటేరియా టు యింప్రూవ్ క్వాలిటీ అండ్ రెలెవెన్స్ ఆఫ్ యుటిలిటీని కోసం ఈ నిధులను వినియోగించడం జరుగుతోంది

శ్రీ సిహెచ్ రాజిరెడ్డి:– యిపుడు ఉపాధ్యాయ సంఘంవాళ్ళు దీనివల్ల ఉపయోగం లేదని దయచేసి మార్చండని కోరుతున్నారు అధ్యక్షా.

శ్రీ కె.. విద్యాధరరావు:– అటువంటి ప్రతిపాదన ఏమీ లేదు ఒకరిద్దరు డిస్‌గ్రంటిల్డ్ టీచర్స్ పిటిషన్ పెట్టించవుండవచ్చు కాని యిది దిస్ వాజ్ ఆఫ్టర్ నెగోషియేషన్స్ విత్ వరల్డ్‌బ్యాంక్. అప్రైజల్ రిపోర్టు తీసుకున్నాం ఎక్స్‌పర్ట్స్ దీనిలో కలుగజేసుకుని అన్ని చర్చించడం జరిగింది. వరల్డ్‌బ్యాంక్‌లోని కొన్ని స్టాండర్డ్స్ ప్రకారం చేయడం జరుగుతోంది ఈ విషయంలో ఉపాధ్యాయ సంఘం పేరుతో ఒకరిద్దరు ఎవరైనా పిటిషన్ పెట్టారేమో, అది నా దృష్టికి రాలేదు

## మెదక్ పట్టణంలో స్టేడియం నిర్మాణం

6–

*4724–(వై)–సర్వశ్రీ కరణం రామచంద్ర రావు (మెదక్), జి. విజయ రామారావు:– సి ఎం. ఇ వై, క్రీడల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) మెదక్ పట్టణంలో దాదాపు పది (10) సంవత్సరాలక్రితం స్టేడియం కాంప్లెక్స్ మంజూరైన విషయం వాస్తవమేనా,

(ఆ) పైన పేర్కొన్న స్టేడియం నిర్మాణముపై సుమారు ముప్పయి ఐదు (35) లక్షల రూపాయలు ఖర్చుచేసిన విషయం వాస్తవమేనా,

(ఇ) ఆ పని ఏడు (7) సంవత్సరాలుగా అసంపూర్ణంగాయున్న విషయం వాస్తవమేనా,

(ఈ) అయినచో, అది ఎప్పుడు పూర్తి అవుతుంది?

సి.ఎం ఇ.వై. అండ్ ఎస్ క్రీడల శాఖమంత్రి (శ్రీ ఎస్ చంద్రమోహన్ రెడ్డి) – (అ) అవునండి

(ఆ) అవునండి

(ఇ) అవునండి

(ఈ) స్టేడియం నిర్మాణం ఒక సంవత్సరం లోపుగా పూర్తికాగలదు

శ్రీ కరణం రామచంద్రరావు – 35 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పది సంవత్సరాలుగా నిరుపయోగంగా పడి వున్న స్టేడియంకు యింకా 20 లక్షల రూపాయలు కావాలని రిపోర్టు వచ్చింది ఈ స్టేడియంను వీలైనంత త్వరగా పూర్తి చేయకపోతే, అది పాడైపోయే పరిస్థితి వుంది కావలసిన డబ్బును ఏర్పాటుచేసి త్వరగా పూర్తి చేస్తారా?

శ్రీ ఎస్ చంద్రమోహన్‌రెడ్డి – అధ్యక్షా రూ 13.35 లక్షలతో మిగతా పనులు పూర్తి అవుతాయని రిపోర్టు వచ్చింది యిప్పటికే కలెక్టర్ దగ్గర రూ 2 లక్షలున్నాయి. మిగతా అమౌంట్ త్వరలో రిలీజ్ చేసి ఒక సంవత్సరంలో పనిని పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను

## ఆసుపత్రులలో ధూమపాన నిషేధం

7—

*4536– శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):– వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆసుపత్రులు, బహిరంగ ప్రదేశాలలో ధూమపానాన్ని నిషేధిస్తూ ఏమైనా ఉత్తర్వులను జారీచేసినారా;

(ఆ) అయినచో, ఆ ఉత్తర్వుల క్రింద ఎన్ని కేసులను నమోదు చేశారు,

(ఇ) ఉల్లంఘించిన వారిపై విధించదలచిన జరిమాన ఎంత?

వైద్య, ఆరోగ్య శాఖమంత్రి (డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి):– (అ) అవునండి ఆసుపత్రులు, బహిరంగ ప్రదేశాలలో పొగత్రాగడాన్ని నిషేధిస్తూ 26–4–1990 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ (జె) శాఖ, ఎం.ఎస్.నెం. 263 జీ ఓ లో ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

(ఆ) ఈ ఆదేశాలను ఉల్లంఘించినట్లు ఎటువంటి కేసులు ప్రభుత్వం దృష్టికి రాలేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

10.30 శ్రీ పి. చంద్రశేఖర్:– అధ్యక్షా, బహిరంగ ప్రదేశాలు అంటే ఏమిటి? ఎక్కడ ఉ త్రాగినా కేసు పెడతారా? త్రాగే వాళ్ళను పట్టుకోవడనికి ప్రభుత్వం ఏమైన టీమ్ ఏర్పాటు చేసిందా? ఎందుకంటే బహిరంగ ప్రదేశాలు అంటే, అక్కడ మంత్రులు కూడ ఉంటారు. ఇప్పుడు ఎంతో మంది ఎక్కడ పడితే అక్కడ త్రాగుతూ ఉండగా, మంత్రిగారు తమ దృష్టికి రాలేదని చెప్పడం ఐ యామ్ వెరీ సారీ.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– 1990, ఏప్రిల్ 26వ తేదీన జారీ చేసిన జీ వో లను అన్ని హెడ్సాఫ్ డిపార్టుమెంట్స్‌కు సర్కులేట్ చేయడం జరిగింది బహిరంగ ప్రదేశాల్లో త్రాగే వారిపై యాక్షన్ తీసుకోమని చెప్పడం జరిగింది. అయితే మరొకసారి ఈ జీ వో కాపీలను అన్ని హెడ్సాఫ్ డిపార్టుమెంట్స్‌కు పంపించి, పకడ్బందీగా ధూమపాన నిషేధాన్ని అమలుపరచడానికి ప్రయత్నం చేస్తాం.

## మత్స్యకారులకు గృహనిర్మాణ పథకాలు

8—

*4534– సర్వశ్రీ గాదె వెంకటరెడ్డి, పి. జనార్ధన్‌రెడ్డి, ఎం. కోదండరెడ్డి, డి.ఎల్. రవీంద్రారెడ్డి, డి. నాగేందర్:– గృహ నిర్మాణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) రాష్ట్రంలో, 1996 సంవత్సరంలో మత్స్యకారులకోసం ఎన్ని గృహనిర్మాణ పథకాలను చేపట్టారు;

(ఆ) ఈ పథకం క్రింద ఇప్పటివరకు ఎన్ని గృహాలను నిర్మించారు?

గృహనిర్మాణ శాఖమంత్రి (శ్రీ ఎం. రాజయ్య):- (అ) 1996లో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి గృహనిర్మాణ పథకాన్ని రెగ్యులర్‌గా మంజూరు చేయలేదు.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- స్పీకర్ సార్, మన ముఖ్యమంత్రిగారు సెప్టెంబర్ 1వ తేదీ, 1995 సం.లో అధికారంలోకి వచ్చిన తరువాత గృహ నిర్మాణానికి సంబంధించి ఒక నిర్దిష్టమైన జి.వో. ను ఇష్యూ చేయడం జరిగింది. ఆ సంవత్సరంలో 3 లక్షలు ఇళ్ళు కడతామని, అందులో ఫిషర్‌మెన్‌కు, వీవర్స్‌కు సెపరేట్ కోటా ఇచ్చి ఇళ్ళు కట్టిస్తామని వాగ్దానం చేయడం జరిగింది. ఆ వాగ్దానం అట్లాగే మిగిలిపోయింది. అందువల్ల ఈ క్వశ్చన్ వేయవలసి వచ్చింది. 1995-96లో ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులకు ఎవరికీ కేటాయించలేదు. ప్రపోజల్స్ ఉన్నాయని చెప్పారు కాని కేటాయించలేదు. అసెంబ్లీలో చెప్పారు, జీ.ఓ. ఇష్యూ చేశారు కాని కేటాయించలేదు. కోస్టల్ ఏరియాలో ఎక్కువగా ఫిషర్‌మెన్ కుటుంబాలున్నాయి. కాబట్టి దీనికి సంబంధించి ఈ సంవత్సరం వారికి ఇళ్ళు కేటాయించే ప్రపోజల్ ఉందా, లేదా సరైన సమాధానం చెప్పవలసిందిగా నేను మీ ద్వారా, ముఖ్యమంత్రిగారు అయినా చెప్పినా పరవాలేదు, లేదా మంత్రిగారు ముఖ్యమంత్రితో చర్చించి చెప్పినా పరవాలేదు, ఈ అసెంబ్లీలో ఒక నిర్దిష్టమైన విధాన ప్రకటన చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎం. రాజయ్య:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా చాల వరకు బి సి లకే ఇళ్ళు కేటాయించడం జరిగింది. అయితే సైక్లోన్ ఎఫెక్టెడ్ యురియాల్లో ఉండే వారికి ఇళ్ళు కేటాయించే విషయమై సముద్రతీరం వద్ద '0' కి మీ నుండి '5' కి మీ దూరం వరకు నివాసం ఉన్న వారికి 7500 ఇళ్ళు నిర్మాణం టేకప్ చేయడం జరిగింది. ఇందులో ఎక్కువగా ఫిషర్‌మెన్ ఉన్నారు. గృహనిర్మాణ విషయంలో ఎక్కువగా బి సి లే కవర్ అయ్యారు. ఇక ముందు కూడా వారు కవర్ అయ్యేటట్లు చూస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- నేను వేసిన క్వశ్చన్ సూటిగా ఉంది. ఫిషర్‌మెన్‌కు, వీవర్స్‌కు, ఇటువంటి స్పెసిఫిక్ బి.సిల. వారికి ఇళ్ళు కేటాయిస్తామని ఒక నిర్దిష్టమైన ప్రకటనను ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో చేశారు. అప్పుడు అదంతా పేపర్స్‌లో కూడా వచ్చింది. ప్రపోజల్స్ కాల్‌ఫర్ చేశారు. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే 1995-96లో ఫిషర్‌మెన్‌కు సెపరేట్‌గా కోటా ఇవ్వలేదని మీరు చెప్పుతున్నట్లు సైక్లోన్ తరువాత వచ్చింది, సైక్లోన్‌కు, దీనికి సంబంధం లేదు. ఇప్పటికయినా సరే ఈ సంవత్సరం ఫిషర్‌మెన్‌కు ఇచ్చే అవకాశం ఉందా? ప్రపోజల్స్ ఉన్నాయా? ఇస్తే ఎన్ని ఇవ్వాలనుకొంటున్నారు? నిర్దిష్టమైన విధానం చెప్పండి

శ్రీ ఎం. రాజయ్య:- అధ్యక్షా, 1993-94లో దాదాపు 7040 ఇళ్ళు టేకప్ చేస్తే అందులో 6885 ఇళ్ళు పూర్తి చేయడం జరిగింది 1995-96 సంవత్సరానికి సంబంధించి ప్రపోజల్స్‌ను సెంట్రల్‌గవర్నమెంట్ శాంక్షన్ చేసిన తరువాత అవి ప్రస్తుతం ఫిషరీస్ డిపార్టుమెంట్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. అవి రాగానే వాటిని కూడ టేకప్ చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను

Sri Gade Venkata Reddy:- Sir, through you, I want to know from the Minister, regarding the policy adopted by the Government. The Government have announced that with regard to housing, the Fisherman and other Weaker Sections will be provided with a special quota, in the houses to be taken up for construction every year. నేను ఏమంటున్నాను అంటే, 1995-96లో ఇవ్వలేదు కనీసం 1996-97లో అయినా ఫిషర్‌మెన్‌కు ఇళ్ళు కేటాయించే కార్యక్రమం ఉందా, లేదా? ఉంటే, ఈ సంవత్సరం వారికి ఎంత కోటా ఇచ్చారు? కోటా ఇస్తే, ఎట్లా ఇస్తారు? సిస్టమేటిక్‌గా అడుగుతున్నాను - 1994-95లో కేటయించవలసిన ఇళ్ళు కేటాయించాలి 1995-96 ప్రపోజల్ పెండింగ్‌లో ఉన్నాయంటున్నారు. వి ఆర్ నౌ ఇన్ 1997. ఎప్పటిలోగా దానిని అమలుచేస్తారో మంత్రిగారు చెపితే బాగుంటుంది మీరు ఇంతవరకు చేయకపోవడం అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటనకు వ్యతిరేకంగా ఉంటుంది. అందువల్ల తమరి దృష్టికి తీసుకొని వస్తున్నాను

శ్రీ ఎం రాజయ్య - నేను ఇంతకు ముందే గౌరవసభ్యులకు విన్నవించాను 2 వేల ఇళ్ళను సెంట్రల్ గవర్నమెంట్ క్లియర్ చేసింది ఫిషర్‌మెన్ కొరకు. ప్రస్తుతం అది ఫిషరీస్ డిపార్టుమెంట్ దగ్గర ఉంది. అది రాగానే మేము తప్పకుండా టేకప్ చేస్తామని వారికి మనవి చేస్తున్నాను.

## స్త్రీ, శిశుసంక్షేమ శాఖవారిచే చలనచిత్రాల నిర్మాణం

9-

*4724-(బెడ్)- శ్రీ సిహెచ్ విద్యాసాగర రావు - స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) స్త్రీ, శిశుసంక్షేమ శాఖవారు 35 ఎం ఎం., 16 ఎం.ఎం లలో చలన చిత్రాలను నిర్మించాలని యోచిస్తున్న విషయం, ఆ మేరకు, ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా 30-01-1997న పేపర్ నోటిఫికేషన్‌ను ప్రచురించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ చలనచిత్రాల స్క్రిప్టులను చలన చిత్రాభివృద్ధి సంస్థకు పంపకుండ స్త్రీ, శిశు సంక్షేమ శాఖను ఆదేశించుటకై ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ మంత్రిణి (శ్రీమతి పి· అరుణ).– (అ) లేదండీ· ప్రపంచబ్యాంకు సహాయ ఐ·సి డి ఎస్ ప్రాజెక్టుల కొరకు నియమావళి ప్రకారం 35 ఎంఎం, 16ఎంఎం ఫిల్ములను నిర్మించేందుకు స్క్రిప్టులు, కొటేషన్సు కోరుతూ టెండరు నెం 300/కమ్/11/97, ద్వారా 30–1–97 తేదీన వార్తాపత్రికలలో మహిళాభ్యుదయం, శిశుసంక్షేమశాఖ డైరెక్టరు ప్రకటనను జారీచేశారు·

(ఆ) నియమావళిని ఉల్లంఘించడం జరగలేదు· 1996–97 సంవత్సరంలో ఆమోదించిన సేకరణ ప్రణాళిక క్రింద కేంద్రప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకసూత్రాలను అనుసరించి, ఈ ఫిల్ములను సేకరించవలసి వుంది ప్రపంచబ్యాంకు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు ఒప్పందం సంప్రదింపులలో అంగీకరించిన మినిట్సుప్రకారం, ఈ ప్రాజెక్టు క్రింద రుణంలేదా పరపతిప్తై ఆర్థికసహాయంచేసే అన్ని కాంట్రాక్టులను, పత్రికా ప్రకటనలు జారీచేయటం, లేదా కొటేషన్సు ఆహ్వానించడం ద్వారా స్థానిక పోటీవేలంపాటు (ఎల్‌సిటి), ఇతరసేకరణ విధానాలద్వారా చేపట్టాల్సి వుంది· ప్రాజెక్టు ఒప్పందం 10 (ఎ) ప్రకారం, డొమెస్టిక్ బిడ్డర్లు లేదా రాష్ట్రరంగసంస్థలు, ప్రయివేటు లేదా విదేశీ బిడ్డర్లలో పోటీపడుతున్నట్టి ఈ రాష్ట్రంలోని లేదా ఏదైనా ఇతర రాష్ట్రంలోని చిన్నతరహా సంస్థలకు ఏవిధమైన ప్రాధాన్యతని ఇవ్వడం జరగదు·

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు.– అధ్యక్షా, ఈ ప్రశ్నలో "ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది" అని అంటే "లేదండీ" అన్నారు· ప్రభుత్వం అంటే నా ఉద్దేశ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, దానికి నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అని కానీ జవాబులో ప్రభుత్వం అంటే కేంద్ర ప్రభుత్వం అని, అందులో ఏదైనా ఫైనాన్స్ చేయవలసి వస్తే ప్రపంచ బ్యాంక్ అనే పద్ధతిలో జవాబు ఇవ్వడం జరిగింది ఇందులో ప్రభుత్వాధికారులు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రపంచ బ్యాంక్ నిధుల్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే ఆలోచన తప్ప, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆదేశాల్ని చూసినట్లుగా లేదు· కాబట్టి ఈ ప్రశ్నకు నేను సప్లిమెంటరీ అడుగుతున్నాను

అధ్యక్షా, జి·వో·ఎం·ఎస్·నెం 698 ద్వారా (తేదీ 4–10–78) అప్పటి గవర్నమెంట్ సెక్రటరీ మాధవరావుగారు, 35 ఎం ఎం , 16 ఎం ఎం· ఫిల్ములను నిర్మించాలంటే, దానిని ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారానే చేయాలని ఆదేశించడం జరిగింది· అంతేకాకుండా మరొక జి వో ద్వారా అన్ని డిపార్టుమెంట్సును ఆ విధంగా ఆదేశించడం జరిగింది· దాని డేట్ 3–7–80 అంతేకాకుండా, ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎం డి ఈ జి వో·లను స్పెట్ చేస్తూ ప్రపోజల్స్ ఏవైనా ఉంటే మాకు పంపించాలి, ప్రపంచ బ్యాంక్ నిధులతో, బయటి వాళ్ళతో ఫిలిమ్స్ తీయడానికి వీల్లేదని చెపుతూ 18–3–91వ తేదీన స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు పంపడం జరిగింది· కాబట్టి అంతకు ముందు ఉన్న జి వో ను అయినా రద్దు చేయండి, లేదా ఎఫ్·డి·సి ద్వారానే తీసుకోవాలా, లేకపోతే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా స్వంతంగా ఫిలిమ్స్ తీసుకోవాలా, ఏదో విషయం స్పష్టం చేయమని కోరుతున్నాను·

10.40 ఉ. శ్రీమతి పి. అరుణ:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఎటువంటి సందేహం లేకుండా కె. విట్ఠమ్మగారు ఛైర్‌పర్సన్ అధ్యక్షతన ఒక స్క్రీనింగ్ కమిటీ ఉంది. అందులో ముగ్గురు సభ్యులున్నారు. వారందరూ 22–2–97వ తేదీన కూర్చొని ఫైనలైజ్ చేయడం జరిగింది. మళ్లీ దాని మీద టెండర్లు వచ్చేక అది కరెక్టుగా లేదని అదే కమిటీ తేది 25–2–97న ఈ టెండర్సు కాల్ ఫర్ చేశారు. ఇది వరల్డు బ్యాంకు నిధుల నుంచి వచ్చింది కాబట్టి ఒక ఎగ్రిమెంటు తేది 16–5–90న తీసుకోవడం జరిగింది. దానిలో వరల్డు బ్యాంకు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఎ.పి. గవర్నమెంటు, ఈ మూడూ కలిసి ఒక అగ్రిమెంటుకు రావడం జరిగింది. ఎటువంటి ప్రభుత్వరంగ సంస్థలు గానీ, డిపార్టుమెంట్సు గానీ ఎంక్వయిరీ లేకుండా ఓపెన్ టెండర్సు పిలిచి, దాని ద్వారా చేయాలని అగ్రిమెంటుకు రావడం జరిగింది. దాని ప్రకారం టెండర్సు పిలవడం జరిగింది గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారు సెలవిచ్చినట్లు – స్క్రీనింగు కమిటీ గాని, రివాల్వింగ్ కమిటీ గాని ఏ నిర్ణయం చేసినా మాకు అభ్యంతరం లేదు. వీమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు చాలా సమర్థవంతంగా ఫిల్ము తీశారు, దానిని అభినందిస్తున్నాము. దానిని మేము తప్పు బట్టడం లేదు. నేను అడిగేది, ప్రభుత్వ ఆదేశాలున్నాయి. ఈ డిపార్టుమెంటు వారు ఏ చిత్రం తీసినా ఫిల్ము డెవలప్‌మెంటు కార్పొరేషను వారికి విధిగా యివ్వాలని ఇనస్ట్రక్షన్సు ఉన్నాయి. ఈ జీఓలున్నాయా లేవా?

శ్రీమతి పి. అరుణ:– ఆల్‌రెడీ ఆగ్రిమెంటులో ఎ.పి. ఫిల్ము డెవలప్‌మెంటు కార్పొరేషనుకు మెన్షన్ చేయమనీ, పబ్లిక్కును పిలిచినట్లే వారినీ కూడా పిలవాలని వుంది. ఆల్‌రెడీ మా డిపార్టుమెంటు నుంచి కమీషనర్, ఇన్‌ఫర్‌మేషనుకు పంపించి, రెండు దినపత్రికలలో ప్రకటన యివ్వమని చెబితే, వార్త, ఎ.పి టైమ్సుకు యివ్వడం జరిగింది. దానిలో ఫిల్ము డెవలప్‌మెంటు కార్పొరేషను వారు పోటీలో పాల్గొనలేదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు. - అధ్యక్షా, నాతో పదే పదే చెప్పిస్తున్నారు. ఫిల్ము డెవలప్‌మెంటు కార్పొరేషను గురించి ప్రభుత్వం ఏ జీవోలు తీసినా నాకు సంబంధం లేదనీ, నా డిపార్టుమెంటు నుంచి పత్రికలు యిచ్చాను అని అంటే ఎట్లా? కేవలం ప్రపంచ బ్యాంకుకు దాసోహం అనడానికో, లేక కేంద్రప్రభుత్వ నిబంధనలనే నేను పాటిస్తాననీ అనడమో సరైనది కాదు ఇది ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించిన జీ.ఓ ల గురించి నేను అడుగుతున్నాను. సెక్రటరీ టు ద గవర్నమెంటు 10 – 20 సంవత్సరాల క్రితం ఇన్‌స్ట్రక్షన్సు చేసివున్నారు ఫిల్ముం డెవలప్‌మెంటు కార్పొరేషను ద్వారానే చేయాలని ఆల్ డిపార్టుమెంట్సుకి సర్క్యులేట్ చేశారు మరి ఆ జి.ఓ.లు తప్పంటారా? వాటిని ఏ విధంగా అధిగమిస్తారు? మంత్రిగారు సెంట్రల్ మినిస్టరులాగా మాట్లాడుతున్నారు. ఆంధ్రరాష్ట్రప్రభుత్వం గురించి, కార్యదర్శి గారు యిచ్చిన జి.ఓ.ల గురించి నేను చెబుతున్నాను. ఆ జీ.ఓ.లు ఉన్నాయా లేవా? ఉన్నా పాటించడం లేదా? వాటిని పాటించకూడదని మరో జీ.ఓ. తీశారా?

శ్రీమతి పి. అరుణ:– ఆ రోజు తీసుకున్న ఒప్పందం 10 ఎ ప్రకారం వరల్డు బ్యాంకు నారమ్స్ ప్రకారం యివ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. 1990లో చేసిన అగ్రిమెంటులో ఈ విధంగా నిర్ణయించడం జరిగింది. ఇప్పటికిప్పుడు మార్చడం అంటే దానికి అవకాశం లేదు. నేను మనవి చేశాను. 1990లోనే అగ్రిమెంటు జరిగింది. వరల్డు బ్యాంకు, ఎ.పి. గవర్నమెంటు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా – ఈ మూడూ కలిపి, ఎటువంటి ప్రైవేటు వ్యక్తికీ యిందులో ప్రమేయం లేకుండా ఒక స్టీరింగు కమిటీ ఏర్పాటు చేసి, పత్రికల ద్వారా ప్రకటన యిచ్చేక, దానిలో పార్టిసిపేట్ చేసిన వారికివ్వాలని అన్నారు. ఫిల్ముడెవలప్మెంటు వారు పార్టిసిపేట్ చేస్తే తప్పకుండా యిస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.– అధ్యక్షా, మంత్రిగారిని యిబ్బంది పెట్టాలని నా ఉద్దేశం కాదు. స్టీరింగు కమిటీలో మేము నిర్ణయం తీసుకున్నామంటున్నారు. ప్రపంచ బ్యాంకు, కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నారు. ఇది చంద్రబాబునాయుడుగారి రాష్ట్ర ప్రభుత్వం. ఆ మేరకు రాష్ట్ర ఫిల్ము డెవలప్మెంటు కార్పొరేషనుకు యివ్వాలని నేను అంటున్నాను. మనం రాష్ట్రప్రభుత్వ అధీనంలో ఉన్నామా? కేంద్రప్రభుద్వ అధీనంలో ఉన్నామా? చేస్తే ఫలానా జీ.ఓ. ప్రకారం చేశామని చెప్పండి. ఆ జి.ఓ. ప్రకారం ఫిల్ము డెవలప్మెంటు కార్పొరేషనుకు యివ్వాల్సిన పని లేదని చెప్పండి.

శ్రీమతి పి. అరుణ:– ఫిల్ము డెవలప్మెంటు కార్పొరేషను అని సెపరేట్‌గా లేదు. అందరినీ పిలిచినట్లే వారిని కూడా పిలిచినట్లు. వారు పేపర్ అడ్వర్టైజుమెంటు ద్వారా రావాలి.

Sri Ch. Vidya Sagar Rao:- The G.O., states that:

"It has been, therefore, decided that the work relating to production and purchase of documentaries and news reels should be transferred to the Andhra Pradesh State Film Development Corporation from the Information and Public Relations Department with immediate effect and all concerned departments are already been directed." So you do not have any authority to do it on your own. నేను ప్రపంచ బ్యాంకు, కేంద్రప్రభుత్వం ఆదేశాల ప్రకారం చేస్తానంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.– మీరు కూర్చోమంటే కూర్చుంటాను. లేకపోతే మినిస్టరుగారి ఛాంబరులోకైనా పిలిపించి వివరించమనండి.

Mr. Speaker:- The Minister will discuss it with you in her chamber. Please take your seat.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్.- గౌరవనీయులు చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో అని ఆయన అనడంలో వారి ఉద్దేశం, ఎట్టి పరిస్థితులలో ముఖ్యమంత్రిగారి చేత జవాబు చెప్పించుకోవాలని...

## హైదరాబాద్ నగరంలో రోడ్లను తిరిగివేయుట

10-

*4722-(ఓ)- శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట్):- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్ నగరంలో నాణ్యత తక్కువగా వున్నదన్న కారణంగా ఒక సంవత్సర కాలంలోనే తిరిగివేసిన రోడ్ల సంఖ్య ఎంత;

(ఆ) కొత్తగా వేసిన రోడ్లు కనీసం ఎంత కాలంపాటు చెక్కుచెదరకుండా వుండాలి. ఆ విషయంలో విఫలమైన సందర్భాలలో తీసుకునే చర్యఏమి.

(ఇ) రోడ్ డివైడర్లు వేయునపుడు తీసుకోనవలసిన చర్యలెవ్వి;

(ఈ) రోడ్ల ప్రక్కన నిర్మిస్తున్న ఫుట్‌పాత్‌లకు ఖర్చుచేసిన మొత్తమెంత.

(ఉ) ఆ పనులను నేరుగా ఇస్తున్నారా లేక టెండర్లద్వారా ఇస్తున్నారా?

మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి (శ్రీ బి సత్యనారాయణమూర్తి).- (అ) ఏమీ లేవండి.

(ఆ) బి టి. రోడ్లు మూడుసంత్సరాలు పటిష్ఠంగా ఉంటాయి కానీ సరిపడినన్ని వరదనీటి కాలువలు లేనందువల్ల వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోవడం మూలంగా, మూడు సంవత్సరాలకు కొంచెం ముందే రోడ్లపై భాగం దెబ్బదింటున్నది. దీనికి అదనంగా వాటర్‌లైన్లు, మురుగు కాలువలనుండి నీరు కారిపోవడం జరుగుతున్న చోట్ల, 3 సంవత్సరాలకు ముందే రోడ్లపై భాగం దెబ్బదింటున్నది అటువంటి రోడ్లను గుర్తించడం జరుగుతున్నది శాశ్వత చర్యగా సిమెంటు కాంక్రీటురోడ్లను వేయాలని ప్రతిపాదించడం జరుగుటున్నది వరదనీటి కాలువలను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

(సి) రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు, అంతేకాకుండా ఆకస్మికంగా, వాహనాల యాదృచ్ఛిక 'యు' టర్నింగుల మూలంగా సంభవించే ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు డివైడర్లను ఏర్పాటుచేయడం జరుగుతున్నది· రోడ్డు డివైడర్లను ట్రాఫిక్ పోలీసులను సంప్రదించి ఏర్పాటుచేయడం జరుగుతున్నది

(డి) గత సంవత్సరకాలంలో కాలిబాటలు వేయడంకోసం రూ 231 63 లక్షలను ఖర్చుచేయడం జరిగింది

(ఇ) రోడ్ల కటింగులను పూడ్చేపని మినహా, అన్నిపనులను టెండరు ప్రక్రియ ద్వారా మాత్రమే చేపట్టడమవుతున్నది సర్వీసు శాఖలు రోడ్డుకటింగులను కాలిబాటలో త్రవ్వకాలను జరిపినపుడు రోడ్డు వినియోగదారులకు అసౌకర్యం కలుగకుండా చూసేందుకు తక్షణమే వాటిని పూడ్చివేయవలసి వున్నందున, ఈ పనులను నామినేషను ప్రాతిపదికపై చేపట్టడం జరుగుతున్నది·

శ్రీ ఎం· రంగారెడ్డి.– అధ్యక్షా, యిది చాలా యింపార్టెంటు విషయం హైదరాబాదులో వేసిన రోడ్లు మురుగు కాల్వల వల్ల, వరదల కాల్వలు సరిగా లేకపోవడం వల్ల పోతున్నాయని మంత్రిగారు ఒప్పుకున్నారు· మరి వాటి గురించి యిప్పటి వరకూ ఎలాంటి చర్యా తీసుకోలేదు· 6 నెలల కాలంలో కోట్లాది రూపాయలు రోడ్ల మీద ఖర్చు చేసి, ఒకటిన్నర ఫీట్ రోడ్డు డివైడర్లుతో హాట్ మిక్సు ప్లాంట్సుతో వేస్తున్న పరిస్థితి వుంది· మంత్రిగారి వద్ద డీటెయిల్డు సమాచారం లేదేమో· హైదరాబాదులో వేసిన రోడ్లు ఎక్కడ వేసినవి, ఎన్ని రోజులున్నాయో చెప్పాలి మూడు సంవత్సరాలు కాదు, మూడు నెలల కాలంలోనే పోయిన రోడ్లు హైదరాబాదులో చాలా ఉన్నాయి· కావాలంటే మంత్రిగారు పర్యటిస్తే, వాటిని చూపిస్తాను ఎక్కడెక్కడైతే రోడ్లు వేశారో వాటి డీటెయిల్సు యిస్తే అందరూ చూస్తారు ఖర్చు పెడుతున్న డబ్బు కొందరు కాంట్రాక్టర్ల చేతుల్లోకి పోతే, వారు తినేస్తున్న పరిస్థితి వుంది· మంత్రిగారు చెప్పారు, ఒకటిన్నర ఫీటు రోడ్డు డివైడర్లు ఒక సంవత్సర కాలంలోనే మునిగిపోయాయని ఈ పరిస్థితి హైదరాబాదు అంతటా వుంది ఉదాహరణకు మన అసెంబ్లీ ముందే ఉంది· అదే విధంగా నా నియోజకవర్గం మ◌ాకపేట్‌లో, యాకుతపురాలో మూడు లేక 6 నెలల క్రితం వేసిన రోడ్లున్నాయి, మూడు సంవత్సరాల క్రితంవేసినవి కానే కావు స్పీడ్ ఫుట్‌పాత్‌ల విషయంలో టెండర్లు పిలవకుండా వాళ్ళ పర్యవేక్షణలో జరుపుకున్నారు అవి కొట్టుకు పోవు క్లియర్‌గా మేము అడుగుతున్నాం హైదరాబాదు నగరంలో వేసిన రోడ్లు హాట్ మిక్సు ప్లాంట్సుతో వేసినవి ఎన్ని వున్నాయి ?

10 50 ఉ | అదేవిధంగా, ఫుట్‌పాత్‌లు ఎక్కడెక్కడ కట్టారో ఆ డీటెయిల్స్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను·

Sri Asaduddin Owaisi:- It is an important question, please postpone it.

J. 183-6

Mr. Speaker:- Let the reply be given by the Minister then I will get it postponed.

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి.- అధ్యక్షా, మునిసిపల్ కార్పొరేషన్ వేసే రోడ్ల క్వాలిటీ విషయంలో ఎప్పటికప్పుడు ఇనస్పెక్ట్ చేస్తున్నాము. ఆ కార్యక్రమం అయిన తరువాత కంట్రాక్టరుకు బిల్ పే చేయడం జరుగుతోంది క్వాలిటీ విషయంలో ఎటువంటి అవకతవకలు జరగలేదు ఎక్కడయినా గౌరవసభ్యుల దృష్టికి వస్తే కంప్లయింట్ ఇస్తే ఎనండ్. తప్పకుండా దానిపై విచారించి చర్య తీసుకొంటాము స్టాం వాటర్‌కు సంబంధించి ఒక్కొక్కటిగా చేస్తున్నాము. భవిష్యత్తులో డ్రైనేజి డిస్‌చార్జ్ కెపాసిటీ పెంచి రోడ్లమీద నీరు నిల్వ ఉండకుండ డ్రైనేజి స్టాండర్డ్సను పెంచాలని కూడా ప్రయత్నం చేస్తున్నాము

ఇక ముఖ్యంగా నామినేషన్లు ప్రయారిటీ బేసిస్ మీద ఇవ్వడం జరుగుతోంది ఉదాహరణకు టెలి కమ్యూనికేషన్స్ వారు రోడ్లు త్రవ్వినపుడు వాటిని ఇమీడియట్‌గా టేకప్ చేయవలసి ఉంటుంది. అప్పుడు నామినేషన్ పద్ధతి ద్వారా రు 10 వేల విలువ కలిగిన పనికి డెప్యూటీ కంట్రోలర్, రు. 50 వేల వరకు ఇ సి లేక చీఫ్ ఇంజనీర్, రు. 5 లక్షల విలువ కలిగిన పనికి ఎస్.ఇ బాధ్యత వహించడం జరుగుతుంది అత్యవసరమయిన పనులు మాత్రమే నామినేషన్ పద్ధతిన్నై జరుగుతాయి. అవి కూడా కంట్రాక్టరువారిగా వారి వర్క్సలోడు, పెర్‌ఫార్మెన్స్ చూచి దానిప్రకారం ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీలో ఇవ్వాల్సి ఉంటుంది. స్పెసిఫిక్‌గా రోడ్ల మీద ఏమన్నా కంప్లయింట్ గౌరవసభ్యులు ఇస్తే, దానిపై తప్పకుండా యాక్షన్ తీసుకొంటాను

Mr. Speaker:- I am postponing the question.

## సభా కార్యక్రమము

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రెడ్డి:- అధ్యక్షా, క్వశ్చన్ అవర్ తరువాత మీరు అడగమన్నారు అనంతపూర్ జిల్లాలో ఒక వ్యక్తిని హత్యచేయడం జరిగింది దానికి సంబంధించి రూల్ 74 క్రింద మీకు నోటీసు ఇవ్వడం జరిగింది దయచేసి ఎలా చేయవలసిందిగా కోరుతున్నాను

Mr. Speaker:- O.K., you give notice under rule 74 then I will allow it.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, షెడ్యూల్డు క్యాస్ట్లను ఎ,బి,సి,డి లుగా వర్గీకరిస్తూ, రామచంద్రరాజు సూచన మేరకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. దానికి సంబంధించి హైకోర్టు జడ్జిమెంట్ కూడా వచ్చింది కానీ నేను దానిని ప్రస్తావించడం లేదు. మాకు రాజ్యాంగానికి సంబంధించిన మాకు సర్క్యులేట్ చేసిన పుస్తకాలలో "కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా సెలక్టివ్ కామెంట్స్ బై బి.ఎం. బక్షి" లో

రెండు అంశాలమీద జడ్జిమెంట్ వచ్చింది. ఇందులో జరిగిన పొరబాటును ప్రభుత్వం క్లారిఫై చేయవలసి ఉంది. ఇందులో 338 (9) మీద విస్తృతంగా పేపర్లో కూడా వచ్చింది. The Article 338(9) says "The Union and every State Government shall consult the Commission on all major policy matters affecting Scheduled Castes and Scheduled Tribes." But here it was printed that: "The Union and every State Government shall consult the Commission on all major police matters affecting the Scheduled Castes and Scheduled Tribes. 'ఇందులో' పోలీస్ మ్యాటర్ అనేది కరక్టా, లేక పాలసీ మ్యాటర్ అనేది కరక్టా క్లారిఫై చేయావలసి ఉంది వర్గీకరణకు సంబంధించి 1960లో

Mr. Speaker:- Verify it with the original Constitution book. With regard to the classification of S.Cs., it has been disallowed.

Sri Ch. Vidya Sagar Rao:- Under rule 77 you include it in today's agenda so that we can pass unanimous resolution accepting the commissions report and request the President of India for classification of groups. 1961లో సంజీవయ్యగారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్‌కు సంబంధించి ప్రమోషన్స్‌లో రిజర్వేషన్‌కు జి వో ఎం ఎస్ నెం 515 ఇష్యూ చేశారు 1962 లో సంజీవ రెడ్డిగారు దానిని వ్యతిరేకించారు 1972 లో పి వి నరసింహా రావుగారు వచ్చినప్పుడు .

Mr Speaker:- I received it and it is under examination.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - కోర్టు జి. వోను రద్దు చేసింది గానీ, శాసనసభ, ప్రభుత్వం రద్దు చేయలేదు దీనిప్పై మనం ఒక రిజల్యూషన్ పాస్ చేద్దాము మనం ఎ బి సి డి క్లాసిఫికేషన్‌కు కట్టుబడి వున్నామని చెబుతూ ఒక రిజల్యూషన్ పాస్ చేయవలసి ఉంది ఎస్.సి వర్గాలలో యాజిటేషన్ రాకుండా సామరస్యంగా ఉండాలంటే ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వాలి

Mr. Speaker:- Let us not go into the details. With regard to the categorisation of the Scheduled Castes you have given a notice which is under examination. I will look into the matter.

Sri P. Ashok Gajapathi Raju:- I would like to clarify the Government's stand on this.

Mr. Speaker:- The Hon'ble Member has said that he had given notice on which I said the same will be looked into.

Sri P. Ashok Gajapathi Raju:- As far as the notice is concerned the Hon'ble Speaker is free to take a decision. There is no problem on that score.

With regard to the categorisation of the Scheduled Castes, the Government had taken a decision. This matter was agitated before the High Court and the High Court has given a stay. The Government is going to take all steps to protect its decision. We are not going to become default on that score.

(Interruptions)

Mr. Speaker:- The Minister has expressed the opinion of the Government. (addressing Sri Ch. Vidya Sagar Rao) You have raised two issues i.e., whether the word printed in the book is correct or not. In regard to that I will get it examined in accordance with the original Constitution. Secondly, you have given a notice under rule 77 which is under my examination. I will let you know the same later.

Sri Asaduddin Owaisi (Charminar):- Sir, In the morning I have given adjournment motion with regard to deletion of 403 slums by the Collector, Hyderabad. You have rejected my notice for adjournment motion. But you are kind enough to give me opportunity to make a mention.

The Government had issued G.O.Ms.No. 561 in the month of February, 1996 to regularise the illegal constructions. In that G.O., less amount was specified for regularising the houses in the slum areas. In this connection, I would like to

know as to why the Collector had deleted the 403 slums in the twin cities. I would submit that these are very poor people and they cannot come forward to regularise their houses.

Secondly, there is a special benefit fund for the development of the slums. As these 403 slums were deleted by the Collector, Hyderabad they are not entitled to get benefit from the benefit fund. Further, I would like to know from the Government the criteria onw which they had deleted the 403 slums.

Mr. Speaker:- You give notice according to the rules.

11.00 ఉ. Sri Asaduddin Owaisi:- Let the Government answer. This is very important issue. These people cannot get their constructions regularised. These slums have been deleted. Because of this, the development cannot take place there.

Mr. Speaker:- Don't expect answer now itself.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- సర్, దయచేసి మీరు మినిస్టర్‌గారితో చెప్పి ఒక మీటింగు ఏర్పాటు చేయమనండి

Mr. Speaker:- He has already expressed. I understand the problem. What I am saying is that he has to give notice.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- అది కాక వేరే ఇష్యూకూడా వుంది...

మిస్టర్ స్పీకర్.- మీరు నోటీసు ఇచ్చినట్లయితే దానిని హౌస్‌లోనికి తేసుకువస్తాము మీరు డిస్కస్ చేయండి, గవర్నమెంటును డిమాండ్ చేయండి. You don't expect any answer now from the Government.

(అంతరాయం)

Mr. Speaker:- I have already given him suggestion.

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి.- అధ్యక్షా, ఎగువ తుంగకు సంబంధించిన ఇష్యూ మీద మేము ఈ రోజు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. అది ఎంత ప్రమాదకరమైన పరిస్థితి అంటే, ఇప్పుడున్న 18 మీటర్ల ఎత్తుకు మరొక మీటరు పెంచుకుంటామని వారు సి డబ్ల్యూ సిలో చెప్పి, పర్మిషన్ తీసుకుని, 4.19 మీటర్ల ఎత్తు పెంచుకుంటుండడంవల్ల దాదాపు 70 టి ఎం.సి ల నీరు వాడుకోడానికి, 2 1/2 లక్షల ఎకరాలకు సాగునీటిని సరఫరా చేసుకోడానికి వారికి అవకాశం కలుగుతుంది. సబ్ డైవర్షన్ డ్యామ్ పేరుతో ఈరోజు కర్నాటక వారు ఆంధ్ర ప్రదేశ్‌ను పూర్తిగా మోసం చేసే పరిస్థితులున్నాయి. ఆలమట్టి డ్యామ్ ఒకవైపు, ఎగువ తుంగ డ్యామ్ మరొక వైపు - ఇటువంటి ప్రమాదకరమైన పరిస్థితులలో కృష్ణా నదికి నీరు రాకుండా . .

(Interruptions)

Mr. Speaker:- I will bring it as a special discussion please.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- సర్, సిటీలో అనాధరైజ్డ్ కన్‌స్ట్రక్షన్ రెగ్యులరైజ్ చేస్తున్నారు. ఒక్కొక్కసారి ఒక్కొక్క విధంగా రేటు కలెక్టు చేస్తున్నారు. అధికారుల ఇష్టం వచ్చినట్లుగా జి.ఓ.లు ఇష్యూ చేయడం జరుగుతోంది. రేట్లు ఒక పద్ధతిగా వసూలు చేయడం జరగలేదు. ఒకచోట తక్కువ వసూలు చేస్తుండగా మరొక చోట ఎక్కువ వసూలు చేస్తున్నారు. అందుచేత నేను మనవి చేసేది, సిటీ ఎం ఎల్ ఎ లతో ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తే మేము వివరాలు చెప్పగలము. ఇక్కడ హౌస్‌లో డిస్కస్ చేయలేము.

Mr. Speaker:- You (Minister for Municipal Administration) hold a meeting with all the legislators belonging to the twin cities.

Sri Asaduddin Owaisi:- The Revenue Minister should also be there in the meeting.

Mr. Speaker:- If necessary, he will also be there.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- నేను ఒక రిజల్యూషన్ వ్రాసి మీకు ఇవ్వడం జరిగింది.

Mr Speaker:- Yes, I have the copy. It is under examination.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- అధ్యక్షా, శ్రీ కె ఆర్. నారాయణన్‌గారు మన భారత రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. దళిత వర్గానికి చెందిన ఒక వ్యక్తి క్రింది స్థాయినుండి ఎదిగి అత్యున్నత స్థానమైన భారత రాష్ట్రపతి పదవికి ఎన్నికైనారు. ఆయనను అభినందిస్తూ ఒక రిజల్యూషన్‌ను పాస్ చేయాలని రూల్ 34 మరియు 77 క్రింద మేము ఒక రిజల్యూషన్‌ను మూవ్ చేయడం జరిగింది. సభ దానిని ఏకగ్రీవంగా ఆమోదించి

Mr. Speaker:- O.K. I have received your notice. It is under examination. Please take your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి - సర్, రాష్ట్రపతికి ఏకగ్రీవంగా అభినందనలు తెలపడానికి కూడా మమ్మల్ని కాదని మీరు అధికార పక్షాన్నే స్పైడ్ చేసేటట్లుగా వుంటే ఎట్లా సర్? భారత దేశానికి స్వాతంత్ర్యంవచ్చి 50 సంవత్సరాలు అయిన తరువాత, మహాత్మా గాంధీ .

Mr. Speaker:- Please understand me. You have given the notice. I have to bring it on Agenda.

శ్రీ పి అశోక్ గజపతిరాజు.- సర్, ఆనరబుల్ జనార్ధన్‌రెడ్డిగారు మాపైన ఒక నింద వేశారు. కంగ్రాట్యులేట్ చేయడం తప్పు కాదు.

Sri P. Ashok Gajapathi Raju:- The whole House together cast votes in his favour. Only nine votes went against him. Be-hind this, some Opposition Members might have been there. It is a matter of denial of a SC person even on completion of 50 years of Independence. We also partake in such a resolution. There is no problem. Let the House be unanimous in congratulating him. I request through you Sri Janardhan Reddy. Let us not divide the House on this issue.

(కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- డివైడ్ చేసేదేముంది ఇందులో? కంగ్రాట్యులేట్ చేయడంలో కూడా డివైడ్ అంటారేమిటి?

మిస్టర్ స్పీకర్:- ఆయన మిమ్మల్ని అనలేదు

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వారు నిద్రపోతోంటే మేము నిద్రనుండి లేపాము

మిస్టర్ స్పీకర్:- 25వ తారీఖున కదా ఆయన ఛార్జి తీసుకునేది... ఇప్పుడు జీరో అవర్

## జీరో అవర్

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ ఏలేరు రిజర్వాయరు విషయంలో భూసేకరణ జరిగినపుడు అందులో కోట్లాది రూపాయల కుంభకోణం జరిగింది దాంట్లో చాలామంది పెద్ద వ్యక్తులకు సంబంధం వుందని ఇంతకు ముందు అసెంబ్లీలో రెయిజ్ చేయడం జరిగింది తరువాత ఈ విషయం మీద ఏమి జరుగుతోందో తెలియని పరిస్థితి వుంది. ఇది కనపడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా ఉండడం జరిగింది ఈ ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించిన విషయంలో ఒక మెజిస్ట్రేటు కూడా ఇన్‌వాల్వ్ అయి వుండడం జరిగింది పోతినాయుడు అనే అడ్వొకేటు ఒకరు దీంట్లో ప్రధాన పాత్ర వహిస్తూ, మంత్రులతో, ముఖ్య మంత్రితో, అధికారులతో సంబంధాలు పెట్టుకుని, మెజిస్ట్రేటుతో సంబంధాలు పెట్టుకుని రేట్లు 100 శాతం, 200 శాతం ఎక్కువ చేసి 1995 డిసెంబరులో రు 1 50 కోట్లకు 1996 ఫిబ్రవరిలో రు. 1 36 కోట్లకు చెక్కులు తీసుకోవడం జరిగింది. దాని తరువాత 1996 ఫిబ్రవరి 1వ తేదీన డి.ఒ.ఆర్ టి.నెం 66లో ల్యాండ్ అక్విజిషన్ విషయంలో రు 5 00 కోట్లు ప్రభుత్వం రిలీజ్ చేయాలని చెప్పడం జరిగింది తరువాత 29 ఫిబ్రవరి 1996 నాడు మేము సి.ఎం గారికి ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది అందులో పి.జె రెడ్డి అనే పేరు పెట్టి, కాంగ్రెసు పక్ష నాయకులు అని సంతకం పెట్టి ముఖ్యమంత్రిగారికి ఇవ్వడం జరిగింది

అందులో, మీరు రిలీజ్ చేసిన రు. 5.00 కోట్లలో రు 1 25 కోట్లు ముడుపులు చెల్లించడం జరుగుతోంది, ముఖ్యమంత్రిగారికి రు 50 00 లక్షలు, కోడెల శివ ప్రసాద్ గారికి రు. 10.00 లక్షలు...

(అంతరాయం)

11.00 ఉ Mr. Speaker:- Hear me. I have no objection if you raise any allegation against any Member or Minister or anybody-else. But, you have to give notice before you raise. I have not received any notice from you to that effect.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి.- నోటీసు ఇవ్వకపోతే ఎలా?

Mr. Speaker:- You stick to the rule. I have not received any notice from you. You have to give notice before you raise it. That is the procedure. Please comply with it.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- కొత్త సాంప్రదాయం పెడుతున్నారు ముఖ్యమంత్రిగారు అని అనేసరికి నోటీసు అంటే ఎలా? సబ్జెక్టు చెప్పనివ్వండి.

Mr. Speaker:- This is the old tradition. You seek clarification from Venkata Reddy Garu. This has been the practice of the House. You give notice and raise. I have no objection.

Sri Kanna Lakshminarayana:- It is regarding the allegation against the chief Minister.

Mr. Speaker:- Even against the Chief Minister, you have to give notice in advance to the Speaker and also to the Member against whom you wish to raise.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I would like to draw your attention..

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి?

Mr. Speaker:- It is a point of order.

శ్రీ కె. బాపిరాజు:- కూర్చుని పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడుగుతారా, నిలబడి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడుగుతారా?

Mr. Speaker:- He is the Legislative Affairs Minister. Let him say.

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, through you I am trying to draw the attention of the August House. There are two angles to this aspect. It is a fact that the Yeleru issue has been discussed in this House threadbare in the presence of all the Members including Sri Janardhana Reddy Garu. It is also a fact that the matter is enquired and that it is in the cognizance of the High Court. When the High Court seized of the matter, the rules refrain us from discussing the matter. That is one angle. The second angle is that whenever there is defamatory allegation made, notice has to be given not only

to you but through you to the Member concerned. It is not that the Hon'ble Member is not aware of it. He is aware of it. He is a senior legislator. In this House we have been the Members since 1978. The Member is not expected to wilfully flouting the rules.

Mr. Speaker:- I have already advised him.

Sri P. Ashok Gajapathi Raju:- That's why, I request you to give him direction not to flout the rule.

Mr. Speaker:- Yes. He has to give notice before he raises.

Sri P. Ashok Gajapathi Raju:- It is under judicial enquiry. It is still pending.

Mr. Speaker:- If you want to give notice, you give notice. Let us not waste the time of the House. (Addressed to the Hon'ble Member Sri P. Janardhana Reddy)

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- పత్రికలలో వచ్చిన వార్తలను 'జీరో అవర్‌లో' లేచి ప్రస్తావించిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పుడు మాకు వారు రూల్స్ చెబుతున్నారు. పేపర్‌లో చూడమనండి...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు – ఈ విషయం అసెంబ్లీలో చర్చించాము. చర్చించి అంటే అందరం మాట్లాడిన తరువాత జ్యుడీషియల్ ఎంక్వయిరీ కావాలంటే జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసాము. సిట్టింగ్ జడ్జితో వేసాము. వారు ఎగ్జామిన్ చేస్తున్నారు డాక్యుమెంట్స్, రిపోర్ట్సు సబ్మిట్ చేశారు వారి దగ్గరకానీ, ప్రెస్‌వారి దగ్గరకానీ సమాచారం ఉంటే జ్యుడీషియల్ ఎంక్వయిరీ ముందు పెట్టమనండి, అప్పుడు అది సబబుగా ఉంటుంది. ఏదో పేపర్‌లో ఉందని ఇక్కడ మాట్లాడితే మంచిది కాదు వీరే కాదు బయట ఎవరివద్దయినా ఏలేరు స్కాంకి సంబంధించి ఎలాంటి ఎవిడెన్స్ ఉన్నా ఎంక్వయిరీవారికి ప్రొడ్యూస్ చేస్తే న్యాయం జరుగుతుంది. పబ్లిసిటీ కోసం ఇక్కడ రైజ్ చేయడం మంచిదికాదని తమద్వారా అందరికి చెప్పడం జరుగుతోంది

(Interruptions)

Mr. Speaker:- This is Zero Hour. Each Member will be given chance only once. If he completes, another Member will speak.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు ఇంతకుముందు రైడ్ చేశారు- జ్యుడీషియల్ ఎంక్వయిరీ అన్నారు. దానికి దీనికి సంబంధం లేదు.

Mr. Speaker:- This also pertains to the Yeleru.

for past so many years. Sir, it is very sorry to say that they were removed from that place immediately and were not even given time to take their articles. A bulldozer was brought in for demolition purpose. Sir, we agitated against their removal. We went and met the Municipal Commissioner, who said that the demolition work was done to maintain the aesthetic beauty of Charminar. Sir, I want to go on record and tell the House that there is a religious structure which is attached to Charminar. Will the Commissioner go on demolish it? Sir, I do not want to raise this issue, because this will lead to lot of problem. My point is, why the Municipal Commissioner say these thing? What does he know about the esthetic beauty of Charminar. Sir, the Municipal people are building a road equal to Charminar platform. My point is - the Government cannot just cannot remove these poor people without giving any time or making some alternative arrangements. Sir, the poor people have a right to live in this country and have a right to do their business. Sir, these days, on the city main roads many religious structures are coming. Why does the Municipal Commissioner go there and remove them?

Sir, we do not need such type of road widening or beautification of some historic structure, which leads to poverty and unemployment. Sir, the problem concerns 800 poor people. The Municipal Commissioner had took me and other MLAs to places where alternative arrangements were proposed to be made. We went to a place situated behind the Government Maternity Hospital. The Joint Commissioner of Police Mr. Gopinath Reddy was also there with us at that time. We were told that the Government would take-up the land from the hospital authorities and construct a complex there for the sake of these people. It was also assured that a parking place would also be constructed. But, unfortunately, that proposal had been shelved, because of shortage of funds. The question of shortage of funds would arise only in the case of development of old city. Secondly, Sir, another site was also

shown at Nayapool, which was also not agreed by the Collector later. Sir, my request to the Government through you is, these displaced people should be accommodated immediately.

Mr. Deputy Speaker:- The problem lies with whom, whether Police or Municipal Commissioner?

Sri Asaduddin Owaisi:- Sir, the problem lies with Government, because these poor people were removed illegally and without making any alternative arrangements. Sir, I would request through you, the Government to suspend the concerned Officials. Morover, Sir, ordered accommodation would be given to these people immediately. The children of these poor people are not now going to schools.

Sir, regarding road widening, the Hon'ble Chief Minister had stated that Charminar to Phalaknooma Road would be taken up for widening. But so far no funds were released. Sir, coming back to the point that the displaced hawkers should be provided accommodation immediately, That is my request through you to the Government.

శ్రీ టి సత్యనారాయణమూర్తి – అధ్యక్షా, రోడ్డు వైడెనింగ్ అనేది చేయక తప్పదు· హైదరాబాద్‌లో జనాభా పెరుగుతోంది కంజెస్టెడ్‌గా అవుతోంది· అందుచేత పబ్లిక్ సహకారంతో, గౌరవ సభ్యుల సహకారంతోటి ఈ రోడ్డు వైడెనింగ్ చేస్తున్నాము చేసేప్పుడు వాళ్లకు కొన్ని ఇన్‌సెన్టివ్స్, ప్యాకేజెస్ కూడా ఇచ్చి పబ్లిక్‌తో మాట్లాడిన తరువాత ఈ కార్యక్రమం జరుగుతుంది ఎవరినీ ఇబ్బంది పెట్టే పరిస్థితి వుండదు వారికి కొన్ని ప్యాకేజెస్ ఇచ్చాము ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్‌ను డెమాలిష్ చేస్తున్న సందర్భంలో వాటి రెగ్యులరైజేషన్‌లో కొంత ఎక్సెస్ రిలాగ్జేషన్ ఇస్తున్నాము అలాగే 169 స్క్వయర్ మీటర్స్‌కు కూడా ఇస్తున్నాము అదీ గాక ఎక్కడయితే ఇళ్లను తొలగిస్తున్నామో వాళ్లకు ప్రత్యేకంగా పునరావాసం ఏర్పాటు చేయమని ఓవైసీగారు చెప్పారు దాని కోసం మేము ఇప్పుడు బాబూమియా అనే పెట్రోల్ బంకు దగ్గర వున్న ల్యాండ్ ఎక్విజేషన్ చేసి వాళ్లకు ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్స్ చేయడం కోసం ఎం సి హెచ్ కృషి చేస్తున్నది గౌరవ సభ్యులు కాస్త సహకరించమని కోరుతున్నాను తప్పనిసరిగా అది అనాధరైజ్డ్ బంక్ రోడ్డు అబ్‌స్ట్రక్షన్ తొలగించడం కోసం పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు ఆ రోడ్డులో ఎవ్వరయితే పేద వాళ్ళు వున్నారో వాళ్లకు తప్పనిసరిగా పునరావాసం కల్పించడం కోసం ప్రయత్నం చేస్తాము బాబూమియా పెట్రోల్ బంకు దగ్గర ల్యాండ్ ఎక్విజేషన్ చేసి తప్పనిసరిగా వాళ్లకు పునరావాసం, ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్స్ చేస్తాము

Sri Asaduddin Owaisi:- Sir, but the Commissioner, MCH, did not agree to that. Now, constructing a complex behind Maternity Hospital was also shelved. The Minister's statement is not depicting the correct situation. Sir, it is life and death question for nearly 800 people and their families. Their children are now stopped going to schools. One of the displaced persons even committed suicide. In the name of beautification the Government cannot go on demolition spree. Sir, through you, I am demanding the Government to do justice. Sir, In another constituency, i.e. in King Koti, four people were removed and immediately they were provided with alternative arrangements. But when it came to this case, the Government is showing discrimination. Why is it so - that is the question that I want to ask through you the Government. Sir, what is aesthetic beauty that they are talking about? We do not want this aesthetic beauty at the cost of poor people.

శ్రీ బి సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, అందరికి బ్యూటిఫికేషన్ కావాలి బంక్స్ విషయంలో ట్రాఫిక్ కన్‌జంప్షన్, మరియు హెవీ ఫ్లోటింగ్ వున్న చోట, సాయంత్రము గం 4 00 నుంచి గం 7 00 ల ప్రాంతంలో రోడ్డు మీద బంక్స్ వున్నందున మరీ కన్‌జంప్షన్ వున్నందున సహకరించమని అడుగుతున్నాము· రోడ్డు మీద బంక్స్ వున్నందున కన్‌జంప్షన్ అవుతున్నందున పోలీసులకు, మనకు ట్రాఫిక్ ఇబ్బంది అవుతున్నది·

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.- అధ్యక్షా, ఆల్టర్‌నేటివ్

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- ఆల్టర్నేటివ్ చూపమని అంటున్నారు·

శ్రీ బి సత్యనారాయణమూర్తి.-బంక్స్‌కు ఆల్టర్నేటివ్ అనేది వుండదు మామూలుగా బిల్డింగ్స్ విషయంలో ఎక్కడయిన పునరావాసం స్లమ్స్ వున్న చోట చేస్తాము· బంక్స్‌కు ఆల్టర్నేటివ్ అంటే అవకాశం వుంటే పెట్టుకోమనండి· మెయిన్ రోడ్స్ విషయంలో పోలీసులు కానీ, మున్సిపల్ కార్పొరేషన్ వాళ్ళు కానీ ఎలౌవ్ చేయడం లేదు·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.- సర్, సర్ తమరు మా రెస్క్యూకు రావాలి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - మరల లేవారు ఇట్ ఈజ్ వెరీ బ్యాడ్ దయచేసి కూర్చోండి.

శ్రీ ఎం. అబ్దుల్ గఫూర్:-ఆల్టర్‌నేటివ్ ఇవ్వమనండి సర్.

شری اسدالدین اویسی :۔ کوئی متبادل جگہ ان لوگوں کو دیجائے۔ یہ لوگ
کافی برسوں سے کاروبار کرتے رہے ہیں۔ کیا آپ غریب لوگوں کو مار ڈالیں گے۔ وہ
لوگ اپنے بچوں کو تعلیم کیلئے اسکولس نہیں بھیج سکتے ہیں۔ کیا آپ کی حکومت سڑکوں کی
توسیع کے نام پر غریب لوگوں کو مار ڈالیگی۔ پہلے تو حکومت انہیں متبادل جگہ فراہم
کرنے کا تیقن دی تھی لیکن کمشنر بلدیہ متبادل جگہ فراہم کرنے سے گریز کر رہے ہیں۔

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, సరిగా సమాధానం చెప్పమనండి. పేద వాళ్లు, దిక్కులేని పరిస్థితిలో రోడ్డు మీద బండ్లు పెట్టుకొని 10 రూపాయలు సంపాదించుకొని బ్రతికే వాళ్ల బండ్లు కూడా తీసి వేస్తే వాళ్లు ఎలా బ్రతకాలి? దీని మీద ప్రభుత్వ బాధ్యత వున్నది

1·00 శ్రీ ఎం ఎ గఫూర్:- డైరెక్షన్ ఇవ్వమనండి సర్ దానిలో పేద వారు ఉన్నారు మ.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆయన బాగా చెప్పారు. ఆయనకు అన్నీ తెలుసు మీరు కూర్చోండి గఫూర్‌గారు

شری محمد امان اللہ خان :۔ مجھے ایک منٹ کا وقت دیجئے۔ منسٹر صاحب
غلط جواب دے رہے ہیں۔ ان کو معلوم نہیں ہے۔
شری اسدالدین اویسی :۔ غریب لوگ کہا کھائینگے۔ بلدیہ والے کوئی متبادل
جگہ کیوں جلد فراہم نہیں کر رہی ہے۔

(అంతరాయం)

శ్రీ ఎం ఎ. గఫూర్:- రేహాబిలిటేషన్ కొరకు డైరెక్షన్ ఇవ్వమనండి. వారు పేద వారండి

مسٹر ڈپٹی اسپیکر :۔ آپ بیٹھ جائیے منسٹر صاحب جواب دینگے۔

మీరు కూడా అర్థం చేసుకోవాలి గవర్నమెంట్ స్థలంలో ఉండి అక్విజిషన్ తీసుకుని గవర్నమెంట్ స్థలం ఇవ్వాలంటే ఎట్లా ఇస్తుంది? నో. ఫైనాన్స్ కార్పొరేషన్స్ ఉన్నాయి. మీరు లోన్స్ ఇప్పించండి. వద్దనేవారు ఎవరు? డూ యువర్ సర్వీస్. రోడ్ వైడెనింగ్ గురించి ఉంది.

(అంతరాయం)

శ్రీ జి. దేవేందర్‌గౌడ్.- ఒక విషయం సర్ గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ మునిసిపల్ కార్పొరేషన్ చాలా క్లియర్‌గా చెప్పారు. చార్మినార్ ఆ ప్రాంతం అంతా ట్రాఫిక్‌కు ఇబ్బంది అవుతోందని అవన్నీ రిమూవ్ చేశారు ఆల్టర్నేటివ్ కావాలంటే అక్వయిర్ చేసి ఎక్కడైనా ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మీరేమయినా సజెషన్స్ ఉంటే ఇవ్వండి ఎక్సెప్ట్ ఫ్రం గవర్నమెంట్ స్థలం ఓన్లీ. ఒక్కటే సర్ రోడ్‌కి అడ్డం లేకుండా ఏ ప్రపోజల్ వచ్చినా చేస్తాము

شری اسدالدین اویسی :۔ جو لوگ فٹ پاتھ پر کاروبار کرتے ہیں وہ لوگ بے روزگار ہوگئے ہیں۔ وہ بہت ہی غریب لوگ ہیں۔ انھیں کوئی متبادل جگہ فراہم کیجائے تاکہ وہ اپنے کاروبار کرسکیں۔ ان لوگوں کو ہٹاکر تین مہینہ کا عرصہ بھی ہوچکا ہے ابھی تک کوئی جگہ فراہم نہیں کی جارہی ہے۔

శ్రీ ఎం ఎ గఫూర్.- రోడ్ వైడెనింగ్ చేయమనండి వద్దనడం లేదు. కాని పేద వారికి న్యాయం చేయాలి కదా?

شری محمد امان اللہ خان :۔ مجھے صرف ایک منٹ دیجیئے۔ بات ختم کردونگا۔

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - అక్విజిషన్‌లో ఉన్నారు మినిస్టర్‌గారు చెబుతున్నారు రోడ్ వైడెనింగ్‌లో పోయింది అది గవర్నమెంట్ స్థలం ప్రైవేట్ స్థలం అయితే ఆల్టర్నేటివ్ ఇస్తారు

(అంతరాయం)

అమానుల్లాఖాన్‌గారు మీరు మాట్లాడింది రికార్డులోకి పోయింది. డోన్ట్ వర్రీ

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- సర్ ఒక నిముషం వినండి. మూడు నెలల క్రింద రోడ్ వైడెనింగ్ లేదు అక్కడ హాకర్స్ మోర్ దేన్ 50, 60 ఇయర్స్ నుంచి ఉన్నారు. టూ జనరేషన్స్ పాస్ అయ్యారు శ్రీ మంత్రి బ్యాక్ మునిసిపల్ కార్పొరేషన్ విత్ పోలీస్ ఫోర్స్ వచ్చి వారికి బే దఖల్ చేశారు. కనీసం 300 మంది బీద వారు, హాకర్స్ ఉన్నారు అక్కడ దుకాణాలున్నాయి ఇది రోడ్ వైడెనింగ్ ఏమీ లేదు బియాండ్ ఫుట్‌పాత్ లేదు. విధౌట్ ఎనీ నోటీస్ వారికి బేదఖల్ చేశారు మేము రిక్వెస్ట్ చేస్తే కమీషనర్, ఎమ్ సి హెచ్. దీపక్ కుమార్ పన్వర్‌గారు వెరీ క్విండ్ ఎనఫ్ నాతో వచ్చి ఇన్స్పెక్షన్ చేసినప్పుడు వారికి ఆల్టర్నేటివ్ చూపించమన్నాము. మద్రాసు లాగ చేయాలని చైనా బజార్ ఉంది అలాగ కట్టి ఇవ్వండి అన్నాము నయాపూల్ దగ్గర ఫంతూప్ బిల్డింగ్ ఉంది అక్కడ నుంచి సాలార్జంగ్ బిల్డింగ్ వరకు, మూసీ రివర్ దగ్గర కాంప్లెక్స్ కట్టి ఇవ్వండి. హడ్కో లోన్స్ ఇవ్వండి 50, 60 సంవత్సరాల నుంచి ఉంటున్నారు.

شری اسدالدین اویسی :- جو لوگ فٹ پاتھ پر کاروبار کر رہے تھے حکومت ان لوگوں کو ہٹا دی ہے وہ لوگ بیروزگار ہو گئے ہیں۔ انہیں کوئی متبادل جگہ فراہم کر دیں تو مسئلہ بھی حل ہو جائے گا۔

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.- వినండి సర్ మినిస్టర్‌గారికి గుర్తు లేదు. నేను చెబుతాను. నేను పూర్తి చేసిన తరువాత వారిని చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- మినిస్టర్‌గారు, లోకల్ ఎం.ఎల్.ఏ ని పిలిపించి మాట్లాడి డిస్పోజ్ చేయండి.

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి.- నేను చేస్తాను

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టర్‌గారు చెప్పారు కదా కూర్చోండి

(అంతరాయం)

మళ్ళీ మీటింగ్ పెడతాము అన్నారు కదా? ఇద్దరు లోకల్ ఎం ఎల్ ఏలను పిలిచి మాట్లాడండి

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి - ఉదయం కూడా ఒక విషయంలో మీటింగ్ పెట్టమన్నారు. అది కూడా కలిపి పెడతాను

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – సర్ ఇప్పటికైనా ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఉభయ సంస్కృతుల పొగడ్తలు, తెగడ్తలలో చివరకు ఒకే సంస్కృతి అని రూఢి చేసుకున్న తరువాత అనేక వాదోపవాదాలు అయిన తరువాత జీరో అవర్‌లో ప్రజా సమస్యల మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అందజేస్తున్నాను· 50 సంవత్సరాల స్వాతంత్ర్య స్వర్ణోత్సవాలు జరుపుకోవడానికి సిద్ధంగా ఉన్నాము అయినప్పటికీ కూడా ఎందుకంటే ముఖ్యమంత్రిగారి మూడ్ బాగాలేకపోతే 30 మంది డాక్టర్లు హడావిడి చేస్తారు అదే మంత్రిగారికి తుమ్ములు వస్తే హాస్పిటలే ఇంటికి వస్తుంటుంది· ఇటువంటి ఆధునిక యుగంలో ఈ రాజధాని ప్రక్కనే 40 కి మీ కూడా లేదు షాద్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో 9 గ్రామాలు ఇప్పటికీ అంతు పట్టని జబ్బుతో అప్పటికప్పుడు మాట్లాడుతూ, ఇంటర్వ్యూ ఇస్తూనే చనిపోయే ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వ దృష్టికి రాలేదంటే ప్రభుత్వ పరిపాలన ఎంత బాగా జరుగుతోంది అన్నది బాగా స్పష్టంగా అర్థం అవుతోంది· చౌళపల్లి, ఎలికట్ట, రంగం పల్లి, కంసాని పల్లి, చించోడు, చిట్యాల్, కిషన్ నగర్, మొగిలి ఈ 9 గ్రామాల్లో ట్రైబల్స్ ఉన్నారు కొంత మంది బి సి లు, ఎస్ సి లు ఉన్నారు

1965లో మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 110 ఎకరాలు లీజుకి తీసుకుని వర్క్ వేయడం జరిగింది గుట్టలను పగులకొట్టి రాళ్ళుగా చేస్తుంటే దాని నుంచి వచ్చే డస్ట్ ముక్కులలోకి వెళ్ళి లోపల ఊపిరి తిత్తులు నాశనం చేసి టి బి· నో లేక ఎయిడ్స్ కంటే భయంకరమైన ప్రమాదకరమైన జబ్బో అని డాక్టర్లు నిర్ధారణ చేయలేకపోతున్నారు· చివరకు దానికి సిలికోసిస్ అనే వ్యాధి పేరు డాక్టర్లు చెప్పారు· వెంకులు అనే 75 ఏళ్ళ వ్యక్తి చనిపోయాక ఆ కార్పొరేషన్ వారు భయంతో, ఇదే విధంగా జరుగుతుందేమోనని నష్టాలు వస్తున్నాయన్న పేరుతో మూసేయడం జరిగింది· కాని ఆ వ్యాధికి మాత్రం నష్టపరిహారం అక్కడి కార్పొరేషన్ వారివ్వలేదు సరయిన నిర్ణయాన్ని తీసుకుని ప్రభుత్వం
1·10 మ కూడా యాక్షన్ తీసుకోవడం జరగలేదు బి డి ఎస్ అనే ప్రయివేట్ సంస్థ వాళ్ళు ముందుకు వచ్చి వ్యాధిని నయంచేయడానికి ప్రయత్నించారు కాని, నయం కాలేదు· ఇప్పటి వరకు 54 మంది స్త్రీలు, 240 మంది మగవాళ్ళు చనిపోయారు ఈ ఏడు గ్రామాల్లో ప్రజలు బ్రతుకుతెరువు లేకుండా, ఉన్న భూముల్ని అమ్ముకొని, ఆడ వాళ్ళు తమ పుస్తెలు అమ్ముకొని, వారి బిడ్డలకు పట్టెడు అన్నం పెట్టుకోలేని స్థితిలో ఉన్నారు· ఈ భయంకరమైన వ్యాధితో వాళ్ళంతా బాధ పడుతూ ఉంటే, ఇప్పటి వరకు గవర్నమెంట్ స్పందించలేదు

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు.– వ్యాధికి సంబంధించిన మంత్రి సభలో లేదు·

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the concerned Minister is not present in the House. the Hon'ble Member has raised a health problem. I will inform the same to the concerned Minister who will look after the same. The Government has also concern about the health of the citizens. We will definitely take necessary action.

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – సార్, ఆయన ఎప్పుడు వస్తారో చెప్పమనండి

Sri P. Ashok Gajapathi Raju:- If she wants an appointment of the Minister, she can contact the Minister or else her staff can contact him. We do not have to do it.

డాక్టర్ డి శివరాం:- అధ్యక్షా, నేను రేయిజ్ చేయబోయేది రెవెన్యూ మినిస్టర్‌కు మరియు మున్సిపల్ మినిస్టర్‌కు సంబంధించినది

రెవెన్యూ డిపార్టుమెంట్‌లో సర్‌ప్లస్ స్టాఫ్‌ను సానిటరీ ఇన్‌స్పెక్టర్స్‌గా పోస్టు చేస్తూ జీ వో ఇష్యూ చేశారు వారందరికీ కొత్తగా ట్రెయినింగ్ ఇచ్చే బదులు ఆల్‌రెడీ ఇప్పటికే సానిటరీ ఇన్‌స్పెక్టర్స్‌గా ట్రైనింగ్ పొందిన వారు వేలాది మంది నిరుద్యోగులుగా ఉన్నారు ఈవేళ కాకపోయినా వచ్చే సంవత్సరం రిక్రూట్‌మెంట్‌లో అయిన తమకు ఉద్యోగం వస్తుందనే ఆశతో వాళ్ళు ఉన్నారు· రెవెన్యూ డిపార్టుమెంట్‌లో సర్‌ప్లస్ స్టాఫ్ ఉందంటున్నారు మేము ఎప్పుడు అందుకు సంబంధించిన ఆఫీసులకు వెళ్ళినా వారు లేరనో, వీరు లేరనో చెపుతూ ఉంటారు· అటువంటప్పుడు సర్‌ప్లస్ స్టాఫ్ ఎక్కడ నుండి వచ్చారు? సర్‌ప్లస్·స్టాఫ్‌ను తీసుకొని వెళ్ళి, మళ్ళీ వారికి ట్రైనింగ్ ఇవ్వడం ఏమిటో నాకు అర్థం కావడం లేదు ఈ విషయమై మరొకసారి రెవ్యూ చేసి చర్య తీసుకోవాలని రెవెన్యూ మినిస్టర్‌కు కోరుతున్నాను అట్లాగే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ కూడ వారితో చర్చించాలని కోరుతున్నాను·

శ్రీ టి దేవేందర్ గౌడ్.- గౌరవ సభ్యులు చెప్పిన విషయమై నేను ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొని చూస్తాను· అట్లాగే మున్సిపల్ మినిస్టర్‌తో మాట్లాడి దానికి సంబంధించిన చర్యలు తీసుకుంటాను

శ్రీ పి· పురుషోత్తమరావు (సిర్‌పూర్).- అధ్యక్షా, నేను చెప్పబోయేది ఎడ్యుకేషన్ మినిస్టర్‌కు సంబంధించినది .

నేను చెప్పబోయేది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ మా ఆదిలాబాద్ జిల్లా పరిషత్‌లో జరిగిన ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్సు కానివ్వండి, ప్రమోషన్స్ విషయంలో కానివ్వండి, పోస్టులు ఇచ్చే విషయంలో కానివ్వండి జిల్లాలో ఎన్నడూ లేని విధంగా అవకతవకలు జరిగి, అసలు విద్యా వ్యవస్థ మూలపడే పరిస్థితి వచ్చింది జి వో·ఎం·ఎస్·నంబర్ 185 ప్రకారం కాకుండా, దానిని డీవియేట్ చేసి, దాదాపు 30 లక్షల రూపాయల వరకు చేతులు మారి, శాంక్షన్డ్ పోస్టు ఒకటే ఉంటె అందులో ఇద్దరు టీచర్స్‌ను ఫిల్‌అప్ చేయడం వల్ల టీచర్స్‌కు జీతాలు లేకుండా, స్కూల్స్ అన్నీ మూతపడుతున్నాయి ఏడు ఉపాధ్యాయ సంఘాల వారు ఎన్నడూ చరిత్రలో లేని విధంగా రిప్రజెంట్ చేశారు· జిల్లా పరిషత్ ఛైర్మన్‌గారు, సి·ఇ ఓ·గారు అవకతవకలకు పాల్పడ్డారని, దాదాపు 30 లక్షల రూపాయలు చేతులు మారాయని, ప్రభుత్వ గైడ్‌లైన్స్‌కు వ్యతిరేకంగా వాళ్ళు అవకతవకలకు పాల్పడ్డారని

చెప్పినా ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదు విద్యాశాఖలోని జాయింట్ సెక్రటరీ అయిన రెడ్డి సుబ్రహ్మణం అనే ఐ.ఎ.ఎస్. అధికారిని ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేశారు అయితే జిల్లా పరిషత్ ఛైర్మన్ అధికార పార్టీకి చెందిన వారు కావడం వల్లనేమో ఇప్పటివరకు ఆ ఛైర్మన్ మీద ఏలాంటి యాక్షన్ తీసుకోలేదు ప్రభుత్వం కూడ టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ విషయంలో స్టే కూడ ఇచ్చింది జీ వో లను ఖాతరు చేయకుండా, డబ్బులు ఇచ్చిన వారికి 5 సంవత్సరాల సర్వీసు లేని వారిని కూడ ట్రాన్స్‌ఫర్ చేశారు ఈ విధంగా ట్రాన్స్‌ఫర్స్ చేయడం వల్ల మొత్తం విద్యా వ్యవస్థ అస్థవ్యస్థం అయిపోయింది కాబట్టి అవకతవకలకు పాల్పడిన వారందరినీ శిక్షించాలని కోరుతున్నాను

శ్రీ కె.ఇ ప్రభాకర్:- అధ్యక్షా, ఉపాధ్యాయుల బదిలీ గురించి ప్రభుత్వ దృష్టికి రాగానే సీనియర్ ఐ ఎ ఎస్. అధికారిని ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేయడం జరిగించి. ఆయన రిపోర్టు కూడ సమర్పించడం జరిగింది ఇందులో ఏ అధికారి ఇన్‌వాల్వ్ అయినా, వారి మీద చర్య తీసుకొంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను

శ్రీ పి పురుషోత్తమరావు - 200 స్కూల్స్ మూతపడ్డాయి

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి - అధ్యక్షా, ఒక చిన్న సజేషనండి. .

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి - రిపోర్టు వచ్చిందన్నారు. ఆ రిపోర్టు మీద ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు

శ్రీ పి పురుషోత్తమరావు.- జిల్లాలో మొత్తం విద్యా వ్యవస్థ అస్థవ్యస్థం అయిపోయింది

మిస్టర డెప్యూటీ స్పీకర్ - పురుషోత్తమరావుగారు కూర్చోండి

శ్రీ పి. పురుషోత్తమరావు - టీచర్స్ లేకపోవడం వల్ల స్కూల్స్ మూతపడితే ఏమి చేయాలి?

శ్రీ కె ఇ ప్రభాకర్.- ఉపాధ్యాయ సంఘాల వారు మాకు రిప్రజెంట్ చేసిన తరువాత వెంటనే సీనియర్ ఐ.ఎ ఎస్ ఆఫీసర్ అయిన రెడ్డి సుబ్రహ్మణ్యంను ఎంక్వయిరీ ఆఫీసర్‌గా నియమించడం జరిగింది అయితే ఇందులో ఎవరెవరికి సంబంధం ఉందో దానంతా చర్చించి, సమీక్షించి, ఎంత పెద్ద అధికారి అయినా చర్య తీసుకొంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

1 20 మ శ్రీ ఎం నరసింహులు.- కులాల ప్రాతిపదిక మీద అందరకూ సమంగా న్యాయం జరగాలని ప్రభుత్వం ఎ.బి.సి.డి.లుగా వర్గీకరణ చేసింది. అందుకు ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను కాని నిన్న జరిగిన పరిణామం ప్రకారం

కోర్టు ఆ జి ఓ ను సస్పెండు చేసినట్లు తెలుస్తోంది. నేను ఆ విషయం జోలికి పోవడం లేదు ప్రభుత్వం జి.ఓ. జారీ చేసింది. అయితే ఎం బి బి.ఎస్, ఇంజనీరింగు కాలేజీలలో ఎకడమిక్ ఇయర్ స్టార్ట్ అయి, సీట్లు కోసం ప్రయత్నాలు ప్రారంభమయినాయి. మరి ఈదశలో జరిగిన పరిణామాలు వారిలో ఆందోళనకు గురి చేస్తున్నాయి. వీటి వల్ల వారిలో వారికి కొట్లాటలు వచ్చే ప్రమాదం వుంది మరి ప్రభుత్వం ఏ ఆలోచనతో వుందో తెలియజేస్తూ, ముందుకు వచ్చి ఒక ప్రకటన చేస్తుందని ఆశించాను. అలా చేయకపోవడం వల్ల బాధ పడుతున్నాను. ముఖ్యమంత్రిగారున్నారు. వారు స్వయంగా వచ్చి ప్రకటన చేస్తే బాగుంటుంది. ప్రజలు చాలా తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం తన చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాల్సిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను ప్రభుత్వం ఏమి ఆలోచిస్తోందో చెప్పాలని కోరుతున్నాను

Sri P. Ashok Gajapathi Raju:- Sir, it is a fact that basing on the report of a Commission, the Government had taken the policy decision....

శ్రీ ఎం నరసింహులు - ముఖ్యమంత్రిగారున్నారు, ఆయన చెబితే బాగుంటుంది

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the Government issued the GO after satisfying itself. That is definitely the Government policy. There is no ambiguity in it. But, the Court suspended the GO. The Government may itself appeal before the Bench. We are taking the legal opinion. We will take a policy decision which will benefit the weaker sections in reality. There is no question keeping quiet. This much I can assure you.

శ్రీ ఆర్ గాంధీ (వేపంజేరి):- అధ్యక్షా, తమిళనాడులో మాదిరి ఎస్ సి., ఎస్ టి , బి సి. లకు శాశ్వత కులధ్రువీకరణ పత్రాల గురించి గతంలో శాసనసభలో డిమాండు చేయడం జరిగింది దానిపైన ముఖ్యమంత్రిగారు జి.ఓ. యిష్యూ చేయడం జరిగింది. కాని దానిలో ఒక ప్రాబ్లెం ఉంది మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను విద్యాసంస్థలలో శాశ్వత కులధ్రువీకరణపత్రాలను సరెండర్ చేస్తున్నారు. వారు జిరాక్సు కాపీలనే తీసుకోవాలి ఈ పత్రాలు పెరమెనెంటువి కాబట్టి విద్యా సంస్థలలో వాటి జిరాక్సు కాపీలనే తీసుకోవాలని, ఒరిజినల్సు తీసుకోరాదని, ఆ విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నాను

శ్రీ కె శ్రీహరి.- సభ్యులు చేసిన సూచన మీద తప్పకుండా చర్య తీసుకుంటానని మనవి చేస్తున్నాను

## అర్జీల సమర్పణ

శ్రీ డి నాగేందర్ – అధ్యక్షా, మనం ప్రస్తుతం 50 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోబోతున్నాం ఎక్స్ సర్వీస్‌మెన్ దేశానికి స్వాతంత్ర్యం తేవడానికి ఎన్నో త్యాగాలు చేశారు ఈ విషయం వారికి సంబంధించింది మొన్న పిటీషన్సు కమిటీలో మాట్లాడినప్పుడు, అధ్యక్షా, మీ సమక్షంలో కొందరు అధికారులు హామీ యిచ్చారు ఎంతో మంది ఎక్స్‌సర్వీస్‌మెన్ ఈ క్వార్టర్సులో ఉంటున్నారు ఇది వారందరికీ సంబంధించిన సమస్య హోం మినిస్టరుగారు యిదే సభలో హామీ యిచ్చారు రెవెన్యూ మినిస్టరుగారు హామీ యిచ్చారు·

శ్రీ పి అశోకగజపతిరాజు – అధ్యక్షా, ఇది పిటీషనుకు సంబంధించినది It does not fall within the cognizance of the speaker.

శ్రీ కె బాపిరాజు.– మేము అశోకగజపతిరాజు గారంత చదువుకోలేదు గానీ, మాకు కొన్ని రూల్సు తెలుసు

శ్రీ పి అశోకగజపతిరాజు.– మీరు ఒక సమస్యను గౌరవ మంత్రిగారి దృష్టికి తెచ్చారు

శ్రీ డి నాగేందర్·– అధ్యక్షా, మీకు పిటీషను యిస్తున్నాను సిటీలో ఉన్న ఎక్స్‌సర్వీస్‌మెన్‌లను వెకేట్ చేయించాలని, రెంటు కట్టించాలని ప్రయత్నం చేస్తున్నారు ఎక్స్ సర్వీస్‌మెన్‌కు న్యాయం జరిగేలా చర్య తీసుకోవాలని కోరుతున్నాను

Sri P. Ashok Gajapathi Raju:- One submission Sir. I am not against anyone's grievances. The matter has to be dealt with as per the rules. Let the petition goes to the Petition Committee. The Petition Committee will take cognizance of it. Whenever the issue is raised in the form of Petition, the Government will not have the opportunity to explain its stand. It is dis-advantageous to the Government. Kindly see that it is within the cognizance of the Speaker first and it is for him whether to accept it or reject it. Otherwise,...

శ్రీ డి· నాగేందర్:– వారి ఆవేదనను అర్థం చేసుకోండని చెబుతున్నాము·

(అధ్యక్షులకు పిటీషనును పంపించారు·)

శ్రీ కె రామకృష్ణ – అధ్యక్షా, ఇది క్వాలిఫైడ్ టీచర్సుకు సంబంధించిన విషయం 1996లో సెలక్టు చేసిన వారిలో 2/3 మంది టీచర్సుకు పోస్టింగు యివ్వడం జరిగింది ఇంకా 1/3 మందికి యివ్వవలసివుంది హైకోర్టు కూడా ఈ విషయంలో స్టే తొలగించడం జరిగింది. క్వాలిఫైడ్ టీచర్సు యిచ్చిన పిటిషనును మీద్వారా పంపుతున్నాను దయచేసి పిటిషన్ను కమిటీకి పంపించాలని కోరుతున్నాను

Sri P. Ashok Gajapathi Raju:- Sir, there are some Bills pending for consideration by this august House. It is the fundamental duty of the House to give them priority. Let us first finish the Bills.

(At this juncture, Sri K. Bapi Raju, Sri P. Janardhan Reddy and Sri Kanna Lakshminarayana rose and requested for postponement of the Bills)

Mr. Deputy Speaker:- Bills will be taken up tomorrow.

## సంతాప ప్రతిపాదనలు

## (1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, రాజ్యసభ మాజీ సభ్యులు శ్రీ నల్లమల గిరిప్రసాద్ గారి మృతి పట్ల.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు మరియు రాజ్యసభ సభ్యులు శ్రీ నల్లమల గిరిప్రసాద్‌గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది "

ప్రముఖ సి పి ఐ నాయకుడు శ్రీ గిరి ప్రసాద్ 1962వ సం.లో ఖమ్మం నియోజక వర్గం నుండి శాసన సభకు ఎన్నికయ్యారు. ప్రజల సమస్యలను శాసన సభా వేదికపై అందరి దృష్టికి తెస్తూ మంచి వక్తగా పేరు పొందారు "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అనే నినాదంతో ఆంధ్ర ప్రదేశ్‌లో ఉవ్వెత్తున లేచిన ఉద్యమానికి అండగా తన శాసన సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు వీరు విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షులుగా కూడా పని చేశారు 1992 సం నుండి రాజ్యసభ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

వీరు 1997, మే 24వ తేదీన మృతి చెందారు. వీరి వయస్సు 66 సంవత్సరములు.

## (2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడి మృతి పట్ల

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడుగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది "

శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడుగారు 1962లో మొదటిసారిగా బలిజిపేట నియోజక వర్గం నుండి శాసన సభకు ఎన్నికయ్యారు వీరు 1968 నుండి 1980 వరకు శాసన పరిషత్ సభ్యునిగా పని చేశారు కృష్ణమూర్తి నాయుడుగారు శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, శ్రీ పి వి నరసింహారావు, శ్రీ జలగం వెంగళరావుగార్ల మంత్రి వర్గములో మంత్రిగా పనిచేశారు. వీరు ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన కాలంలో వెంగళరాయ, జంఝావతి, అంకలాం, మడ్డువలస, ఠైవాడ ప్రాజెక్టులు ప్రారంభమయినాయి. వీరు రాజకీయ వేత్తగానే కాక మంచి సాహిత వేత్తగా కూడా గుర్తింపు పొందారు వీరి రాజకీయ ఉపన్యాసాలు కూడా కవితా ధోరణిలో కొనసాగేవి

వీరు గత పది సంవత్సరాలుగా అస్వస్థులుగా ఉన్నారు వీరు చక్కెర వ్యాధితో బధపడుతూ 1997, జూన్ 19వ తేదీన మృతి చెందారు వీరి వయస్సు 75 సంవత్సరములు

## (3) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గన్నమని సత్యనారాయణ మూర్తి మృతి పట్ల.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– "ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ గన్నమని సత్యనారాయణ మూర్తి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది "

శ్రీ గన్నమని సత్యనారాయణ మూర్తిగారు 1967 మరియు 1972 సం.లలో జరిగిన సాధారణ ఎన్నికలలో తణకు అసెంబ్లీ నియోజక వర్గం నుండి శాసన సభకు ఎన్నికయ్యారు వీరు 18 సం . ఉండ్రాజ వరం గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు.

వీరు 1997, మే 6వ తేదీన మృతి చెందారు వీరి వయస్సు 75 సంవత్సరములు

## (4) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పానుగంటి పిచ్చయ్య మృతి పట్ల

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ పానుగంటి పిచ్చయ్యగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది "

శ్రీ పానుగంటి పిచ్చయ్యగారు 1967వ సం.లో పాల్వంచ అసెంబ్లీ నియోజక వర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యారు. వీరు కొత్తగూడెం సమితి అధ్యక్షునిగా కూడా పనిచేశారు వీరు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు.

వీరు 1997, మే 1వ తేదీన మృతి చెందారు. వీరి వయస్సు 97 సంవత్సరములు

(5) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జి.సి. వెంకన్న మృతి పట్ల.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి.సి వెంకన్న గారిమృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ వెంకన్నగారు 1967 సం.లో ఉరవకొండ నియోజక వర్గం నుండి శాసన సభకు ఎన్నికయ్యారు వీరు శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారి మంత్రి వర్గంలో మంత్రిగా పని చేశారు

వీరు 1997, జూన్ 6వ తేదీన మరణించారు. వీరి వయస్సు 86 సం.లు.

(6) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి మృతి పట్ల.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– "ఆంధ్రరాష్ట్ర మాజీ శాసన సభ్యులు శ్రీ గుజ్జుల యల్ల మందారెడ్డిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది "

శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డిగారు 1953లో మొదటిసారిగా కనిగిరి నియోజక వర్గం నుండి మద్రాసు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. వీరు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం, నాగార్జున సాగర్ ప్రాజెక్టు మొదలగు సమస్యలపై ఆందోళన సాగించారు 1955లో జరిగిన మధ్యంతర ఎన్నికలలో తిరిగి శాసన సభకు ఎన్నికైనారు, వీరు శాసన సభలో ప్రతిపక్ష ఉపనాయకునిగా, వివిధ కమిటీలలో సభ్యునిగా ఉన్నారు. వీరు 1959లో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సెనెట్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. 1962లో కావలి నుండి పార్లమెంట్‌కి ఎన్నికయ్యారు వీరు వివిధ ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం వీరు 1966లో పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా సమర్పించారు.

శ్రీ యల్ల మందారెడ్డిగారు 1997, ఏప్రిల్ 27వ తేదీన మరణించారు. వీరి వయస్సు 74 సం లు

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము

(సభ రెండు నిముషముల పాటు మౌనం పాటించింది)

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

Mr. Deputy Speaker:- All the papers are deemed to have been laid/placed on the table of the House.

1) A copy of the Andhra Pradesh Entertainments Tax (Amendment) Ordinance, 1997 (A.P. Ordinance No. 8 of 1997) as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

2) A copy of the Andhra Pradesh Revenue Recovery (Amendment) Ordinance, 1997 (A.P. Ordinance No. 10 of 1997), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

3) A copy of the Andhra Pradesh Public Examinations (Prevention of Malpractices and Unfair means) Ordinance, 1997 (A.P. Ordinance No. 7 of 1997), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

4) A copy in each of the following Ordinances, as required under clause 2(a) of Article 213 of the Constitution of India:

i) The Hyderabad Municipal Corporation (Amendment) Ordinance, 1997 (A.P. Ordinance No. 9 of 1997).

ii) The Andhra Pradesh Municipalities (Amendment) Ordinance, 1997 (A.P. Ordinance No. 11 of 1997).

5) A copy of the Andhra Pradesh Prohibition of Ragging Ordinance, 1997 (A.P. Ordinance No. 12 of 1997) as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

## సభా సమక్షములో పెట్టిన పత్రము

Mr. Deputy Speaker:- A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 21st July, 1997.

## ప్రకటన: పేనల్ సభాధ్యక్షుల పేర్లు

Mr. Deputy Speaker:- I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Chairmen for the Eleventh Session.

1) Smt. K. Prathibha Barathi
2) Smt. Y. Sita Devi
3) Sri G. Appala Suryanarayana
4) Sri Kacra Subba Reddy
5) Sri D.S. Redya Naik
6) Sri D. Rajagopal

## రూల్-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చిన విషయము "భీమవరం పురపాలక సంఘం ఉపాధ్యక్షుని హత్య గూర్చి"

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, నాకు ఈ 304 నిబంధన క్రింద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను భీమవరం మునిసిపాలిటీ వైస్ చెయిర్ పర్సన్ శ్రీ కట్టా శివయ్య ఆ జిల్లా నుండి మా కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ అతను 29 6 1997 ఆదివారం రాత్రి శివయ్య అనుచరులతో విజయ కల్చరల్ అసోసియేషన్ నుండి తన స్నేహితుడు చంద్రయ్యతో స్కూటర్‌పైన ఇంటికి బయలుదేరుతుండగా, రాత్రి 8-00 గంటలకు శ్రీ కె వి వి సత్యనారాయణ, అనుచరులు దారికాసి అతనిపై బాంబులతో దాడిచేశారు ఇంతకుపూర్వం భీమవరం పట్టణంలో బాంబుల కల్చర్ లేదు ఇప్పుడు అక్కడ కూడా మొదలయింది శివయ్య తనకు ప్రాణభయం ఉందని శనివారం, 28-6 97న జిల్లా ఎస్ పితో కూడా చెప్పడం జరిగింది ప్రాణభయం ఉంది కాబట్టి రక్షించాలని ఎస్ పిని అడిగారు పోలీసు వారు ప్రొటెక్షన్ ఇవ్వని కారణంగా ఆయన చనిపోయారు. హోంమంత్రిగారి స్టేట్‌మెంట్‌లో లిక్కర్ షాపుల వలన గొడవ జరిగిందని చెప్పడం జరిగింది మొన్నటివరకు మద్యనిషేధం పెట్టి ఇప్పుడు లిక్కర్ షాపులు ప్రారంభించారు. లిక్కరు షాపులు ప్రారంభించకపోతే అతను చనిపోయేవాడుకాదు మద్యం తీసుకున్నందున గొడవలు జరిగి చనిపోతే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని

మనవిచేస్తున్నాను ఎందుకంటే సంపూర్ణ మద్యనిషేధం పెడతామనిచెప్పి మద్యనిషేదం ఎత్తివేసి లిక్కర్ షాపులకు ఆక్షన్ పెట్టి, తగాదాలు పెంచి చివరకు ఒకరిని ఒకరు చంపుకొనే వరకు విషయం వెళ్ళిందని మనవిచేస్తున్నాను.

1.40 మ భీమవరం మునిసిపల్ వైస్ ఛైయిర్ పర్సన్‌గా వున్న కట్నాకిశివయ్యగారు చాలా పలుకుబడి ఉన్న వ్యక్తి ఎటాక్ చేసిన గంధం కృష్ణారావు అనే వ్యక్తి టి డి పి రో యాక్టివ్ మెంబర్. టి డి పి అధికారంలోకి వచ్చాక, ముఖ్యంగా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక సుమారు 300 మంది కాంగ్రెసు కార్యకర్తలను పొట్టనపెట్టు కోవడం జరిగింది. శివయ్యను కూడా ఆవిధంగానే మర్డర్ చేయడం జరిగింది మునిసిపల్ వైస్ ఛైర్మన్ తనకు ప్రాణ భయం వుంది, రక్షించాలని చెప్పినా కూడా ఈ ప్రభుత్వం రక్షణ కల్పించలేదు

భీమవరంలో సుమారు 27 లిక్కర్ షాపులున్నాయి, వారు సిండికేటుగా ఏర్పాటు, డిస్‌ప్యూట్ వచ్చిందని వారే చెప్పారు మీరు లిక్కర్ షాపులు ఇచ్చినప్పుడు, ఇటువంటి గొడవలు జరిగినపుడు, ఆ వ్యక్తిని రక్షణ కావాలని అన్నపుడు ప్రభుత్వం ఎందుకు రక్షణ కల్పించలేదు? ఇంతకు ముందు వెస్ట్ గోడావరిలోని కాళ్ళారిలో రైతులపై కాల్పులు జరిపించడం జరిగింది. వెస్ట్ గొడావరిలో, ముఖ్యంగా భీమవరంలోని ప్రజలు ఎంతో ఆందోళనతో, భయంతోవున్నారు. శివయ్య, చందర్‌రావు స్కూటర్‌పై వెళుతుంటే కె వి సత్యనారాయణ, గంధం కృష్ణారావు, వారి అనుచరులు కలసి బాంబులు వేస్తే కడుపులోంచి పేగులు బయటకు వచ్చి, అక్కడికక్కడే తల పగిలి చనిపోవడం జరిగింది. కె వి సత్యనారాయణ, వారి అనుచరులు చందర్‌రావును గొడ్డళ్ళు, కొడవళ్ళు పట్టుకుని చంపడానికి వస్తే, చందర్‌రావు నన్ను చంపవద్దని కేకలు పెడితే వారు వెళ్ళిపోవడం జరిగింది ఆ విధంగా అతను రక్షించబడ్డారు

నేను మీ ద్వారా మనవిచేసేది, ఈ రోజు శివయ్య హత్య జరిగింది, అందుకు కారణం ఏమిటి? ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎవరెవరిని అరెస్టు చేసింది? ఇప్పటివరకు గంధం కృష్ణారావును అరెస్టు చేశారు. సత్యనారాయణను ఇంకా అరెస్టు చేయలేదు ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నశించిపోయాయని మనవి చేస్తున్నాను వేరే విషయాలు చెప్పాలంటే చాలా వున్నాయి శాంతిభద్రతలు క్షీణించడానికి కారణాలు ఏమున్నాయి?

మీకు తెలియంది కాదు, విశాఖపట్నంలో వారి ఎం ఎల్ ఎ రెహమాన్ గారే ఇక్కడ శాంతిభద్రతలు లేవు, పోలీసు రాజ్యం వుందని చెప్పారు. కర్నూలు జిల్లాలో డెప్యూటీ స్పీకరుగారే అక్కడ శాంతిభద్రతలు లేవని చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఎక్కడైనా కాని శాంతిభద్రతలు లేవు, అడ్మినిస్ట్రేషను లేదు ఈ వైస్ ఛైర్మన్‌కు మర్డర్ చేసిన

వారిని, బాంబులు వేసిన వారిని వెంటనే ఎందుకు అరెస్టు చేయలేదు? పోలీసు డిపార్టుమెంటులో చాతకాకపోతే సి.బి.ఐ తో ఎంక్వైరీ చేయించండి సంఘటనకు బాధ్యులైన వారిని అరెస్టు చేయించండి నాకు ఒక అనుమానం వస్తోంది ప్రభుత్వం ఎందుకు యాక్షన్ తీసుకోవడంలేదంటే, టిడిపి వారిని సపోర్టు చేస్తోందనే అనుమానం మాకు వస్తోంది ఇతనిని అనవసరంగా మర్డర్ చేయడం జరిగింది కాబట్టి దీనిపైన సి.బి.ఐ. ఎంక్వైరీ చేయించండి ఈ పోలీసు డిపార్టుమెంట్ పైన నమ్మకం పోయేటట్లు చేస్తున్నారు వారు పని చేస్తుంటే ముఖ్యమంత్రులూ, మంత్రులూ అడ్డం పడి వారిని పనిచేయనివ్వకుండా చేస్తున్నారని మీద్వారా నేను మనవి చేస్తున్నాను

శ్రీ కె బాపిరాజు.- అధ్యక్షా, వి జనార్ధన్‌రెడ్డిగారు చాలా వివరంగా చెప్పడం జరిగింది. తమ ద్వారా నేను హోం మంత్రిగారిని కోరుకునేది ఈ కేసును సి బి ఐ కు అప్పగించమని సి బి ఐ కు అప్పగించమని ప్రత్యేకంగా కోరడానికి గల కారణమేమిటంటే దానియొక్క క్వాలిటీ ఆఫ్ ఎంక్వైరీ లోకల్ పీపుల్ పొలిటికల్‌గా ప్రెషరైజ్ చేస్తే దీనికి సరియైన న్యాయం జరగదనే అనుమానంతో అలా చెప్పడం జరిగింది తప్ప, ప్రత్యేకంగా ఏదో పోలీసులను అనుమానించి కాదు లోకల్ పోలీసు మీద ఒక రకమైన ప్రెజర్ వుంది ఆ రకమైన ప్రెజర్ మీద ఎంతవరకూ వారు ధైర్యం చేసి చేయగలుగుతారు అనేది అనుమానం నాకు వుంది వారికి విశ్వాసం వుండవచ్చు ఉన్నప్పటికీ ఈ ప్రెజర్స్ మీద న్యాయం జరగదని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

భీమవరం ఎన్నడూ ఈ సంస్కృతి ఎరుగనటువంటిది మహాత్మాగాంధీగారు బార్డోలీలో ఉప్పు సత్యాగ్రహం చేసిన మహానుభావుడు రెండవసారి ఆయన భీమవరంలో ఉప్పు సత్యాగ్రహం చేశారు మరొక బార్డోలీగా ఖ్యాతినార్జించింది భీమవరం బ్రిటీష్‌వారు ఫైరింగ్ చేసినపుడు తాముకాల్పులకు ఎదురెళ్ళి చనిపోయిన స్థలం తప్ప, పారిపోయిన స్థలం కాదు భీమవరం వారు పిరికివారు కాదు బాంబులు వేసేవారు కూడా కాదు నీతినిజాయితీలతో ఉప్పు సత్యాగ్రహం చేసిన ప్రాంతం, ఒక రకమైన సంస్కారం కలిగిన ప్రాంతం

సోదరులు అన్నట్లుగా అక్కడ ఆందోళన ఎంతో వుంది. ఆందోళన కంటే అవమానంతో ఎక్కువ బాధపడుతున్నారు. తలకాయ వంచుకుంటున్నారు. అందులో పోలీసుల నిర్లక్ష్యం కొంత కావచ్చు ఏమైనా, మాధవరెడ్డిగారూ, చంద్రబాబు నాయుడుగారూ ఇటు ప్రక్కన కూర్చున్నపుడు "బాపిరాజుగారు మంచివారే కాని ఈ రాష్ట్రంలో స్త్రీలు ఇంత ఆందోళన చేస్తుంటే, డిస్టిలరీలు, బ్రూవరీలు ఇచ్చి స్త్రీలను అవమానం చేశారు, బాపిరాజుగారు లంచం తీసుకున్నారని అనడంలేదు, స్త్రీలను అవమాన పరచినందుకు ఆయన రాజీనామా చేయాలి" అని చెప్పారు వారి బాధలో నిజం వుందని నేను రిజైన్ చేసి వెళ్ళిపోయాను కాని ఆ బాధ ఎలక్షన్ కోసమే కాని ఇంకొకటి కాదని తెలిసిపోయింది ఇవాళ దానిని రివోక్ చేసినందువల్ల — మీరే మీ రిపోర్టులో చెప్పారు,

వేటివల్ల ఈ తగాదాలు జరుగుతున్నాయని పరిస్థితి చాలా భయంకరంగా వుంది. చాలా బాధాకరంగా వుంది. లోకల్ పీపుల్ తలకాయ వంచుకునే పరిస్థితిలో వున్నారు కాబట్టి దయచేసి ఈ సంఘటనను సి బి ఐ ద్వారా ఎంక్వైరీ చేయిస్తే అది బాగుంటుందని తమద్వారా మనవి చేస్తున్నాను

కట్టా శివయ్యగారు వైస్ ఛైర్మన్‌గా, గత 13 సంవత్సరాలనుంచి కౌన్సిలర్‌గా వున్నారు ఆయన బి.సి. గతంలో వంగవేటి మోహన రంగాగారు గాంధీగారి పద్ధతిలో నిరాహార దీక్ష చేస్తుంటే ఎలా నరకబడింది మీకు తెలుసు అప్పుడు హోం మినిస్టర్‌గా మాధవరెడ్డిగారున్నారో లేక ఎవరున్నారో తెలియదు. ఒకసారి గుర్తు తెచ్చుకోండి. ఈరకంగా జరుగుతూ వుంటే మన రాజకీయ మనుగడకు చాలా ఇబ్బందిగా వుంటుంది. ఏ సినిమా చూసినా మన రాజకీయ నాయకుల మీద ఏమీ చెప్పకుండా ఎండ్ వేయడంలేదు పిల్లలతో సినిమా చూడాలంటే చాలా బాధగా వుంటుంది పిల్లలు సినిమా చూడడం మానేసి మా ముఖాలనే చూస్తున్నారు' నేను చాలా సిగ్గుతో మాట్లాడుతున్నాను భీమవరానికి ఇది కొత్త వాతావరణం మళ్లీ రెండు మర్డర్స్ జరిగాయి విద్యాధరరావుగారి మిత్రుల మీద 12 పోట్లు పడ్డాయి. పేపర్లో చదివాము. ఇవన్నీ ఎందుకు వస్తున్నాయి? కాటన్ దొర పుణ్యమా అని బియ్యం, వడ్లు పండించి రాష్ట్రానికి అన్నం పెట్టే ప్రాంతంలో రక్తపాతం తీసుకొస్తున్నారంటే చాలా బాధగా వుంది. దీనిమీద హోం మినిస్టర్‌గారు రియాక్ట్ కావాలి క్వాలిటీ ఆఫ్ ఎంక్వైరీ వుంటుంది కాబట్టి సి.బి ఐ కు ఈ కేసును అప్పగించి ఆ ప్రాంతీయులకు ధైర్యాన్ని కలుగజేయండి అక్కడ ఫ్రీడమ్ ఫైటర్స్ ఎక్కువ వున్న ప్రాంతం కాబట్టి హోం మినిస్టర్‌గారు పెద్ద హృదయంతో నేను చెప్పిన ప్రపోజల్‌కు అంగీకరిస్తారని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

Sri Vanka Satyanarayana:- Speaker Sir, since I am belonged to West Godavari district, you please give me an opportunity to say something. భీమవరం అంటే మీరేమనుకుంటున్నారు? అది సెకండ్ బార్డోలీ అక్కడ ఎందుకు హింసాకాండ చెలరేగుతోంది? As a Freedom fighter I can understand the gravity of the situation in that district. You please given me an opportunity to express my views. రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటిది జరగకూడదని కోరుకుంటున్నాను. అది భీమవరం ఇస్యూ కానేకాదు భీమవరం స్వాతంత్ర్య పోరాటానికి...

Mr. Deputy Speaker:- You are not the signatory. If you want any clarification, the Home Minister will give. తరువాత మీకు క్లారిఫికేషన్ ఇస్తారు.

Sri Vanka Satyanarayana:- Will you please allow me to speak?

Mr. Deputy Speaker:- No. After Home Minister's reply I will give you. You please sit down.

శ్రీ ఎ మాధవరెడ్డి - 29-6-1997 తేదీ రాత్రి 8·00 గంటలకు భీమవరం మునిసిపలు వైస్ ఛైయిర్ పర్సన్, 50 సంవత్సరాల శ్రీ కట్టా శివయ్యను భీమవరంలోని గోవర్ధన్ టాకీస్ సమీపంలో హత్య చేశారు· కట్టాశివయ్య అనుచరుడు, 26 సంవత్సరాల మేక చందర్ తీవ్రంగా గాయపడ్డారు· వీరిరువురు స్కూటరు పై వెళ్ళుతుండగా ఈ సంఘటన జరిగిందె నిందితుడు, మృతుడు వివిధ వర్గాలకు చెందిన వారైనప్పటికి ఈ సంఘటనకు రాజకీయ సంబంధమేదీ లేదు కట్టా శివయ్య, కె వి·వి సత్యన్నారాయణ అధిపత్యం వహిస్తున్న రెండు లిక్కర్ సిండికేట్ల మధ్య అపార్ధమే ఈ సంఘటనకు కారణం· భీమవరం అబ్కారీ సర్కిలు ప్రాంతంలో 27 మద్యం దుకాణాలు ఉన్నాయి ఈ దుకాణాలు కట్టాశివయ్య కె వి·వి· సత్యనారాయణ ఆధిపత్యం వహించే రెండు లిక్కరు సిండికేట్లకు చెందినవి భీమవరం పట్టణంలో ఈ రెండు వర్గాల మధ్య అనేక చిన్న చిన్న కొట్లాటలు జరిగాయి 20-5-1997 తేదీన ఈ రెండు వర్గాలకు చెందిన అనుచరులు భీమవరంలో దొమ్మీకి పాల్పడ్డారు భీమవరం వన్ టౌన్ పోలీసు స్టేషనులో ఐ పి సి 34 సెక్షన్‌తోపాటు 324 సెక్షను క్రింద నేరం నెం 83/97గా ఒక కేసు, ఐ పి సి 34 సెక్షనుతోపాటు 324 సెక్షన్ క్రింద నేరం నెం 84/97 గా మరోకేసు నమోదు చేయడం జరిగింది అదే రోజురాత్రి కట్టాశివయ్య అనుచరులు, కె వి వి సత్యనారాయణకు చెందిన థియేటర్, ఇంటిపై దాడిచేసారు· ఈ సందర్భంగా, వన్‌టౌన్ పోలీస్ స్టేషనులో ఐ పి సి 148, 354, 427, 464, 380, 506, సెక్షన్ల క్రింద నేరం నెం 85/97గా ఒక కేసును రిజిష్టరు చేయడం జరిగింది పెద్దలు, ఇతర ప్రముఖులు ఇరువర్గాల మధ్య జోక్యంచేసుకొని, రాజీకుదిర్చినందున, ఈకేసులో ఏవిధమైన చర్య తీసుకొనలేదు అవేధంగా ఈకేసు ఇంకా దర్యాప్తులో ఉంది· కాని, కె వి వి· సత్యనారాయణ సంతోషంగా లేరు తన ఇంటిపై దాడి జరగడాన్ని అవమానంగా భావించారు ఆయన, ఆకివీడుకు చెందిన కట్టా రవీంద్రనాధ్, కట్టావెంకటరావు, కట్టా జోషి, కట్టా ఈశ్వరయ్యలతోపాటు, గండం వెంకటేశ్వరరావు, గండం వెంకటకృష్ణారావుల మద్దతుతో కట్టా శివయ్యను చంపటానికి కుట్ర పన్నారు·

కె·వి·వి సత్యనారాయణ, తదితరులపై ఇ·ఎస్ చట్టం 3, 5, సెక్షను, ఐపిసి 149 తోపాటు, ఐపిసి 147 148 302 307 సెక్షన్ల క్రింద ఒక హత్య కేసును రిజిష్టరు చేసుకోవడం జరిగింది కట్టా శివయ్య హత్య మూలంగా, భీమవరం పట్టణంలో అవాంఛనీయ ఉద్రిక్తత నెలకొన్నది పశ్చిమగోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంటు అదేరోజున అదనపు పోలీసు సూపరింటెండెంటుతోపాటు, అదనపు బలగంతో భీమవరం

పట్టణం చేరుకొని, రెండురోజులు క్యాంపు వేసి, శాంతిభద్రతలను అదుపు చేశారు. దానిఫలితంగా భీమవరం పట్టణంలో ఇతర సంఘటనలు ఏవి జరగలేదు నిందితులలో ఒకరయిన గందం వెంకటకృష్ణారావును అరెస్టుచేసి, రిమాండుకు పంపడమయింది. మిగిలిన నిందితులను అరెస్టుచేయడానికి చర్యలు కొనసాగుతున్నాయి ఈ కేసు దర్యాప్తును పూర్తిచేయడానికి, నర్సాపురంలోని ఎస్.డి.పి.ఒ. పర్యవేక్షణ క్రింద ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేయడమయింది లిక్కర్ సిండికేట్ల తగాదాలు మొదటి నుండి ఉన్నాయి.
1 50 మ. ఆ సందర్భంగా ఇది జరిగింది. ఇందులో చూసినట్లయితే కాంగ్రెస్‌పార్టీ తెలుగుదేశం పార్టీవారు కలిసి ఉన్నారు పార్టీల పరంగా జరగలేదు వాస్తవంగా జరిగింది

లిక్కర్ సిండికేట్లవల్ల ఈ తగాదా జరిగింది ఏది ఏమయినప్పటికి ఎవరు దోషులో వారిని అరెస్టు చేశాము వారిపై చర్యలు తీసుకుంటాము సి.బి.ఐ కి అవసరం లేదు. జనార్ధన్‌రెడ్డి, బాపిరాజుగార్లకు విజ్ఞప్తి చేస్తున్నాను. సి.బి ఐ కి అవసరం లేదని అనుకుంటాను

శ్రీ కె. బాపిరాజు – క్వాలిటీ ఆఫ్ ఎంక్వయిరీ కోసం పొలిటికల్ ప్రెషర్ ఉందనే ఆరోపణ రాకుండా ఉండడం కోసం ఉదాహరణ చెబుతాను నా నియోజకవర్గంలో ఒక అమ్మాయిని అర్ధరాత్రి లేపినప్పుడు అమ్మాయి తల్లి, దండ్రి మిగతా 10 మంది ఎందుకు లేపారని గొడవచేసారు తిరిగి పొలిటికల్ ప్రెషర్‌వల్ల అమ్మాయిని లేపిన మాట వాస్తవమే, కేసు పెట్టాము ఆ 10 మంది వెళ్ళి కేకలు పెట్టినందువల్ల వారి మీద కేసు పెడతామనే దుస్థితిన ఈనాడు డిపార్ట్‌మెంట్ ఉంది అందుకు కేసును సి బి సి ఐ డి.కి ఇస్తే గౌరవంగా ఉంటుంది ఆ భావనతప్ప మరొకటి కాదు ప్రజలకు విశ్వాసం కలుగుతుంది దాని కోసం చెబుతున్నాము. మా మాటలు గౌరవిస్తే అభినందనలు తెలుపుతాము

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, ఈ సింగిల్ మర్డర్ కేసు చూసినట్లయితే, పశ్చిమ గోదావరి జిల్లాలో ఇది రిపీట్ అవ్వడానికి అవకాశం ఉంది ముఖ్యంగా సారా సిండికేట్ ఒక పార్టీకి సంబంధించింది కాదు. ఇందులో అన్ని పార్టీలవారు వాటాదార్లుగా ఉంటూ అటూ, ఇటూ, ఉన్నారు కాంగ్రెస్ పార్టీవారు ఒక సిండికేట్, తెలుగుదేశం పార్టీవారు ఒక సిండికేట్ అని లేదు. అందులోనూ ఉన్నారు, ఇందులోనూ ఉన్నారు ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతులకు విరుద్ధంగా ఏదో ఒక పాట పాడి ప్రతి గ్రామంలో ఒక సబ్‌సెంటర్‌ని ఓపెన్ చేస్తున్నారు. దాని మీద తగాదాలు వస్తున్నాయి. ప్రతి ఏరియాలో సబ్‌సెంటర్ పెట్టడం, ముందే డబ్బు తీసుకోవడం రు. 10,000 మొదలు రు. 30,000/– వరకూ తీసుకోవడం, దీనిని డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ చేయడం ఇలా డిపార్ట్‌మెంట్ ఎంకరేజ్ చేస్తోంది. మర్డర్ ఇది భీమవరం కన్సర్న్డ్ అనుకుంటే పొరపాటు దీనిని సీరియస్‌గా చూడకపోతే ప్రతి గ్రామంలోనూ ఈ క్రైసిస్ రావడానికి అవకాశం ఉంది. మొగ్గలోనే తుంచడం కోసం ప్రభుత్వం యాక్టు చేయాలని సి బి-సి ఐ.డి. ఎంక్వయిరీ అయితేనే లోటుపాట్లన్నీ తెలుస్తాయి. పరిశీలన చేసి కేసు పగడ్బందీగా ఎంక్వయిరీ చేయాలంటే సి బి.సి.ఐ.డి. అయితే ఇబ్బంది ఉండదు. కాబట్టి సి బి సి.ఐ డికి ఆమోదిస్తే ప్రభుత్వం సిన్సియారిటిని ఎవరూ ప్రశ్నించరు. ఆ విధంగా చేయండి

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులు చెప్పినట్లు ఈ కేసు సి.బి.సి.ఐ.డి కి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము

Mr. Deputy Speaker:- Second 304 given by Sri P.Singanna Dora and others is postponed to tomorrow.

The House is adjourned to meet tomorrow at 9.00 A.M.

(The House then adjourned at 1-58 P.M. to meet again at 9.00 A.M. on Wednesday, the 23-7-97)

పేజి నెం

6· ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు .. 116
శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి మృతిపట్ల

7· సభా సమక్షములో ఉంచిన పత్రములు .. 117

8· సభా సమక్షములో పెట్టిన పత్రము .. 118

9· ప్రకటన: . 118

పేనల్ సభాధ్యక్షుల పేర్లు.

10· రూల్-304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చిన 118
విషయము:
"భీమవరం పురపాలక సంఘం ఉపాధ్యక్షుని
హత్య గూర్చి."

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."

J. 1?3